**విలేఖరులు కావలెను**

పత్రికా రంగం లో సరికొత్త సంచలనం..
మా జన సముద్రం..
ప్రతి అక్షరం జనం కోసం మా నినాదం..
అనుక్షణం ప్రజా ప్రయోజనమే మరియు
సంక్షేమమే లక్ష్యంగా ముందుకు సాగనున్న
మా పత్రిక లో పనిచేయుటకు ఆంధ్రప్రదేశ్
మరియు తెలంగాణ జిల్లాలు,మండలాల వారీగా
విలేఖరులు కావలెను..సామాజిక స్పృహ,వార్తల
సేకరణ పట్ల మక్కువ.. నిజాయితీ ఇవే మా
విలేఖరులకు ఉండవలసిన ముఖ్య అర్హతలు..!
సంప్రదించండి.. 9494184136



RNI NO:APTEL16151

నిరంతర వార్తా ప్రవాహం

# జనసముద్రం న్యూస్

ప్రతి అక్షరం జనం కోసం

Save Farmers

JANASAMUDRAM.COM

సంపుటి: 03 | సంచిక :178 | మంగళవారం, జనవరి 28, 2025 | ఎడిటర్: వేణుగోపాల్‌రెడ్డి | పేజీలు : 8 | వెల: రూ.2




## ఓవైపు గాంధీ పరివార్
# మరోవైపు గాడ్సే పరివార్: సీఎం రేవంత్


- దేశంలో ఈ 2 పరివారాల మధ్య యుద్ధం
- మోదీ రాజ్యాంగాన్నిమార్చేందుకు ప్రయత్నిస్తున్నారు
- రాహుల్‌గాంధీ రాజ్యాంగ పరిరక్షణకు పోరాడుతున్నారు
- మనం రాహుల్‌తో కలిసి నడవాలి
- ఇండోర్ సంవిధాన్ బచావో ర్యాలీలో సీఎం రేవంత్‌రెడ్డి

హైదరాబాద్: 'దేశంలో రెండు పరివారాల మధ్య యుద్ధం జరుగుతోంది. ఒకటి గాంధీ పరివారం.. మరోటి గాడ్సే పరివారం. గాంధీ పరివార్ వైపు నుంచి రాహుల్‌గాంధీ పోరాడుతున్నారు. గాడ్సే పరివారం నుంచి మోదీ ఉన్నారు. మనమంతా గాంధీ పరివారంగా రాహుల్‌గాంధీకి మద్దతుగా నిలవాలి. రాహుల్ నేతృత్వంలో దేశంలో ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసి రాజ్యాంగాన్ని పరిరక్షించాలి..' అని సీఎం రేవంత్‌రెడ్డి పిలుపునిచ్చారు. సోమవారం మధ్యప్రదేశ్‌లోని ఇండోర్‌లో ఏఐసీసీ ఆధ్వర్యంలో నిర్వహించిన 'జై బాపు, జై భీమ్, జై సంవిధాన్' ర్యాలీలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. ఇది ఎన్నికల ర్యాలీ కాదని, ఓ యుద్ధమని అభివర్ణించారు. 'రాజ్యాంగ పరిరక్షణ కోసం పోరాడే వారికి, రాజ్యాంగాన్ని మార్చాలనుకునే వారికి మధ్య ఈ యుద్ధం జరుగుతోంది. ప్రధానిగా బాధ్యతలు చేపట్టిన నాటి నుంచీ మోదీ రాజ్యాంగాన్ని మార్చే పనిలో ఉన్నారు. గజనీ మహ్మద్ నాడు భారత్‌ను దోచుకునేందుకు యత్నించినట్టు నేడు రాజ్యాంగాన్ని మార్చేందుకు మోదీ యత్నిస్తున్నారు. అయితే ఆయన ప్రయత్నాలు ఫలించడం లేదు. మోదీ యత్నాలు ముందే గుర్తించిన రాహుల్‌గాంధీ రాజ్యాంగ పరిరక్షణ కోసం పోరాడుతున్నారు. నాడు బ్రిటిషర్ల నుంచి దేశాన్ని మహాత్మాగాంధీ రక్షించినట్టు నేడు బ్రిటిష్ జనతా పార్టీని ఎదుర్కొనేందుకు ఆయన నిలబడ్డారు. ఈ యుద్ధంలో అందరూ రాహుల్‌గాంధీతో

(మిగతా 2వ పేజీలో)

# మాట తప్పడం ఇష్టంలేక ప్రజలకు వాస్తవం చెబుతున్నా: సీఎం చంద్రబాబు

- ఏపీ ఆర్థిక పరిస్థితిపై చంద్రబాబు కీలక వ్యాఖ్యలు
- రాష్ట్ర ఆర్థిక పరిస్థితి బాగాలేదని వెల్లడి
- ఆర్థిక పరిస్థితి పుంజుకోగానే పథకాలు అమలు చేస్తామని వివరణ
- కేంద్రం ఇచ్చిన నిధులను మాత్రం మళ్లించలేనని స్పష్టీకరణ



ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబు రాష్ట్ర ఆర్థిక పరిస్థితిపై కీలక వ్యాఖ్యలు చేశారు. వైసీపీ పాలనలో ఏపీ ఆర్థిక పరిస్థితి బీహార్ కంటే దారుణంగా తయారైందని విమర్శించారు. విశాఖ ఉక్కు, అమరావతి, పోలవరం ప్రాజెక్టులకు కేంద్రం నిధులు ఇచ్చిందని వెల్లడించారు. డబ్బులు ఉంటే పథకాల అమలుకు క్షణం కూడా ఆలోచించనని చంద్రబాబు పేర్కొన్నారు. అలాగని, కేంద్రం ఇచ్చిన నిధులను మళ్లించలేనని స్పష్టం చేశారు. మాట తప్పడం ఇష్టం లేక ప్రజలకు వాస్తవం చెబుతున్నానని, ఆర్థిక పరిస్థితి ఏమీ బాగాలేదని, ఆర్థిక పరిస్థితి పుంజుకోగానే పథకాలు అమలు చేస్తామని చెప్పారు. అప్పు చేసి అయినా సరే ఇచ్చిన మాట నిలబెట్టుకుంటాం... తల్లికి వందనం, అన్నదాత సుఖీభవ వంటి పథకాలను అమలు చేస్తామని తెలిపారు. ఐదేళ్ల విలువైన సమయాన్ని ఏపీ కోల్పోయిందని, 2019 నాటి వృద్ధి రేటు కొనసాగి ఉంటే రాష్ట్ర సంపద పెరిగేదని అన్నారు. గత ప్రభుత్వ పాలన ఫలితంగా రూ.9.5 లక్షల కోట్ల అప్పులు, వాటికి వడ్డీలు చెల్లించాల్సి వస్తోందని వివరించారు. ఇప్పుడిప్పుడే అన్ని వ్యవస్థలను గాడిలో పెడుతున్నామని చంద్రబాబు తెలిపారు. సంక్షేమ పథకాల అమలులో ఎప్పుడూ వెనుకడుగు వేయబోమని ఉద్ఘాటించారు.

# డొనాల్డ్ ట్రంప్‌కు ప్రధాని మోదీ ఫోన్ కాల్



'నా ప్రియమైన మిత్రుడు డొనాల్డ్ ట్రంప్‌తో మాట్లాడడం నాకు చాలా ఆనందంగా ఉంది. రెండోసారి అధ్యక్షునిగా బాధ్యతలు చేపట్టినందుకు అభినందనలు తెలిపా. మేము పరస్పర ప్రయోజనకరమైన, విశ్వసనీయ భాగస్వామ్యానికి కట్టుబడి ఉన్నాము. మన ప్రజల సంక్షేమం కోసం, ప్రపంచ శాంతి, శ్రేయస్సు భద్రత కోసం కలిసి పని చేస్తాము' అని పేర్కొన్నారు. డొనాల్డ్ ట్రంప్ అమెరికా బాధ్యతలు చేపట్టిన మరుక్షణం అమెరికన్లకు పెద్ద పీట వేస్తూ పలు కీలక నిర్ణయాలు తీసుకున్నారు. ఇందులో భాగంగా హెచ్1 బీ వీసా, అక్రమ వలసదారులపై ఉక్కుపాదం మోపుతూ పలు ఆర్డర్‌లు జారీ చేశారు. అమెరికాలో అక్రమంగా వలస వెళ్లే దేశాలలో భారత్ సైతం ఉంది. ఇటీవలి కాలంలో పదివేల మంది భారతీయులు కెనడా, మెక్సికన్ సరిహద్దులు గుండా అమెరికాలో ప్రవేశించారు. వారిపై అమెరికా చర్యలకు ఉపక్రమించింది. ఇదే అంశంపై అమెరికా అధ్యక్షునిగా ట్రంప్ ప్రమాణ స్వీకారానికి భారత్ తరుపున హాజరైన భారత విదేశాంగ శాఖ మంత్రి జై శంకర్ సైతం

(మిగతా 2వ పేజీలో)

# సూర్యాపేటలో పరువు హత్య!

- పెళ్లైన ఐదు నెలలకే యువకుడి దారుణ హత్య
- కులాంతర ప్రేమ వివాహమే కారణమై ఉండొచ్చని అనుమానిస్తున్న పోలీసులు
- సోదరుడిపై మృతుడి భార్య ఆరోపణలు
- నలుగురిపై కేసు నమోదు చేసిన పోలీసులు





## బరాబర్ ఇవ్వం.. గద్దర్‌కు పద్మ అవార్డుపై
# బండి సంజయ్ వ్యాఖ్యలు

హైదరాబాద్ : పద్మ పురస్కారాలపై వివాదం నెలకొన్న వేళ.. కేంద్ర మంత్రి బండి సంజయ్ కుమార్ సంచలన వ్యాఖ్యలు చేశారు. రాష్ట్ర ప్రభుత్వం పంపిన ప్రతీ ఒక్కరికీ కేంద్రం అవార్డులు ఇవ్వదని, అర్హులకే మాత్రమే ఇస్తుందని అన్నారు. ఈ క్రమంలో గద్దర్‌కు అవార్డు రాకపోవడంపై ఆయన తీవ్ర వ్యాఖ్యలే చేశారు. పద్మ అవార్డుల విషయంలో తెలంగాణపై కేంద్రం వివక్ష చూపిందని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఆరోపణలకు దిగారు. ఈ ఆరోపణలకు బండి సంజయ్ కౌంటర్‌గా స్పందించారు. "పద్మ అవార్డులు స్థాయి ఉన్న వారికి ఇస్తాం. గద్దర్‌కు ఎలా ఇస్తాం? ఆయన భావజాలం ఏంటి?. బీజేపీ కార్యకర్తలను, పోలీసులను చంపిన వారికి అవార్డులు ఎలా ఇస్తాం?. మా కార్యకర్తలను చంపిన వ్యక్తులపై ఆయన పాటలు పాడారు. మరి అలాంటి వ్యక్తికి పద్మ అవార్డు ఎలా ఇస్తాం?. బరాబర్ ఇవ్వం".. అని అన్నారాయన. పద్మ అవార్డుల జాబితాలో అర్హులకే అవార్డు లు వచ్చాయి. రాష్ట్ర ప్రభుత్వం మంచి పేర్లు పంపితే కేంద్రం పరిశీలిస్తుంది. ఏ పేరు పడితే ఆ పేరు పంపితే ఇవ్వరు అని బండి సంజయ్ పేర్కొన్నారు.

**మాకు భేషజాలు లేవు**

తెలంగాణ ప్రభుత్వానికి అభివృద్ధి మీద చిత్తశుద్ధి లేదు. కేంద్ర ప్రభుత్వం తెలంగాణ అభివృద్ధికి సహకరిస్తుంది. తెలంగాణకు కేంద్రం గత పదకొండేళ్లలో 12 లక్షల కోట్ల రూపాయలు కేటాయించింది. తెలంగాణ ప్రభుత్వం సంక్షేమ పథకాల పేర్లను మార్చేస్తున్నారు. కేంద్ర ప్రభుత్వం

(మిగతా 2వ పేజీలో)

# సూర్యాపేటలో పరువు హత్య!

సూర్యాపేట టౌన్: సూర్యాపేటకు చెందిన యువకుడిని గుర్తుతెలియ ని వ్యక్తులు దారుణంగా హత్య చేశారు. మృతదేహాన్ని జనగామ రహదారి నుంచి పిల్లలమర్రికి వెళ్లే మూసీ కెనాల్ కట్టపై పడేశారు. ఘటనపై పోలీసులు కేసు నమోదు చేసి, కులాంతర ప్రేమ వివాహమే హత్యకు కారణం కావొచ్చనే కోణంలో దర్యాప్తు చేస్తున్నారు.



**స్నేహితుడి ఫోన్‌తో బయటకు వెళ్లి.. శవంగా మారి..**

సూర్యాపేట జిల్లా కేంద్రంలోని మామిళ్లగడ్డకు చెందిన వడ్లకొండ కృష్ణ (30) అలియాస్ మాల బంటి, సూర్యాపేట మండలం పిల్లలమర్రికి చెందిన నవీన్ స్నేహితులు. తరచూ నవీన్ ఇంటికి వస్తూండే కృష్ణ.. అతని సోదరి భార్గవిని ప్రేమించాడు. ఆమె విషయం తన తల్లిదండ్రులకు చెప్పింది. కులాలు వేరు కావడంతో వారు ఒప్పుకోలేదు. వేరే వ్యక్తితో పెళ్లి చేసేందుకు ప్రయత్నాలు మొదలు పెట్టారు. దీంతో కృష్ణ, భార్గవి గత ఏడాది ఆగస్టులో నకిరేకల్‌లో ప్రేమ వివాహం చేసుకున్నారు. కృష్ణ సూర్యాపేటలోనే రియల్ ఎస్టేట్ వ్యాపారం చేసుకుంటూ భార్గవితో కలిసి ఉంటున్నాడు.

**సూర్యాపేట జిల్లా ఆస్పత్రి వద్ద రోదిస్తున్న కృష్ణ కుటుంబ సభ్యులు**

ఈ నేపథ్యంలో ఆదివారం సాయంత్రం 5 గంటల సమయంలో బైరు మహేశ్ అనే మిత్రుడి నుంచి అతనికి ఫోన్ కాల్ వచ్చింది. దీంతో ఇప్పుడే వస్తానంటూ బయటకు వెళ్లిన కృష్ణ అదే రాత్రి హత్యకు గురయ్యాడు. భార్గవి మహేశ్‌కు రాత్రి 11 గంటలకు ఫోన్ చేయగా లిఫ్ట్ చేయలేదు. సోమవారం ఉదయం కెనాల్ కట్టపై మృతదేహాన్ని చూసిన స్థానికులు పోలీసులకు సమాచారం ఇచ్చారు. మృతుడి మెడకు ఉరి వేసి చంపినట్లుగా గుర్తులు, ఒంటిపై గాయాలు ఉన్నట్లు పోలీసులు గుర్తించారు. కృష్ణకు ఉరేసి హత్య చేసిన దుండగులు, మృతదేహాన్ని ద్విచక్ర వాహనంపై తీసుకొచ్చి పడేసి ఉంటారని భావిస్తున్నారు.

**నిందితులపై ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీస్, హత్య కేసు నమోదు**

కులాంతర వివాహం(%ఱఅ్‌వతీ ఝర్‌వ ఝతీతీఱఝస్త్రవ%) చేసుకున్నందుకు కక్ష పెంచుకున్న సోదరుడు నవీన్ ఈ హత్య చేసినట్లు భార్గవి ఆరోపిస్తోంది. దీంతో పోలీసులు కూడా ఇదే కోణంలో దర్యాప్తు చేస్తున్నారు. కృష్ణ తండ్రి డేవిడ్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు.. భార్గవి తండ్రి సైదులు, సోదరులు వంశీ, నవీన్, కృష్ణ స్నేహితుడు బైరు మహేశ్‌పై ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ, హత్య కేసు నమోదు చేశారు. ప్రస్తుతం నలుగురు పరారీలో ఉండగా రెండు బృందాలు గాలింపు చేపట్టాయి. కృష్ణపై గతంలో రెండు హత్యాయత్నం కేసులు ఉండగా, బైరు మహేశ్‌పై రౌడీషీటర్ కేసు ఉన్నట్టు పోలీసులు తెలిపారు. ఈ నేపథ్యంలో పాత కక్షలా అనే కోణంలో కూడా దర్యాప్తు చేస్తున్నట్లు సూర్యాపేట డీఎస్పీ రవి చెప్పారు.

**న్యాయం చేయాలని ధర్నా**

కృష్ణ కుటుంబ సభ్యులకు కోటి రూపాయల ఎక్స్‌గ్రేషియా చెల్లించి న్యాయం చేయాలని డిమాండ్ చేస్తూ సూర్యాపేటలో మాలమహానాడు, దళిత సంఘాల నాయకులు సోమవారం ధర్నా నిర్వహించారు. నిందితులను వెంటనే అరెస్టు చేసి కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

# దావోస్ పెట్టుబడులూ 6 గ్యారంటీల్లాగే..: కేటీఆర్

హైదరాబాద్: ఆరు గ్యారంటీల తరహాలోనే దావోస్ పెట్టుబడుల పేరిట కాంగ్రెస్ ప్రభుత్వం అవాస్తవాలు ప్రచారం చేస్తోందని ప్రజలు నమ్ముతున్నారని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కె. తారక రామారావు విమర్శించారు. స్థానికసంస్థల ఎన్నికల్లో ఓట్ల కోసమే ఆరు గ్యారంటీల పేరిట హంగామా చేస్తోందని ఆరోపించారు. రాష్ట్రంలో 12 వేలకుపైగా గ్రామ పంచాయతీలు ఉంటే కేవలం 600 గ్రామాల్లో పథకాల అమలు పేరిట స్థానికసంస్థల్లో ఓట్ల కోసం కొత్త మోసానికి సీఎం రేవంత్ తెరలేపారని దుయ్యబట్టారు. గతేడాది దావోస్ నుంచి వచ్చిన రూ. 40 వేల కోట్ల పెట్టుబడుల్లో ఇప్పటివరకు ఏదీ వాస్తవరూపం దాల్చలేదని.. ఒకవేళ ఆ పెట్టుబడులు కార్యరూపం దాలిస్తే తామే సీఎం రేవంత్‌కు సన్మానం చేస్తామని ప్రకటించారు. తెలంగాణ భవన్‌లో సోమవారం జరిగిన బీఆర్ఎస్ విద్యార్థి విభాగం డైరీ, కేలండర్ ఆవిష్కరణ కార్యక్రమంలో కేటీఆర్ పాల్గొన్నారు.




**సీఎం సహా కేబినెట్‌వి పచ్చి అబద్ధాలు**

'వంద రోజుల్లో హామీల అమలు పేరిట అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం 13 నెలల్లోనే పూర్తిగా విఫలమైంది. సీఎం రేవంత్, డిప్యూటీ సీఎం విక్రమార్క సహా కేబినెట్ మంత్రులు, నేతలు అబద్ధాలతో ప్రజలను మోసం చేస్తున్నారు. బాండ్ పేపర్లు, అఫిడవిట్లతో గోబెల్స్ సిగ్గుపడేలా ప్రచారం చేసిన సీఎం.. రేషన్‌కార్డులు ఇవ్వడాన్ని కూడా చారిత్రక కార్యక్రమం అనే భావదారిద్ర్యంలో ఉన్నారు. బీఆర్ఎస్ పాలనలో 6.47 లక్షల రేషన్ కార్డులను ఇచ్చాం'అని కేటీఆర్ తెలిపారు.

**డూప్లికేట్ గాంధీ వైఫల్యాలు ఎండగట్టాలి**

డూప్లికేట్ గాందీలు ఇచ్చిన దొంగ హామీలు, వైఫల్యాలను ఎండగట్టాలని విద్యార్థులు, యువతకు కేటీఆర్ పిలుపునిచ్చారు. కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ తెలంగాణ యువతకు వివిధ హామీలిచ్చి 400 రోజులు గడిచిన సందర్భంగా ఈ నెల 31న రాష్ట్రవ్యాప్తంగా గాంధీ విగ్రహాలకు నివాళులు అర్పించాలని సూచించారు. బీఆర్ఎస్ విద్యార్థి విభాగం అధ్యక్షుడు గెల్లు శ్రీనివాస్ ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో మాజీ మంత్రులు పువ్వాడ అజయ్, మహమూద్ అలీ, మాజీ ఎమ్మెల్యేలు బాల్క సుమన్, గ్యాదరి కిషోర్, పార్టీ నేతలు ఆర్ఎస్ ప్రవీణ్‌కుమార్, ఎర్రోళ్ల శ్రీనివాస్, వాసుదేవరెడ్డి, చిరుమల్ల రాకేశ్, బాలరాగంజు యాదవ్, ఆంజనేయ గౌడ్, రాజారాం యాదవ్, శుభప్రద్ పటేల్, తుంగ బాలు పాల్గొన్నారు.

# ఆర్టీసీలో సమ్మె నోటీసు

**ఆర్టీసీ ఈడీకి ఇచ్చిన కొన్ని కార్మిక సంఘాల నేతలు**

**ఫిబ్రవరి 9వ తేదీలోగా డిమాండ్లు పరిష్కరించాలి**

**సమ్మెకు దూరంగా మరికొన్ని కార్మిక సంఘాలు**




హైదరాబాద్: దీర్ఘకాలంగా అపరిష్కృతంగా ఉన్న సమస్యల విషయంలో ఆర్టీసీ యాజమాన్యం, ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నాయని ఆరోపిస్తూ ఆర్టీసీలోని కొన్ని సంఘాలు, మరికొన్ని సంఘాల్లోని చీలిక వర్గాలు సోమవారం సాయంత్రం సమ్మె నోటీసు జారీ చేశాయి. ఆర్టీసీ ఎండీ సజ్జనార్ సెలవులో ఉండటంతో ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ మునిశేఖర్‌ను కలిసి నోటీసు, డిమాండ్ల జాబితాను అందజేశాయి. ఆర్టీసీ యాజమాన్యం స్పందించని పక్షంలో ఫిబ్రవరి 9 నుంచి లేదా, ఆ తర్వాత ప్రకటించే తేదీ నుంచి సమ్మెకు దిగుతామని ప్రకటించాయి. ఎంప్లాయీస్ యూనియన్, టీఎంయూ థామస్‌రెడ్డి వర్గం, ఎన్ఎంయూ మౌలానా వర్గం, బీకేయూ, బీడబ్ల్యూయూ, కార్మిక పరిషత్‌లు సమ్మె నోటీసు జారీ చేశాయి.

**21 డిమాండ్లతో..**

పెండింగ్‌లో ఉన్న వేతన సవరణ, బకాయిల చెల్లింపు, ఖాళీల భర్తీ జరగక ఉన్న సిబ్బందిపై అదనపు భారం, ఆర్టీసీలో అద్దె బస్సులు పెరిగి పోస్టుల సంఖ్య తగ్గిపోతుండటం, అద్దె ప్రాతిపదికన తీసుకునే ఎలక్ట్రిక్ బస్సుల నిర్వాహకులకు డిపోలు అప్పగించే యోచన, ఆర్టీసీ సొంతానికి వాడుకున్న సహకార పరపతి సంఘం, పీఎఫ్ ట్రస్టు నిధులను తిరిగి చెల్లించకపోవటం... ఇలా మొత్తం 21 డిమాండ్లను సంఘాలు ఆర్టీసీ అధికారుల ముందుంచాయి.

**కార్మికుల్లో అయోమయం..**

సమ్మె విషయంలో ఆర్టీసీలోని సంఘాలు ఐక్యంగా లేకపోవటం ఇప్పుడు కార్మికుల్లో అయోమయానికి కారణమైంది.

- గతంలో ప్రధాన సంఘాలుగా ఉన్న ఎంప్లాయీస్ యూనియన్ నుంచి ముఖ్యనేత రాజిరెడ్డి వైదొలిగి కాంగ్రెస్‌కు అనుబంధంగా ఉన్న ఎస్‌డబ్ల్యూయూలో ఉన్నారు. ఇప్పుడు ఆ సంఘం సమ్మెకు దూరంగా ఉంది.
- మరో ప్రధాన సంఘం టీఎంయూలో అశ్వత్థామరెడ్డి, తిరుపతి వర్గం సమ్మెకు దూరంగా ఉంది.
- ఎన్ఎంయూలో నరేందర్ వర్గం సమ్మెను వ్యతిరేకిస్తోంది. మిగతా సంఘాలు కూడా సమ్మెకు దూరంగా ఉండాలని నిర్ణయించుకున్నాయి.
- ఇప్పుడు సమ్మెకు దూరంగా ఉన్న ఎస్‌డబ్ల్యూయూ, ఎస్‌డబ్ల్యూఎఫ్‌లు ఈనెల 24, 25 తేదీల్లో డిపోల్లో నిరసన కార్యక్రమాలు నిర్వహించాయి.
- ప్రస్తుతం సమ్మెకు దూరంగా ఉన్న సంఘాల ప్రతినిధులు కాంగ్రెస్ పార్టీ ముఖ్యలను కలుస్తూ డిమాండ్ల పరిష్కారానికి వినతిపత్రాలు సమర్పిస్తున్నారు. ఇలా రెండు వర్గాలుగా విడిపోయిన సంఘాలు, వాటి చీలిక వర్గాల నేతలు పరస్పరం విమర్శలు, ఆరోపణలతో కార్మికుల్లో కూడా చీలిక ఏర్పడుతోంది.

**వచ్చే నెల 9 తర్వాత ఎప్పుడైనా సమ్మె మొదలు**

'చాలాకాలంగా ఉన్న సమస్యల విషయంలో యాజమాన్యం తీరుతో విసిగిపోయి సమ్మె నోటీసు ఇచ్చాం. వచ్చే నెల 9 తర్వాత ఎప్పుడైనా సమ్మె ప్రారంభిస్తాం. ఇప్పటికే సగం డిపోల్లో సన్నాహక సమావేశాలు నిర్వహించాం. మిగతా డిపోల్లో సమావేశాలు ఏర్పాటు చేస్తాం'అని ఎంప్లాయీస్ యూనియన్ ప్రధాన కార్యదర్శి వెంకన్న తెలిపారు.

## ఓవైపు గాంధీ పరివార్ మరోవైపు గాడ్సే పరివార్: సీఎం రేవంత్

కలిసి నడవాలి. రాజ్యాంగ పరిరక్షణ కోసం కలిసికట్టుగా పోరాడాలి..' అని సీఎం పిలుపునిచ్చారు. డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క, మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి, టీపీసీసీ అధ్యక్షుడు మహేశ్‌కుమార్ గౌడ్‌తో పాటు పలువురు మంత్రులు, ఎంపీలు, మాజీ ఎంపీలు, పార్టీ సీనియర్ నేతలు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## డొనాల్డ్ ట్రంప్‌కు ప్రధాని మోదీ ఫోన్ కాల్

కీలక వ్యాఖ్యలు చేశారు. చట్ట విరుద్ధంగా, ఎలాంటి డాక్యుమెంట్లు లేకపోవడం, అక్రమంగా అమెరికాలోకి చొరబడ్డ అక్రమ వలసదారుల్ని తిరిగి భారత్‌కు తీసుకువెళ్లేందుకు మేం ఎప్పుడూ సిద్ధంగా ఉంటాం' అని అన్నారు. పత్రాలు లేని వలసదారులల విషయంలో భారత్ వైఖరి స్థిరంగా ఉందని చెప్పారు. ఇదే విషయాన్ని అమెరికా విదేశాంగ కార్యదర్శి మార్కో రూబియోకు తెలిపారు. భారత్ అక్రమ వలసలను గట్టిగా వ్యతిరేకిస్తోందని, ఇది మంచిది కాదని, అనేక చట్టవిరుద్ధ కార్యకలాపాలకు దారితీస్తుందనే అభిప్రాయం వ్యక్తం చేశారు. భారతీయ ప్రతిభ, భారతీయ నైపుణ్యాలు ప్రపంచ స్థాయిలో ఉపయోగపడడంతో పాటు అవకాశాల్ని అందిపుచ్చుకోవాలని కోరుకుంటున్నాం. కాబట్టే అక్రమ వలస దారుల విషయంలో మా వైఖరి స్పష్టం ఉందని చెప్పారు.

## బరాబర్ ఇవ్వం.. గద్దర్‌కు పద్మ అవార్డుపై బండి సంజయ్ వ్యాఖ్యలు



సంక్షేమ పథకాలు ఆపేది లేదు. రాష్ట్ర ప్రభుత్వ ప్రమేయం లేకుండా నేరుగా లబ్ధిదారులకు పథకాలు అందేలా కేంద్ర ప్రభుత్వం ఆలోచన చేస్తుంది.. ప్రయత్నం చేస్తుంది. కేంద్ర ప్రభుత్వం పథకాలకు పేర్లను మార్చి అమలు చేయాలని తెలంగాణ ప్రభుత్వం చూస్తోంది.

**అర్హులకే పద్మ అవార్డులు వచ్చాయి: బండి సంజయ్**

కాంగ్రెస్ ప్రభుత్వ కుటిల రాజకీయాల కారణంగా పేదలకు అన్యాయం జరిగే ప్రమాదం ఉంది. బియ్యం కేంద్ర ప్రభుత్వం ఇస్తుంది.. రాష్ట్ర ప్రభుత్వం ప్రచారం చేసుకుంటుంది. పేదలకు ఇడ్లు ఇవ్వాలని ఆలోచన కాంగ్రెస్ ప్రభుత్వానికి లేదు.. కేవలం పేరు కోసమే పాకులాడుతోంది. మండలానికి ఒక గ్రామానికి మాత్రమే పథకాలను అమలు చేయడం ఎంటి ?. మండలంలో మిగతా గ్రామాల పరిస్థితి ఎంటి ?. ప్రభుత్వం దగ్గర పైసలు లేవు.. ఉన్న పైసలు ఢిల్లీ లో కప్పం కట్టడానికే సరిపోతోంది. తెలంగాణలో 14 శాతం కమీషన్ల ప్రభుత్వం నడుస్తోంది. కేంద్ర ప్రభుత్వ నిధులతోనే తెలంగాణలో అభివృద్ధి కార్యక్రమాలు నడుస్తున్నాయి. మాకు బేషజాలు లేవు.. కి కేంద్రం, రాష్ట్రం కలిస్తేనే అభివృద్ధి. రాష్ట్ర ప్రభుత్వానికి పాకిస్థాన్, బంగ్లాదేశ్ నుంచి నిధులు వస్తున్నాయా ?. పేరు కోసం పాకులాడి గతంలో కేసీఆర్ ఒక్క ఇల్లు కూడా ఇవ్వలేదు. 2 లక్షల 40 వేల ఇళ్లను కేంద్రం తెలంగాణకు కేటాయిస్తే.. పేరు కోసం లబ్ధిదారులకు ఇవ్వలేదు. తెలంగాణ సెంటిమెంట్ తో లాభపడింది ఎవరనేది ప్రజలకు తెలుసు అని బండి సంజయ్ అన్నారు.

**ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ కౌంటర్**

బండి సంజయ్ వాఖ్యలు ఈ మధ్య విడ్డూరంగా ఉన్నాయి. పథకాలకు ఇందిరమ్మ పేరు పెడితే తప్పేంటి?. బండి వ్యాఖ్యలు గద్దర్‌ను అవమానించేలా ఉన్నాయి. తెలంగాణ రాష్ట్రం కోసం పోరాడిన వ్యక్తిని పద్మ అవార్డులకు ప్రతిపాదిస్తే తప్పా?. నక్సలైట్ భావాజాలం అయితే అవార్డులు ఇవ్వరా?. నక్సలైట్‌లకు ఎంపీ ,ఎమ్మెల్యే టిక్కెట్ లు ఇవ్వొచ్చు కాని అవార్డులకు పనికి రారా?. లెఫ్ట్ భావజాలం ఉన్న ఈటల బీజేపీ రాష్ట్ర అధ్యక్ష పదవి రేసులో ఉన్నారనే ప్రచారం జరుగుతోంది. అంటే.. ఈటల ఆ పదవికి అనర్హుడా?. దీనికి బండి సంజయ్ చెప్పాలి. గతంలో ప్రగతి భవన్ ముందు గద్దర్‌ను నిలబెట్టి కేసీఆర్ అవమానిస్తే.. ఇప్పుడు పద్మా అవార్డు ల విషయంలో బండి సంజయ్ అవమానిస్తున్నారు అని ఆది శ్రీనివాస్ మండిపడ్డారు.





## గుడివాడ టైమ్స్, టైమ్స్ పవర్ క్యాలెండర్ లు ఆవిష్కరణ

జనసముద్రం న్యూస్ నూజివీడు ప్రతినిధి. జనవరి.27 : క్యాలెండర్ లను ఆవిష్కరించిన రాష్ట్ర గృహ నిర్మాణ మరియు సమాచార శాఖమాత్యులు కొలుసు పార్థసారథి పత్రిక రంగంలో ప్రత్యేక గుర్తింపు పొందిన గుడివాడ టైమ్స్, టైమ్స్ పవర్ 2025 క్యాలెండర్ లను సోమవారం స్థానిక నూజివీడు టిడిపి కార్యాలయంలో మంత్రి గొలుసు పార్థసారథి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. అనతి కాలం లో గుడివాడ టైమ్స్, టైమ్స్ పవర్ పత్రికలు అందరికి అందుబాటులోకి వచ్చి పాఠకుల మన్ననలను పొందాయని ఎప్పటికప్పుడు వార్తలను సేకరించి ప్రత్యేక ఎడిషన్లు, క్లిప్పింగ్స్ ఆన్లైన్ ద్వారా పంపుతూ ప్రజలకు,అధికారులకు దగ్గరైదని కొనియాడారు. ఈ కార్యక్రమం లో గుడివాడ టైమ్స్ ఎడిటర్ బాపట్ల సుధీర్ , టైమ్స్ పవర్ ఎడిటర్ బాపట్ల కిరణ్ కుమార్ ,జన సముద్రం రిపోర్టర్ ఆకుల నాగ సుబ్రమణ్యం,పార్టీ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

## ఢిల్లీలో జరిగిన ఆర్డీ పరేడ్‌లో ఎన్ఎస్ఎస్ విద్యార్థి కుశంక ప్రాతినిధ్యం



జనసముద్రం న్యూస్, ఏయు క్యాంపస్, విశాఖపట్నం,జనవరి27,

విశాఖపట్నంలోని సెయింట్ జోసెఫ్ మహిళా కళాశాల ఎన్ఎస్-ఎస్ యూనిట్ ఆధ్వర్యంలో 76వ గణతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా న్యూ ఢిల్లీలో జరిగిన రిపబ్లిక్ డే పరేడ్ క్యాంపులో సెయింట్ జోసెఫ్ మహిళా కళాశాలకు చెందిన తృతీయ సంవత్సరం బీఎస్సీ ఎన్ఎస్ఎస్ వాలంటీర్ విద్యార్థి గుడ్ల కుశంక పాల్గొన్నారు. ఈరోజు ఆమె రాష్ట్రపతి భవన్‌లో కర్తవ్య మార్గంలో మార్చ్ పాస్ట్‌లో పాల్గొన్నారు. ఆంధ్రా యూనివర్శిటీ ఎన్ఎస్ఎస్ సెల్ తరపున ఆమె ఆంధ్రా – తెలంగాణ ఎన్ఎస్ఎస్ కంటింజెంట్‌కు ప్రాతినిధ్యం వహించారు. ఆమె తండ్రి దివంగత జి. వేణు రెడ్డి, మాజీ ఆర్మీ అధికారి. కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ షైజీ పి.డి., ఆమె సాధించిన విజయానికి మరియు దాని వెనుక ఆమె కృషిని అభినందించారు. ఆమె సాధించిన విజయం ద్వారా కళాశాలకు పేరు మరియు కీర్తిని తీసుకువచ్చినందుకు కుశంకను ఆమె అభినందించారు. మరోవైపు ఆంధ్రా యూనివర్సిటీలో జరిగిన గణతంత్ర దినోత్సవ ప్రత్యేక కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు, ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్ కె. మాణిక్య కుమారి పాల్గొని జాతీయ జెండాకు వందనం చేశారు. అనంతరం గణతంత్ర దినోత్సవ వేడుకల్లో ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు సాంస్కృతిక ప్రదర్శన నిర్వహించారు. ఎండీ రిజావానా నేతృత్వంలోని ప్రథమ బీఎస్సీ కంప్యూటర్ సైన్స్ విద్యార్థుల బృందం జానపద నృత్యాన్ని ప్రదర్శించగా, విద్యార్థులు కె.ధనలక్ష్మి, దుప్పల అక్షర శాస్త్రీయ నృత్యాన్ని ప్రదర్శించారు. గణతంత్ర దినోత్సవాన్ని ఘనంగా జరుపుకున్నారు. వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ జి. శశిభూషణరావు, రిజిస్ట్రార్ ప్రొ.ఇ.ఎన్.ధనంజయరావు, ఎయు ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం కోఆర్డినేటర్ ప్రొఫెసర్ హరనాథ్, వైస్ ప్రిన్సిపాల్ సీనియర్ హేమ, కళాశాల అధ్యాపకులు డాక్టర్ పికె జయలక్ష్మి, డాక్టర్ సుధ, డాక్టర్ అనుపమ, శ్రీమతి ప్రమీల, డాక్టర్ మౌసమి, డాక్టర్ భూష్ణవతి విద్యార్థులను అభినందించారు



## ముఖ్యమంత్రిసహాయనిధి,పేద ప్రజలకు వరం ఎమ్మెల్యే మద్దిపాటి

(జనసముద్రం న్యూస్ ఏలూరు జిల్లా గోపాలపురం నియోజవర్గం ప్రతినిధి) ద్వారకాతిరుమలజనవరి 27:ద్వారకాతిరుమల మండలంలోని పలు గ్రామాలకు చెందిన అనారోగ్యంతో చికిత్స పొందిన వారికి ముఖ్యమంత్రి సహాయ నిధి, చెక్కుల పంపిణీ కార్యక్రమం, మారంపల్లి గ్రామంలోని మండల పార్టీ అధ్యక్షులు లంక సత్యనారాయణ వారిస్వగృహం నందు, గోపాలపురంనియోజకవర్గం శాసనసభ్యులు మద్దిపాటి వెంకట రాజుచేతుల మీదుగాఅందజేయడం జరిగింది,ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు లంక సత్యనారాయణ , మండల పార్టీ నాయకులు పోలిన శ్రీను , మాజీ జడ్పిటిసి సభ్యులు దేవరపల్లి వీరాస్వామి చౌదరి , క్లస్టర్ ఇంచార్జ్ రేగంటి రాంబాబు , గ్రామ కమిటీ అధ్యక్షులు, ముత్తింటి సత్యనారాయణ , మండల తెలుగు యువత అధ్యక్షులు, పసుపులేటి వంశీ , నాదెళ్ల వెంకటేశ్వరరావు ,పాతూరి సహృదయ, మాజీ ఎంపీపీ తనయుడు ఏపూరి కిషోర్ ,పాల్గొన్నారు



## గుడివాడ ఎక్సైజ్ ప్రొబిషన్

## శాఖ సీఐ రమణ కు ఉత్తమ సేవా పురస్కారం

జనసముద్రం న్యూస్ గుడివాడ ప్రతినిధి. జనవరి.27.విధి నిర్వహణలో ఉత్తమ సేవలు అందిస్తున్న గుడివాడ డివిజన్ ఎక్సైజ్ అండ్ ప్రొఫెషన్ శాఖ సర్కిల్ అధికారి పి.వి రమణ కు జిల్లా కేంద్రమైన మచిలీపట్నం పోలీస్ పెరేడ్ గ్రౌండ్లో ఆదివారం జరిగిన గణతంత్ర దినోత్సవ వేడుకల్లో కలెక్టర్ డీకే బాలాజీ, పోలీస్ సూపర్డెంట్ గంగాధర్ రావు ఉత్తమ సేవా ప్రశంసా పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా రమణ కు సహచర ఉద్యోగులు, ప్రొఫెషనల్ ఎక్సైజ్ శాఖ అధికార సిబ్బంది అభినందనలు తెలియజేశారు.



## డా.బి.ఆర్. అంబేద్కర్ విగ్రహానికి నివాళులు

జనసముద్రంన్యూస్, జనవరి 27, విజయపురి సౌత్.

గణతంత్ర దినోత్సవ వేడుకలను పురస్కరించుకొని మాచర్ల మండలం విజయపురిసౌత్ ఫిల్టర్ హౌస్ వద్ద మాలమహానాడు ఆధ్వర్యంలో భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ చిత్రపటానికి నివాళులు అర్పించి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా నియోజకవర్గ మాల మహానాడు ఎంప్లాయిస్ యూనియన్ అధ్యక్షులు చింతమల్ల శ్రీనివాసరావు, స్థానిక మాల మహానాడు సీనియర్ నాయకులు, టీడిపి నేత కట్ట రాయప్ప మాట్లాడుతూ స్వతంత్రదేశానికి డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ప్రపంచం గర్వించేలా రాజ్యాంగాన్ని అందించారన్నారు. స్థానికంగా రిపబ్లిక్ డే వేడుకలను మాలమహానాడు నేతృత్వంలో నిర్వహించుకోవడం సంతోషకరంగా ఉందన్నారు. కూటమి ప్రభుత్వంతోనే దళితుల అభివృద్ధి సాధ్యమన్నారు. సీఎం చంద్రబాబు, ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మారెడ్డి దళితుల అభివృద్ధికి కృషి చేస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాల మహానాడు నాయకులు పగిడిపల్లి విజయ్, జనసేన పార్టీ స్థానిక అధ్యక్షులు, మాల మహానాడు నాయకులు రాహుల్, మీసాల వీరయ్య, చింతమల్ల యాకోబు, పత్తి రామ్ చందర్, చింతమల్ల చెన్నకేశవులు, దానయ్య, రాగిడి చంటి, రాయుడు రాజేష్, పత్తి ఢిల్లీ పలువురు పాల్గొన్నారు.

## ముచ్చర్ల శ్రీరామ్మూర్తి జ్ఞాపకార్థం 300 మందికి అన్నప్రసాద భోజనాలు పంపిణీ కార్యక్రమం

### శ్రీ వాసవి సేవ అన్నప్రసాద కమిటీ పర్యవేక్షణలో





జనసముద్రంన్యూస్, జనవరి 27.పల్నాడు జిల్లా మాచర్ల నియోజకవర్గం కారంపూడి పట్టణంలోని గాంధీ బొమ్మ సెంటర్లో గల శ్రీ ప్రసన్నాంజనేయ స్వామి దేవాలయం వద్ద శ్రీ వాసవి సేవా అన్న ప్రసాద కమిటీ పర్యవేక్షణలో ముచ్చర్ల శ్రీరామ్మూర్తి జ్ఞాపకార్థం 300 మందికి అన్నప్రసాద భోజనాల పంపిణీకి సహకరించిన ముచ్చర్ల కళావతి కుమారుడు ముచ్చర్ల రామ కోటేశ్వరరావు ధర్మపత్ని సావిత్రి వారి కుటుంబ సభ్యులు సహకరించడం జరిగినది. దాత మాట్లాడుతూ అన్ని దానాల్లో మిన్న అన్న ప్రసాద్ వితరణ చాలా మంచిదని అన్నం పరబ్రహ్మ స్వరూపం అని ఈ నారాయణ సేవలో పాల్గొనే వారికి మరియు అన్న ప్రసాద కమిటీ చక్కటి కార్యక్రమాలు చేస్తున్నాయని తెలిపారు. ఈ నారాయణ సేవా కార్యక్రమంలో కమిటీ కన్వీనర్ భవిరిశెట్టి రామారావు, గోపవరపు చెన్నకేశవులు, భవిరిశెట్టి గురవయ్య, సేవాదళ్ మహిళ కమిటీ ప్రధాన కార్యదర్శి చిన్ని లక్ష్మి, ట్రెజరర్ మాడిశెట్టి పుష్పలత, గోపవరపు ప్రభావతి, పల్లా పద్మ, కొల్లిపర వెంకటలక్ష్మి కుమారి, కందుకూరి దేవి, కరాలపాటి లీలావతి, సూరే ధనలక్ష్మి, చిన్ని అనంతలక్ష్మి, చింతల శారద, గుండా మహేశ్వరి, యక్కల రమాదేవి, చింతా సుశీల, ఊటుకూరి వెంకాయమ్మ, వెలుగురి అరుణ, పోలూరి కోటేశ్వరి, కలవల మధురిమ, తదితరులు ఈ నారాయణ సేవా కార్యక్రమంలో పాల్గొన్నారు.

## ఉపాధి హామీ పథకాన్ని నగర పంచాయతీల్లో కూడా

## అమలు చేయాలని సిపిఐ మండల కార్యదర్శి కంచర్ల గురవయ్య అన్నారు.

జన సముద్రం ఏలూరు జిల్లా చింతలపూడి జనవరి 27




చింతలపూడి పట్టణ శాఖ మహాసభ ఎస్కే కాలేషా అధ్యక్షతన జరిగింది. ఈ మహాసభలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న సిపిఐ మండల కార్యదర్శి కంచర్ల గురవయ్య మాట్లాడుతూ ఉపాధి హామీ పథకం రూరల్ ప్రాంతాలకే కాకుండా నగర పంచాయతీలో కూడా అమలు చేయాలని నగర పంచాయతీ పరిధిలో గ్రామీణ పేదలు ఇంకా పేదలుగానే ఉన్నారని వీరికి ఉపాధి పని లేకపోవడం వల్ల అనేక ఇబ్బందులు పడుతున్నారని కచ్చితంగా వీరికి ఉపాధి పని కేటాయించాలని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలను డిమాండ్ చేశారు. మహాసభ ముందుగా పార్టీ జెండాను ఎస్కే కాలేషా ఆవిష్కరించగా.గత మహాసభ నుంచి ఇప్పటివరకు అమరులైన కామ్రేడ్స్కు రెండు నిమిషాలు మౌనం పాటించారు.సిపిఐ శాఖ కార్యదర్శి గత మహాసభ నుంచి ఇప్పటివరకు చేసిన కార్యకలాపాల నివేదికను చదివి వినిపించారు. అనంతరం ఈ క్రింది తీర్మానాలను ఆమోదించారు. 1. చింతలపూడి పట్నం దినదిన అభివృద్ధి చెందుతుందని ఇక్కడికి మండల ప్రజలే కాక చుట్టుపక్క మండలాల నుంచి కూడా నిత్యం జనం వస్తున్నారని వీరి సౌకర్యార్థం చింతలపూడి పట్టణంలో పాత బస్టాండ్ జి బి జి రోడ్డు ఫైర్ స్టేషన్ సెంటర్ నందు పబ్లిక్ టాయిలెట్స్ బాత్రూమ్స్ ఏర్పాటు చేయాలని. 2.బైపాస్ రోడ్డును అభివృద్ధి చేసి పెద్ద పెద్ద వాహనాలను అటు మళ్లించి ట్రాఫిక్ నియంత్రణ చేయాలని. 3. సెంట్రల్ లైటింగ్ వెలిగించాలని 1996 మాస్టర్ ప్లాన్ అమలు చేయాలని.4 ఎస్సీ స్మశానవాటికలను అభివృద్ధి చేయాలని.5 వార్డుల్లో డ్రైనేజీలతో కూడిన సిమెంట్ రోడ్లు వేయాలని. 6.వంద పడకల ఆసుపత్రిని త్వరగా పూర్తిచేసి ప్రారంభించాలని ఖాళీగా ఉన్న డాక్టర్ పోస్టులు భర్తీ చేయాలని.7నగర పంచాయతీల్లో ఉపాధి హామీ పథకం పనులు చేపట్టాలని తీర్మానించారు. అనంతరం ముగ్గురు సభ్యులతో కమిటీని ఒక ఆహ్వానితులను ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. చింతలపూడి శాఖ కార్యదర్శిగా ఎస్ కే జానీ ని తిరిగి ఎన్నుకున్నారు. కమిటీ సభ్యులు ఎస్కే కాలేషా నర్సింగ రామారావు ఆహ్వానితులు తాడిగడప మాణిక్యాలరావు. శాఖ మహాసభలో సిపిఐ మండల సహాయ కార్యదర్శి తొర్లపాటి బాబు, గంధం అంజమ్మ,ఇందిరా, శ్రీరాముల రామకృష్ణ,మానేపల్లి రామారావు తదితరులు పాల్గొన్నారు.

## జోహార్ కామ్రేడ్ ఇర్మియ జోహార్ జోహార్.. మారుతి వరప్రసాద్



జనసముద్రంన్యూస్, జనవరి 27.

కామ్రేడ్స్, పల్నాడు జిల్లా సిపిఐ సత్తెనపల్లి నియోజకవర్గ కార్యదర్శి కామ్రేడ్ ఇర్మియా రిపబ్లిక్ డే రోజు జనవరి 26 రాత్రి రెండు గంటలు సమయంలో గుండెపోటుతో మరణించినారని తెలిసి చింతిస్తున్నాను. వారి పార్థివ దేహాన్ని సత్తెనపల్లి నియోజకవర్గం క్రోసూరు మండలం లోని దొడ్లేరు గ్రామమునకు తీసుకొని వెళ్ళినారు. జనవరి 27 సాయంకాలం నాలుగు గంటలకు దొడ్లేరు గ్రామంలో ఆయన అంత్యక్రియలు జరుగునని తెలియపరచడమైనది. పల్నాడు జిల్లా ఏడు నియోజకవర్గాల కార్యదర్శులు గమనించగలరు. కామ్రేడ్ ఇర్మియ గారు పార్టీ పట్ల నిబద్ధత కలిగిన వ్యక్తి విద్యారంగంలో అనేకమంది విద్యార్థులను ఉన్నతవంతులుగా తీర్చి దిద్దిన మంచి మాస్టర్. అనేక సంవత్సరాలుగా ట్రేడ్ యూనియన్ రంగంలో పనిచేస్తూ ఎర్రజెండా ఆశయాల సాధన కోసం కష్టపడి పని చేశారు ఆయన మరణం పార్టీకి తీరని లోటుగా మేము భావిస్తున్నాం కుమారుని వివాహం తలపెట్టి స్వయంగా తానే అన్ని విషయాలు చూసుకుంటూ పెళ్లి ఘనంగా చేయాలని తలచారు అకస్మాత్తుగా వారి మరణం వారి కుటుంబానికి తీరని అన్యాయం జరిగింది. వారి కుటుంబానికి సంతాపాన్ని తెలియజేస్తున్నాను. జోహార్ కామ్రేడ్ ఇర్మియా జోహార్ జోహార్ అని సిపిఐ పల్నాడు జిల్లా కార్యదర్శి మారుతి వరప్రసాద్ అన్నారు.



## కాన్వెంట్ జంక్షన్ వద్ద ట్రాఫిక్ రద్దీ తో బెంబేలు

## యెత్తుతున్న ద్విచక్ర వాహనదారులు పాదచారులు

జనసముద్రం న్యూస్, జ్ఞాన పురం,విశాఖపట్నం,జనవరి27, కాన్వెంట్ జంక్షన్ వద్ద భారీ వాహనాల రద్దీ తో తామంతా త్రివ్రా ఇబ్బందులు పడుతున్నామని ఎప్పుడు ఎలాంటి ప్రమాదాల బారిన పడతామనే ఆందోళనకి గురవుతున్నామని ఇటువైపుగా నిత్యం రాకపోకలు సాగించే పాదచారులు ద్విచక్రవాహనదారులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు,, ఈ ప్రాంతంలో వున్న హోల్సేల్ మార్కెట్ కు వొచ్చే భారీ వాహనాలతో మరియు గూడ్స్ ఆటో టాటా ఏస్ వాహనాలతో ఈ ప్రాంతం నిత్యం ఉదయం వేళల్లో బాగా రద్దీగా వుంటుందని ముఖ్యంగా ఉదయం 4-30 నుంచి 9-00గంటల వరకు బాగా రద్దీగా వుంటుందని చెబుతున్నారు,,అదే టైంలో టౌన్ లో పలు దుకాణాలలో పనిచేస్తున్న కార్మికులు జ్ఞానపురం ప్రాంతంలో వున్న కళాశాలలు పాఠశాలలు లో చదువుకున్న విద్యార్థిని విద్యార్థులు మరియు డాక్యార్డ్, పోర్ట్,పనిచేసే కార్మికులు ఇదే ప్రాంతం గుండా రాకపోకలు సాగిస్తూ వుంటారు, ఈ ప్రాంతంలో వాహనాలను నిర్లక్ష్యం గా ఎక్కడ బడితే అక్కడ నిలిపివేస్తూ వుంటారని ,ఒక్కొక్క సారి వెనుక వైపునకు చూడకుండానే వాహనాలను వెనుకకు ముందుకు కదిలిస్తూ వుంటారని చెబుతున్నారు,,దీనివలన తామంతా ఎప్పుడు ఎలాంటి ప్రమాదామ్ బారిన పడతామనే ఆందోళన చెందుతున్నమని పలువురు ఇటువైపు గా నిత్యం రాకపోకలు సాగించే కార్మికులు మహిళలు విద్యార్థిని విద్యార్థులు చెభుతున్నరు,ఇప్పటికైనా సంబంధిత ప్రభుత్వ అధికారులు స్పందించి ఈ ప్రాంతంలో ట్రాఫిక్ ను క్రమద్ది కారించాలని చెబుతున్నారు,,



## ఏలూరు జిల్లా - చింతలపూడి నియోజకవర్గం

జనసముద్రం ఏలూరు జిల్లా చింతలపూడి జనవరి 27

ఐటీ మరియు విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ యువ గళం పాదయాత్ర మొదలుపెట్టి రెండు సంవత్సరాలైన సందర్భంగా ఈ రోజు చింతలపూడి మండలంలోని గురుబట్లగూడెం సెంటర్లో ఉమ్మడి కూటమి నాయకులు పాల్గొన్నారు

## గద్దర్ పై బండి సంజయ్ వ్యాఖ్యలను ఖండిస్తున్నాం. మాల ఐక్యవేదిక

జన సముద్రం న్యూస్ దుర్గి మండలం అడిగోప్పల గ్రామం జనవరి 27.



ప్రజా ఉద్యమకారుడు, ఒక భారతీయ కవి , గాయకులు మరియు కమ్యూనిస్టు విప్లవకారుడు అయిన గుమ్మడి విట్టల్ రావు ప్రపంచానికి గద్దర్ గా సుపరిచితుడు అయినా వ్యక్తిపై అనుచిత వ్యాఖ్యలు చేసిన బండి సంజయ్ వ్యాఖ్యాలను తప్పుపడుతున్న మాల ఐక్యవేదిక ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బుట్టి అక్కయ్య . కేంద్ర ప్రభుత్వం పద్మశ్రీ ఇచ్చి గౌరవించిన మంద కృష్ణ మాదిగ ఎమ్మార్పీఎస్ పెట్టక ముందు ఒక నక్సలైట్ కాదా ? గద్దర్ ఒక్కరే మీకు నక్సలైట్ల గా కనిపించారా?



జన సముద్రం ఏలూరు జిల్లా చింతలపూడి జనవరి27 పనిలో సమర్థతను చూపించి చింతలపూడి మండలానికి మంచి పేరు తీసుకొచ్చిన తహసిల్దార్ కార్యాలయం సిబ్బందిగణతంత్ర దినోత్సవ వేడుకల్లో ఏలూరు జిల్లా కలెక్టర్ వెట్రి సెల్వి చేతుల మీదుగా ప్రశంసా పత్రాలు అందుకున్న చింతలపూడి మండల రెవిన్యూ సిబ్బంది జూనియర్ అసిస్టెంట్ కోరాడ నరసింహ మరియు కంప్యూటర్ ఆపరేటర్ ఎలక్షన్స్ సువర్ణ ను అభినందించిన శాసనసభ్యులు సొంగా రోషన్ కుమార్ ఇదే విధంగా కష్టపడి మండలంలో రెవిన్యూ సేవలు ప్రజలందరికీ అందించాలని జిల్లాలో మన చింతలపూడి మండలం అన్ని విధాలా ముందు ఉండేలా చూసి కూటమి ప్రభుత్వానికి మంచి పేరు తీసుకురావాలని శాసనసభ్యులు గౌ శ్రీ సొంగా రోషన్ కుమార్ రెవిన్యూ సిబ్బందికి సూచించారు





## జర్నలిస్ట్ తాడేపల్లి రమేష్ కుటుంబాన్ని పరామర్శించిన.ఎన్డీఏ కూటమినేతలు

(జనసముద్రం ఏలూరు జిల్లా గోపాలపురం నియోజకవర్గం ప్రతినిధి) ద్వారకాతిరుమల, జనవరి 27:ద్వారకాతిరుమల గ్రామంలో జనసముద్రం ప్రింట్ మీడియా జిల్లా స్టాపర్ తాడేపల్లి రమేష్ వారి తండ్రి వెంకటేశ్వరరావు కొద్దిరోజుల క్రితంమృతిచెందడంతో ద్వారకాతిరుమలఎన్డిఏకూటమి నేతలువారికుటుంబీకులను వారి గృహం వద్దకు వెళ్లి పరామర్శించి తాడేపల్లివెంకటేశ్వరరావు చిత్రపటానికి పూలమాల వేసి ఘన నివాళి తెలిపి అనంతరం వారి కుటుంబ సభ్యులకు ధైర్యంగా ఉండాలని వారిప్రగాఢ సానుభూతి తెలియజేశారు .ఈ కార్యక్రమంలో పాల్గొన్న ఎన్డీఏ కూటమి నేతలు. టిడిపి పార్టీ మాజీ జడ్పిటిసిమొగతడకల లక్ష్మి రమణి శ్రీనివాస్ ,గోపాలపురం వాణిజ్య విభాగం అధ్యక్షులు ఇమ్మడి రత్నాజీ, మండల బీసీ నాయకులు మట్టపర్తి రూపేష్ కుమార్ (బద్రి) జనసేన పార్టీ టౌన్ ప్రెసిడెంట్ కోట అంజనీ కుమార్, బిజెపి టౌన్ ప్రెసిడెంట్. మెట్టపల్లి మాణిక్యాలరావు, పార్టీ శ్రేణులు ఉన్నారు.



## ఉత్సాహంగా సాగిన యాదవ వనభోజన మహోత్సవం

జనసముద్రం న్యూస్,శివాజిపాలెం,విశాఖపట్నం,జనవరి26,,నపురం యాదవ వనభోజనం మహోత్సవం కార్యక్రమం సంతోషం గా సాగింది,,మహిళలు పురుషులు పిల్లలు యువకులు ఉత్సాహం గా పాల్గొన్నారు,,డ్యాన్సులు పాటలు ,తో కార్యక్రమాన్ని జోష్ తో నింపారు,,వివిధ రంగాలలో ప్రతిభ చూపించిన పలువురు యాదవులకు సన్మానం చేసారు,,విశాఖ దక్షిణ నియోజకవర్గ శాసనసభ్యులు వంశి క్రిష్ణ శ్రీనివాస్ ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు,,

## కలెక్టర్ ఎస్పీ అడిషనల్ఎస్పీ డిఎస్పి సిఐఆధ్వర్యంలోఉత్తమఅవార్డు అందుకున్న ఎస్సై టీ సుదీర్






(జనసముద్రం న్యూస్ ఏలూరు జిల్లా గోపాలపురం నియోజవర్గం ప్రతినిధి)

ద్వారకాతిరుమల పోలీస్ స్టేషన్ పరిధిలో ఉత్తమ సేవలను గుర్తించి ఎస్సై టి సుధీర్ ను ఉత్తమ అవార్డుకు ఎంపిక చేశారు గణతంత్ర వేడుకలు సందర్భంగా ఏలూరు కలెక్టర్ ఆవరణంలో జరిగిన ఈ కార్యక్రమంలో ఏలూరు జిల్లా కలెక్టర్ వేట్రీసెల్వి చేతుల మీదుగా ద్వారకాతిరుమల ఎస్సై సుధీర్ కు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఏలూరుజిల్లాఎస్పి కిషోర్, అడిషనల్ ఎస్పీ, డీఎస్పీ శ్రావణ్ కుమార్, భీమడోలు సీఐ యూజే విల్సన్, కలెక్టరేట్ సభ్యులు ఎస్పీ డిపార్ట్మెంట్ వారు పలువురు కార్యక్రమంలో పాల్గొన్నారు. ద్వారకాతిరుమల ఎస్సై సుదీర్ కు ఏలూరు జిల్లాలో కలెక్టర్ ద్వారా ఈ అవార్డు రావడంతో ద్వారకాతిరుమల మండలంలో పండగ వాతావరణం నెలకొంది ఎస్సై సుధీర్ విధి నిర్వహణలోఎన్నో క్లిష్టమైన కేసులు చేదించడం. ప్రధాన కారణం. విధి నిర్వహణలో24 అవర్స్ రిస్క్ అయిన సమస్యల్ని పరిష్కరించే విధంగా కృషి చేయడమే కాకుండా తన సిబ్బందితో కలిసి రిస్క్ ఆపరేషన్ చేదించడం .ఈ అవార్డు రావడానికి గల కారణం అని వారి క్రమశిక్షణ వారి విధులు పట్ల బాధ్యత కలిగి ఉండడం ఇట్లాంటి ఎస్సై ని కలిగి ఉండడం ద్వారకాతిరుమల మండల గ్రామప్రజలఅదృష్టమని పలువురు గ్రామ సభ్యులు కొనియాడారు.




## నూతన తహసిల్దార్ కి శుభాకాంక్షలు తెలిపిన టీడీపీ నేతలు

జనసముద్రంన్యూస్, జనవరి 27. పల్నాడు జిల్లా మాచర్ల నియోజకవర్గం కారంపూడి మండల రెవెన్యూ తహసిల్దార్ గా నూతనంగా బాధ్యతలు స్వీకరించిన ఆర్. వెంకటేశ్వర్లు నాయక్ ను కారంపూడి మండలానికి చెందిన టీడీపీ నాయకులు కలసి శుభాకాంక్షలు తెలియజేశారు. మండలంలోని ప్రజలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉండి సమస్యలు పరిష్కరించాలని వారు ఆయనను కోరారు. తహసిల్దార్ ను కలిసిన వారిలో చప్పిడి రాము, మునుగోటి సత్యం, కటికల బాలకృష్ణ , ఎస్ పి ఆర్ కృష్ణ , తండా మస్తాన్ జానీ ఉన్నారు. ఈసందర్భంగా వారు తహసిల్దార్ ను శాలువాలతో సత్కరించి, పుష్పగుచ్ఛం అందజేశారు.

## సిపిఐ రాష్ట్ర సమితి అధ్యక్షులు ఆధ్వర్యంలో తిమ్మాపురం కార్యదర్శిగా యడ్లపల్లి రమేష్ నియామకం

(జనసముద్రం న్యూస్ ఏలూరు జిల్లాగోపాలపురం నియోజకవర్గం ప్రతినిధి) ద్వారకా తిరుమల, జనవరి 27 :కష్టజీవులు శ్రామిక వర్గం ఉన్నంతకాలం కమ్యూనిజం సజీవంగా ఉంటుందని సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులు బండి వెంకటేశ్వరరావు పేర్కొన్నారు. సోమవారం నాడు ద్వారకాతిరుమల మండలం తిమ్మాపురం లో సిపిఐ నూతన శాఖ సమావేశం యడ్లపల్లి రమేష్ అధ్యక్షతన జరిగింది. సమావేశం ప్రారంభానికి ముందు సిపిఐ పతాకాన్ని బండి వెంకటేశ్వరరావు ఆవిష్కరించారు. కొంతమంది పెట్టుబడిదారీ వర్గాలకు చెందినవారు కమ్యూనిజనికి కాలం చెల్లిందని ఎర్రజెండా ఎరుపు తగ్గిందని కలలు కంటున్నరని అవి కలలు మాత్రమేనని , ఎర్రజెండా ఎరుపు గాని, కమ్యూనిజం సత్తా కానీ తగ్గలేదని వెంకటేశ్వరరావు తెలిపారు. సిపిఐ భారత దేశంలో ఆవిర్భవించి 99 సంవత్సరాలు పూర్తయి 100వ సంవత్సరంలో అడుగుపెట్టిందని ఆయన తెలిపారు. భారతదేశ స్వాతంత్ర పోరాటంలో, దేశానికి స్వాతంత్రం వచ్చిన తర్వాత సిపిఐ దేశంలో ప్రభుత్వ రంగ పరిశ్రమల స్థాపనకు మతసామరస్యానికి దేశ ఐక్యత భారత దేశ సమైక్యత సమగ్రత కోసం అలుపెరగని పోరాటాలు చేసిందని వెంకటేశ్వరరావు తెలిపారు. సిపిఐ ద్వారకాతిరుమల మండల కార్యదర్శి గోలిమే బాల యేసు మాట్లాడుతూ మండలంలో పేద ప్రజల సమస్యల పరిష్కారానికి సిపిఐ క్రియాశీలకంగా పనిచేస్తాదని కార్యకర్తలకు వివరించారు. మండలంలో సిపిఐ అభివృద్ధికి ప్రజాసంఘాల నిర్మాణానికి పార్టీ కార్యకర్తలు కృషి చేయాలని ఆయన కోరారు. తిమ్మాపురం లో సిపిఐ శాఖ ఏర్పాటుకు ముందుకు వచ్చిన సభ్యులకు ఆయన ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ సమావేశంలో పెండ్లి భూషణం తవిటి కూటి వెంకటేశ్వరరావు కొప్పుల



రామకృష్ణ ఉండి దుర్గారావు ఉండి మార్తమ్మ పాల్గొన్నారు. తిమ్మాపురం లో ఇండ్ల స్థలాలు లేని పేదలకు మూడు సెంట్లు ఇంటి స్థలం ఇచ్చి ఇంటి నిర్మాణానికి ఐదు లక్షలు ఇవ్వాలని అలాగే గ్రామంలో మంచినీటి సౌకర్యం డ్రైనేజీ సౌకర్యం విద్యుత్ సౌకర్యం రోడ్ల నిర్మాణం కల్పించాలని సమావేశం నిర్ణయించింది. తిమ్మాపురం గ్రామ సిపిఐ కార్యదర్శిగా యడ్లపల్లి రమేష్ ను ఎన్నుకున్నారు.

## మాచర్ల నియోజకవర్గ నిరుద్యోగులకు ఉపాధి కల్పననకు కృషి చేస్తున్ననియోజకవర్గ ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానంద రెడ్డి.

### నిరుద్యోగుల అభ్యర్ధన మేరకు మరో వారం దరఖాస్తు గడువు పెంపు.

జనసముద్రం న్యూస్ మాచర్ల జనవరి 27.నిరుద్యోగుల అభ్యర్థన, ఎమ్మెల్యే శ్రీ జూలకంటి బ్రహ్మానందరెడ్డి గారి సూచనల మేరకు ఇంత చక్కటి అవకాశాన్ని ఏ ఒక్కరూ కూడా కోల్పోకూడదు అనే సదుద్దేశంతో మరో వారం రోజులు అనగా 31/01/2025 వరకు దరఖాస్తు గడువు పొడిగించడమైనది. కావున ప్రతి ఒక్కరూ ఈ చక్కటి సదవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాల్సిందిగా కోరుచున్నాము.మాచర్ల నియోజకవర్గాన్ని నిరుద్యోగ రహిత ప్రాంతంగా చూడడమే లక్ష్యంగా పనిచేస్తున్న మన గౌరవ శాసనసభ్యులు శ్రీ జూలకంటి బ్రహ్మానంద రెడ్డి గారు తిరుపతిలోని అమర రాజా కంపెనీ యాజమాన్యంతో చర్చించి ఉపాధి కల్పనకు కృషి చేయడం జరిగింది. కావున ఆసక్తి కలిగిన నిరుద్యోగ యువతీ యువకులు, ఉద్యోగం చేయాలని సంకల్పం ఉన్నవారు మాత్రమే ఈ కింది లింక్ మీద క్లిక్ చేసి 31/01/2025 వ తేదీ లోపు మీ వివరాలు సమర్పించండి.గమనిక: కేవలం టైంపాస్ కోసం ఫామ్ పూర్తి చేయవద్దు.




## ఆర్థికంగా, రాజకీయం గా ముదిరాజ్ లకు సముచిత స్థానం కల్పించింది వై.ఎస్.జగన్ : విడదల రజిని

జనసముద్రంన్యూస్, జనవరి 27, పల్నాడు జిల్లా, చిలకలూరిపేట.

దేశంలో ఏ ప్రభుత్వం చేయని విధంగా వైఎస్ఆర్సిపి ప్రభుత్వం ముదిరాజులకు కార్పొరేషన్ చైర్మన్ ఏర్పాటు చేయడమే కాకుండా వారికి ఆర్థికంగా రాజకీయంగా సుమచిత స్థానం కల్పించిన నేత వైయస్ జగన్ మోహన్ రెడ్డి మాత్రమేనని మాజీ మంత్రివర్యులు విడుదల రజని అన్నారు. సోమవారం విడుదల రజిని కార్యాలయంలో రాష్ట్ర ముదిరాజ్ మహాసభ అధ్యక్షులు కొర్నే నారాయణ ముదిరాజ్ అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో ఆమె ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. రాష్ట్రంలో మొట్టమొదటిసారిగా మాజీ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి రాష్ట్రంలోని అట్టడుగు వర్గాలైన బీసీలను గుర్తించిన నేత ఆయననని, ముఖ్యంగా ముదిరాజులకు కార్పొరేషన్ చైర్మన్, డైరెక్టర్లు నియమించడమే కాకుండా స్థానిక సంస్థల్లో సుమిచితస్థానం కల్పించి మార్కెట్ యార్డ్ చైర్మన్, జడ్పిటిసి, ఎంపీటీసీ, సర్పంచులుగా పలు నియోజకవర్గాల్లో నియమించిన ఘనత ఆయనకే చెల్లింది. బీసీలు అంటే బ్యాక్ బోన్ అని నిరూపించిన నేత కూడా జగన్ అన్నయ్యనని ఆమె అన్నారు. రాష్ట్రంలో ఉన్న 15 లక్షల మంది ముదిరాజులంత ఐక్యంగా ఉండి తమ సమస్యలను పరిష్కరించుకోవాలని, వారికి ఏ ఇబ్బంది ఉన్న కష్టం వచ్చినా వైఎస్ఆర్ సీపీ, ముదిరాజు ఆడబిడ్డగా విడుదల రజిని నీకు అండగా ఉంటుందని ఆమె భరోసా కల్పించారు. వైఎస్ఆర్సిపి ముదిరాజ్ సంఘ విభాగం రాష్ట్ర అధ్యక్షులు కోమటి విష్ణువర్ధన్ ముదిరాజ్ మాట్లాడుతూ తనపై నమ్మకంతో మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి కీలకమైన ముదిరాజ్ విభాగానికి అధ్యక్షుడిగా చేసిన నమ్మకాన్ని ఒమ్ము చేయకుండా రాష్ట్రంలోని నియోజకవర్గంలోల పర్యటించి వైఎస్ఆర్సిపి ముదిరాజ్ కార్యకర్తలకు నాయకులకు అండగా ఉంటానన్నారు, ముదిరాజుల ముద్దుబిడ్డ విడుదల రజిని సోదరి



అండదండలతో రాష్ట్రంలోని ముదిరాజులందరికీ పార్టీ తరఫున తాను సేవా కార్యక్రమాలు నిర్వహించి పార్టీ బలోపేతంలో కృషి చేస్తానన్నారు. రజిని లాంటి నేత మన రాష్ట్రంలో మనకు ఉండటం మన ముదిరాజ్ జాతి అదృష్టమని, ఆమె ఆలోచన, మార్గదర్శనములో ముదిరాజులు అందరూ ఐక్యంగా ఉండి సమస్యలు పరిష్కరించుకునేందుకు కృషి చేస్తామన్నారు. కార్యక్రమంలో ముదిరాజ్ కార్పొరేషన్ మాజీ డైరెక్టర్ వెలుగు మద్దిలేటి స్వామి ముదిరాజ్, ముదిరాజ్ మహాసభ రాష్ట్ర కోశాధికారి బాలబోయిన పాపారావు ముదిరాజు, రాష్ట్ర నాయకులు తుమ్మ శ్రీనివాసరావు ముదిరాజ్, కోటి, బాలు, ఈశ్వర్, గువ్వల సైదయ్య, బొడ్డు నరసింహారావు, సాయి, వెంకటేశ్వర్లు, తదితరులు పాల్గొన్నారు.

## చట్ట సభల్లో బీసీ లకు రిజర్వేషన్లు కల్పించాలని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలకు వినతి

### వై. నాగేశ్వరరావు , జాతీయ బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు

జనసముద్రం న్యూస్ జనవరి 27 ( డోన్ ) జిల్లా లోని బీసీ భవన్ నందు బీసీ కార్యవర్గ సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో జాతీయ బిసి సంక్షేమ సంఘం జాతీయ కార్యదర్శి నక్కల మిట్ట శ్రీనివాసులు, రాష్ట్ర నాయకులు విజయగౌరీ, బాల చంద్రుడు, కుమ్మరి ప్రసాద్, నాగేంద్ర యాదవ్, వేంపేట రాంబాబు, వి వెంకటేశ్వర్లు, గోవింద నాయుడు, శివప్రసాద్, కృష్ణాజి రావు రఘురాం యాదవ్ రాజు, గుర్రప్ప, ఆత్మకూరు నియోజకవర్గ అధ్యక్షుడు వెంకటేశ్వర్లు గౌడ్, నందికొట్కూరు నియోజకవర్గ అధ్యక్షుడు, యాదవ్, రమణయ్య, రాజేంద్ర కల్లూరు కుమారు, వెంకట్రాముడు, శివ, నాగన్న, నాగరాజు, రామకృష్ణ, గురు సాహెబ్ పాల్గొన్నారు. జాతీయ బీసీ సంక్షేమ సంఘం కార్యవర్గ విస్తరణలో భాగంగా నంద్యాల పార్లమెంటు ఇన్చార్జిగా నాగేంద్రను వర్కింగ్ ప్రెసిడెంట్ గా పృధ్వి రాజును యువజన కార్యదర్శిగా మధును నియమించడం జరిగింది. ఈ సందర్భంగా వై నాగేశ్వరరావు యాదవ్ మాట్లాడుతూ చట్ట సభల్లో బీసీలకు రిజర్వేషన్ కల్పించే విధంగా, కేంద్ర ప్రభుత్వ స్థాయి లో మంత్రిత్వ శాఖను ఏర్పాటు చేసి, బీసీలు అన్ని కులాల్లో జనాభా నిష్పత్తి ప్రకారం సామాజికంగా, ఆర్థికంగా, విద్యాపరంగా, రాజకీయపరంగా ఎదగడానికి తగిన ప్రాధాన్యత ఇవ్వవలసిందిగా గ్రామస్థాయి నుండి రాష్ట్రస్థాయి వరకు ఉద్యమాన్ని నెలకొల్పడం జరిగింది. ఉద్యమ ఫలితంగానే ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు బీసీలకు రక్షణ చట్టం తెస్తానని చెప్పడం జరిగింది. బీసీలలో అన్ని కులాలకు ప్రాధాన్యత కల్పిస్తామని చెప్పడం, 37 వేల కోట్లు బీసీలకు జనాభా నిష్పత్తి ప్రకారం బడ్జెట్ను ఇస్తానని చెప్పడం జరిగింది. అన్ని జిల్లాల్లో బీసీ భవన నిర్మాణం చేపడతామని హామీ ఇవ్వడం జరిగింది. నామినేటెడ్ పోస్టులు బీసీలకు 50% శాతం ఇస్తాను అని చెప్పడం జరిగింది. స్థానిక సంస్థల ఎన్నికల్లో గత ప్రభుత్వం 24% ఇస్తే,





తెలుగుదేశం పార్టీ ప్రభుత్వం 34 శాతం రిజర్వేషన్ కల్పిస్తానని చెప్పడం జరిగింది. బీసీల అభివృద్ధికి పాటుపడుతున్న చంద్రబాబునాయుడు కి లోకేష్ బాబు కి ప్రత్యేక ధన్యవాదములు ఈ సందర్భంగా తెలియజేశారు. బీసీల యొక్క డిమాండ్లను కూటమి ప్రభుత్వానికి ఇంతకుమునుపే సమర్పించడం జరిగింది. దానిని శాసనసభలో తీర్మానం చేసి పార్లమెంటుకు పంపాలని ఈ సందర్భంగా నేను చేస్తున్నాం అలాగే బీసీల కులగననా వెంటనే చేపట్టి పార్లమెంటుకు పంపాలని విన్నవిస్తున్నాం.

## పోలీస్ స్టేషన్ రికార్డులను తనిఖీ చేసిన : సీఐ రాజ్ కుమార్

అగళి ప్రతినిధి జనసముద్రం దినపత్రిక జనవరి 27,

మండలం కేంద్రంలోని స్థానిక పోలీస్ స్టేషన్ ను సోమవారం మడకశిర సీఐ, రాజ్ కుమార్ ఆకస్మికంగా తనిఖీ చేశారు, ఈ సందర్భంగా రికార్డులను, పాత కేసుల వివరాలను పరిశీలించారు. కేసుల వివరాల గురించి ఎస్సై విరేష్ ను అడిగి తెలుసుకున్నారు. మట్కా, పేకాట ఆడే వారిని, గమనించి కేసు నమోదు చేయాలని, ముఖ్యంగా కర్ణాటక మద్యం విక్రయించకుండా నిగా ఉంచాలని మరియు ఆసాంఘిక కార్యకలాపాలు జరగకుండా చూసుకోవాలని ఆదేశించారు. మండలంలో ఆసాంఘిక కార్యకలాపాలకు పాల్పడితే ఎవరైనా ఎంతటి వారైనా ఉపేక్షించబోమని అలాంటి వారి పై చట్ట పరమైన చర్యలు తప్పవని హెచ్చరించారు . రికార్డులు పరిశీలించే సమయంలో ఎస్సై విరేష్, ఎఎస్సై శ్రీ రాములు పోలిస్ సిబ్బంది ఉన్నారు.



## పాఠశాలలో గణతంత్ర దినోత్సవ వేడుకలు

## జండా ఎగురవేసిన చల్లా .లక్ష్మీకర్ రెడ్డి, పామూరు రామసుబ్బారెడ్డి,



జనసముద్రం జనవరి 27: పాపిరెడ్డిపల్లి ఓబులవారిపల్లి మండలం మండల ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల లో ఆదివారం 76వ గణతంత్ర దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా ముఖ్య అతిథిగా హాజరైన ,ఎన్జీవో విశ్రాంత ఉపాధ్యక్షులు మరియు విశ్రాంత కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ చల్లా లక్ష్మీకర్ రెడ్డి, ప్రత్యేక గుర్తింపు గల సీనియర్ నాయకులు పామూరు రామసుబ్బారెడ్డి (రామిరెడ్డి)పాఠశాల ఉపాధ్యాయులు మహేష్ పాల్గొని జాతీయ పతాకవిష్కరణ గావించి విద్యార్థులను ఉద్దేశించి ప్రసంగించారు దేశ అభివృద్ధిలో విద్యార్థుల పాత్ర ఎంతో కీలకమైనదని సామాజిక ఆర్థిక రాజకీయ అంశాలపై దృష్టి సారించి విజ్ఞాన శాస్త్రంలో రాణించి భవిష్యత్తులో దేశానికి మేలు చేసే నాయకులుగా తీర్చిదిద్దుకోవాలని సీనియర్ నాయకులు రామసుబ్బారెడ్డి అన్నారు ముఖ్యఅతిథి విశ్రాంత కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ చల్లా లక్ష్మీకర్ రెడ్డి మాట్లాడుతూ క్రీడలు శరీరానికి చాలా ముఖ్యమని విద్యార్థులు ఆరోగ్యంగా ఉండుటకు క్రీడలు ఒక భాగంగా చెప్పవచ్చన్నారు ఈ కార్యక్రమంలో ఐసిడిసి అంగన్వాడి ఉపాధ్యాయురాలు పాణ్యం శారద, మరియు వారి సిబ్బంది వారి విద్యార్థులు ప్రభుత్వ పాఠశాల విద్యార్థులు ఓయూ వృద్ధుల సంక్షేమ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పోత్తపి .చిన్న చెంగల్రెడ్డి, పి. శ్రీకాంత్ రెడ్డి, పొత్తపి రాజమ్మ, అక్కిరెడ్డి మంజులమ్మ, భగవద్గీత బోధకులు భగవద్గీత ప్రసంగికులు చల్లా .విజయ భారతి రెడ్డి, గాల. సరస్వతమ్మ, పామూరు. సుజనమ్మ మరి కొంతమంది మహిళ భగవద్గీత శిక్షణ యువతపాల్గొన్నారు.



## ఉత్తమ సేవలు అందిస్తున్న సెర్చ్ కి కలెక్టర్ చేతుల మీదుగా జిల్లా అవార్డు

జనసముద్రంన్యూస్, పల్నాడు జిల్లా, జనవరి 27.

పల్నాడు జిల్లాలో ఉత్తమ సేవలు అందించిన సెర్చ్ సేవా సంస్థకు సంస్థ డైరెక్టర్ %ఎష్ట్ర%.పార్ధ సారధికి జిల్లా కలెక్టర్ అరుణ్ బాబు చేతులమీదుగా జిల్లా స్థాయి అవార్డు అందించటం జరిగింది. ఘణతంత్ర దినోత్సవం సందర్భంగా ఆదివారం పోలీస్ పరేడ్ గ్రౌండ్ నందు ఘన వ్యర్థాల నిర్వహణ, ఎఫ్ పి ఓ లకు అందించిన సేవలు అభినందనీయమని ప్రశంసా పత్రం అందించారు. ఈ కార్యక్రమం లో జిల్లా సమన్వయ కర్త శ్రీనివాస్, ట్రైనర్ బొల్లయ్య, ఏసోబు పాల్గొని పార్థసారథిని అభినందించారు.



## ఎంపీడీవో గోవిందు కు అభినందనలు తెలిపిన టిడిపి నేతలు

గోకవరం జనసముద్రం న్యూస్ జనవరి 27. తూర్పు గోదావరి జిల్లా కలెక్టర్ ప్రశాంతి చేతుల మీదుగా ఉత్తమ అవార్డు అందుకున్న గోకవరం ఎంపీడీవో గోవిందు కు టిడిపి నాయకులు అభినందనలు తెలియజేశారు. సోమవారం నాడు స్థానిక మండల ప్రజా పరిషత్ కార్యాలయం నందు గోవిందును కలిసి సాలువాతో సత్కరించి,పూల బొకేను అందించి శు భాకా ంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా టిడిపి నాయకులు మాట్లాడుతూ పంచాయ తీరాజ్ శాఖ ద్వారా ప్రజలకు నిత్యం అందుబాటులో ఉంటూ, ప్రజా సమస్యలపై దృష్టి సారించి, అత్యుత్తమంగా ఉద్యోగ బాధ్యతలు నిర్వహిస్తున్నటువంటి ఎంపీడీవో గోవిందుకు ఈ అవార్డు రావడం మాకెంతో సంతోషదాయకమన్నారు. 30 సంవత్సరాల తన ఉద్యోగ సర్వీస్ లో తొమ్మిది సార్లు జిల్లా స్థాయిలో అవార్డులు పొందడాన్ని మేము ఎంతో గర్విస్తున్నామన్నారు. ఎంపీడీవో గోవిందు ముందు ముందు ప్రజలకు మరిన్ని ఉత్తమ సేవలను అందిస్తూ,ప్రజల మన్ననలు పొందుతూ, ఉద్యోగరీత్యా మరింత ఉన్నత స్థానాలను అధిరోహించాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నామన్నారు. ఈ కార్యక్రమంలో గోకవరం టౌన్ ఉపాధ్యక్షులు పాలాడి శ్రీనివాసరావు, మండల ఎస్సీ సెల్ అధ్యక్షులు మోర్త చిట్టిబాబు, గోకవరం టీడీపీ గ్రామ ప్రధాన సెక్రటరీ గున్నూరి లాజరు, రిటైర్డ్ ఏఎస్ఐ రాజేంద్ర ప్రసాద్ , వరసాల ఏసు, కోడి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.



## చింతలపూడి గర్ల్స్ హాస్టల్ వార్డెన్ కి 20.000 అందచేసిన ఎమ్మెల్యే రోషన్ కుమార్

జనసముద్రం ఏలూరు జిల్లా చింతలపూడి జనవరి 27 చింతలపూడి లో బోయగూడెం వద్ద గల గర్ల్స్ హాస్టల్ లో కరెంట్ పోయినప్పుడు విద్యార్థులు చదువుకోవడానికి ఇబ్బంది ఉంటుందని గర్ల్స్ హాస్టల్ వార్డెన్ ఎమ్మెల్యే హాస్టల్ కు ఆకస్మిక తనిఖీ కి వెళ్ళినప్పుడు ఇన్వెర్టర్ ఏర్పాటు చేయండి సార్ అని రిక్వెస్ట్ పెట్టడం జరిగింది, అప్పుడు ఇచ్చిన మాట ప్రకారం ఈరోజు చింతలపూడి తెలుగుదేశం పార్టీ నాయకులు ఇసుక శ్రీను ఎమ్మెల్యే సమక్షంలో హాస్టల్ వార్డెన్ పీ హెచ్. స్వర్ణలత కొత్త ఇన్వెర్టర్ కొనుగోలు నిమిత్తం 20,000/- రూపాయలు అందించడం జరిగింది. హాస్టల్ వార్డెన్ విద్యార్థుల తరపున ఎమ్మెల్యే ఇసుక శ్రీను కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమం లో మండల జనసేన అధ్యక్షులు చిదరాల. మధుబాబు మరియు బీజేపీ నాయకురాలు విజయకుమారి పాల్గొన్నారు.

# నారాయణ, శ్రీ చైతన్య విద్యాసంస్థలకు తొత్తుగా మారిన కూటమి ప్రభుత్వం

### కార్పొరేట్ విద్యాసంస్థల్లో ఆత్మహత్యలు జరుగుతున్న పట్టించుకోని అధికారులు

### ఫీజుల పేరుతో విద్యార్థుల ప్రాణాలను బలి కోరుతున్న కార్పొరేట్ విద్యా సంస్థలు





రాజంపేట – జవనరి,27 జనసముద్రం

అంబేద్కర్ విగ్రహం ముందు వామపక్ష విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో నిరసన నారాయణ, శ్రీ చైతన్య విద్యాసంస్థలకు తొత్తుగా మారిన కూటమి ప్రభుత్వం అని పీ.డీ.ఎస్.యూ జిల్లా అధ్యక్షుడు నేతి నాగేశ్వర, ఎస్ఎఫ్ఐ జిల్లా నరసింహులు సర్వేపల్లి అన్నారు.సోమవారం స్థానిక రాయచోటి పట్టణంలోని మాసాపేట అంబేద్కర్ విగ్రహం ఎదుట నిరసన. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్రంలో నారాయణ, శ్రీ చైతన్య కళాశాలలు విద్యార్థులపై ఫీజులు చెల్లించాలని తీవ్రమైన వేధింపులు గురిచేస్తూ, ర్యాంకుల కోసం విద్యార్థుల మధ్య తారతమ్యాలు సృష్టిస్తూ విద్యార్థుల మరణాలకు కారణమైన కార్పొరేట్ విద్యా సంస్థల యజమాన్యంపై క్రిమినల్ కేసులు నమోదు చేయాలని డిమాండ్ చేస్తున్నాం. రాష్ట్రంలో పరీక్షలు దగ్గర వస్తున్న నేపథ్యంలో కార్పొరేట్ నారాయణ, చైతన్య, కళాశాలలో ఫీజులు చెల్లించాలని వేధింపులు గురిచేయడం వలన విజయవాడలో చైతన్య గోశాల క్యాంపస్, గోసలైట్,అనంతపురం నారాయణ కళాశాలలో ఫీజు చెల్లించలేదని గంటల తరబడి విద్యార్థిని తరగతి గది ముందు నిలబెట్టడంతో విద్యార్థి మనస్తాపానికి గురై అక్కడికక్కడే మూడో అంతస్తు నుండి దూకి ఆత్మహత్య చేసుకున్నాడని ఆవేదన వ్యక్తం చేశారు. కూటమి ప్రభుత్వం విద్యార్థులు ఆత్మహత్యలు చేసుకుంటున్న కార్పొరేట్ విద్యాసంస్థలపై ఎటువంటి చర్యలు తీసుకోకుండా విద్యాసంస్థల తొత్తుగా మారి ఫీజులు దోపిడీకి కారణమవుతుందని అన్నారు. రాష్ట్రంలో విద్యాశాఖ మంత్రి స్పందించకపోవడం దుర్మార్గమని అన్నారు. గతంలో ఎన్నికల ముందు పవన్ కళ్యాణ్ గారు కార్పొరేట్ విద్యాసంస్థల్లో విద్యార్థులు చనిపోతున్నారని అన్నారు నేడు విద్యార్థులు చనిపోతున్న ఎందుకు మాట్లాడటం లేదు అని ప్రశ్నించారు. అదేవిధంగా ఆత్మహత్యలపై గతంలో టిడిపి ప్రభుత్వం ప్రొఫెసర్ నీరద రెడ్డి కమిషన్ వేసింది. కానీ సిఫారసులను అమలు చేయడంలో విఫలం చెందిందని అన్నారు. ఇంటర్మీడియట్ విద్యా మండలి కమిషనర్ స్పందించి నారాయణ చైతన్య విద్యాసంస్థలను ప్రభుత్వం స్వాధీనం చేసుకుని, ఘటనలకు కారణమైన విద్యాసంస్థలను సీజ్ చేయాలని, యజమాన్యంపై క్రిమినల్ కేసులు నమోదు చేయాలని డిమాండ్ చేస్తున్నాం. మరణించిన విద్యార్థులకు న్యాయం చేయాలని అన్నారు. కార్పొరేట్ విద్యాసంస్థల్లో ఫీజులు ఒత్తిడి లేకుండా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తున్నాం. లేనిపక్షంలో రాష్ట్రవ్యాప్తంగా ఆందోళనలకు పిలుపునిస్తామని హెచ్చరిస్తున్నాం.ఈ కార్యక్రమంలో పిడిఎస్ యూ జిల్లా సహాయ కార్యదర్శి అశోక్ ఎస్ ఎఫ్ ఐ విద్యార్థి సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు గురునాథ్, పవన్ నాయక్ మరియు సంఘాల నాయకులు పాల్గొన్నారు

# యువగలం పాదయాత్రతో రాష్ట్ర రాజకీయ చిత్రపటాన్ని మార్చేసిన యువ నేత లోకేష్

### యువగళం పాదయాత్ర మొదలై రేపటికి రెండేళ్లు

### సూపర్ సిక్స్ పథకాలన్నీ అమలు చేయడం జరుగుతుంది

### ఆంధ్రప్రదేశ్ ను పరిశ్రమల హబ్ గా అభివృద్ధి చేయడం జరుగుతుంది

### రాష్ట్ర రవాణా, యువజన క్రీడ శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి



రాయచోటి, జనవరి 27:– జనసముద్రంరాష్ట్ర విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ గతంలో యువగలం పాదయాత్ర చేసి రాష్ట్ర రాజకీయ చిత్రపటాన్ని మార్చిన యువ నేతగా గొప్ప గుర్తింపు తెచ్చుకున్నారని రాష్ట్ర రవాణా, యువజన క్రీడా శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి పేర్కొన్నారు.రాష్ట్ర విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ గతంలో యువగలం పాదయాత్ర చేసి ఈనెల 28వ తేదీ నాటికి రెండు సంవత్సరాలు పూర్తవుతున్న శుభసంకల్పంగా సోమవారం మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి తమ క్యాంపు కార్యాలయంలో పాత్రికేయుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి మండిపల్లి రాం ప్రసాద్ రెడ్డి మాట్లాడుతూ... రాష్ట్ర విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ 40 సంవత్సరాల చిన్న వయసులోనే పాదయాత్ర చేసి రాష్ట్ర రాజకీయాలను మలుపు తిప్పిన నేతగా మంచి గుర్తింపు తెచ్చుకున్నారన్నారు. రాష్ట్రంలో 5 కోట్లమంది ప్రజల ఆశలు, ఆశయాలను ప్రతిబింబిస్తూ కుప్పం శ్రీ వరదరాజస్వామి పాదాల చెంత నుంచి 2023 జనవరి 27వతేదీన పాదయాత్ర ద్వారా ప్రజల్లోకి వెళ్లి అన్ని వర్గాల ప్రజల సమస్యలను తెలుసుకోవడం జరిగిందన్నారు.రాష్ట్రంలోని 11 ఉమ్మడి జిల్లాల్లో97 అసెంబ్లీ నియోజకవర్గాలు,232 మండలాలు మున్సిపాలిటీలు, 2,097 గ్రామాల మీదుగా 226 రోజులపాటు 3132 కి.మీ.ల మేర యువగళం పాదయాత్ర సాగిందన్నారు. పాదయాత్రలో నారా లోకేష్ ప్రజల కష్టాలు వింటూ, వారి కన్నీళ్లు తుడుస్తూ ప్రజల సమస్యలు తెలుసుకోవడం జరిగిందన్నారు.యువనేత లోకేష్ యువగళం పాదయాత్ర ప్రారంభించడంతో అప్పటి ప్రభుత్వ పెద్దల్లో వణుకు మొదలైంది. ఉమ్మడి చిత్తూరు జిల్లాలో యువనేత ప్రచారరథం నుంచి నిలబడే స్టూల్ వరకు అన్నీ లాగేసి గొంతునొక్కే ప్రయత్నం చేశారు. యువనేత లోకేష్ ఏ మాత్రం వెన్నుచూపకుండా కోట్లాదిమంది ప్రజల గొంతుకనే తనగళంగా వినిపిస్తూ రెట్టింపు ఉత్సాహంతో ముందుకుసాగారు. గతంలో ఏ నాయకుడు చేయని విధంగా రాయలసీమలో సుదీర్ఘ పాదయాత్రతో యువనేత లోకేష్ రికార్డు సృష్టించారు.ఇందులో కొందరు తీవ్రమైన ఆర్థిక ఇబ్బందులతో కన్నీళ్లు పెట్టుకున్న సమయంలో యువనేత లోకేష్ వారిని ఊరడించి నేనున్నానంటూ అండగా నిలిచారన్నారు. సుదీర్ఘ యువగళం పాదయాత్రలో యువత, మహిళలు, వృద్ధులు, విద్యార్థులు, ఎస్సీ, ఎస్టీ, బిసి, మైనారిటీల ఆకాంక్షలకు అనుగుణంగా యువనేత నారా లోకేష్ అనేక హామీలను ఇచ్చారు. ఆ హామీలన్నీ ఒక్కొక్కటి నెరవేర్చడం జరుగుతుందన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు గతంలో ప్రకటించిన సూపర్ సిక్స్ పథకాలన్నీ తప్పక అమలు చేయడం జరుగుతుందన్నారు. గతంలో ఎవరూ చేయని విధంగా ప్రతినెల 1వ తేదీనే ఉద్యోగస్తుల లాగా అవ్వ, తాతలకు పెన్షన్లు, వారి ఇంటి ముంగిటికే వెళ్లి ఇవ్వడం జరుగుతుందన్నారు. ఉద్యోగులకు ప్రతి నెల క్రమం తప్పకుండా జీతాలు ఇవ్వడం జరుగుతుందన్నారు. త్వరలో మహిళలకు ఉచిత బస్సు సౌకర్యం కల్పించడం జరుగుతుందన్నారు. మన రాష్ట్రంలో వివిధ పరిశ్రమలు నెలకొల్పేందుకు ఇతర రాష్ట్రాల నుంచి పారిశ్రామికవేత్తలు మన రాష్ట్రానికి క్యూ కడుతున్నారన్నారు. రాబోయే రోజులలో ఆంధ్రప్రదేశ్ ను పరిశ్రమలహబ్ గా అభివృద్ధి చేయడం జరుగుతుందన్నారు. గతంలో ఇచ్చిన ప్రతి ఒక్క హామీని తూచా తప్పక అమలు చేయడం జరుగుతుందన్నారు. ప్రజలు గత అరాచక పాలనకు స్వస్తి పలికి నేడు సుఖసంతోషాలతో జీవిస్తున్నారన్నారు. ఈ ఐదు సంవత్సరాలు పూర్తయిన తర్వాత తిరిగి మళ్ళీ టిడిపి ప్రభుత్వమే అధికారంలోకి వస్తుందన్నారు. ప్రజల సంక్షేమాన్ని కోరే మంచి ప్రభుత్వానికి ప్రజలందరూ సహాయ సహకారాలు అందించాలన్నారు.

## మాజీ సిఎం కిరణ్ కుమార్ రెడ్డి ని కలిసిన సినీ దర్శకుడు అయాన్ష్ రెడ్డి



జనసముద్రంన్యూస్, జనవరి 27,మాచర్ల.

పల్నాడు జిల్లా మాచర్ల పట్టణానికి చెందిన బిజెపి నాయకుడు తెలుగు సినిమా దర్శకులు పేరం అయాన్ష్ రెడ్డి నేడు హైదరాబాద్ లో మాజీ ముఖ్యమంత్రి, బీజేపీ రాష్ట్ర నాయకులు నల్లారి కిరణ్ కుమార్ రెడ్డి ని కలిసి మాచర్ల నియోజకవర్గం గురించీ చర్చించారు. నియోజకవర్గం లో భారతీయ జనతా పార్టీ అభివృద్ధి గురించీ చర్చించారు. ఎలా అభివృద్ధి చేయాలి, ఏం చేయాలి అని దిశా నిర్దేశం చేసినట్టు మీడియా సమావేశంలో వెల్లడించారు.



## ప్రజా సమస్యల పరిష్కారానికే ప్రజాదర్బార్

## రాష్ట్ర రవాణా, యువజన క్రీడ శాఖ మంత్రి మండిపల్లి రాంప్రహారెడ్డి

రాయచోటి, జనవరి 27:–లిజనసముద్రం:ప్రజా సమస్యల పరిష్కారానికే ప్రజా దర్బార్ కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని రాష్ట్ర రవాణా, యువజన క్రీడా శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి పేర్కొన్నారు. సోమవారం రాష్ట్ర రవాణా, యువజన క్రీడ శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి రాయచోటి పట్టణంలోని తమ క్యాంపు కార్యాలయంలో ప్రజా దర్బార్ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి మాట్లాడుతూ... గత ప్రభుత్వం నిర్లక్ష్యం వల్ల అన్నమయ్య జిల్లాలో ప్రజలు అనేక సమస్యలు ఎదుర్కొన్నారని నేడు కూటమి ప్రభుత్వం ఏర్పడిన తర్వాత ప్రజా సమస్యల పరిష్కారమే ధ్యేయంగా ప్రభుత్వం ముందుకు వెళుతుందన్నారు. ప్రజా సమస్యల పరిష్కారానికి ప్రతి మండలంలో ప్రజాదర్బార్ కార్యక్రమాలు నిర్వహించి ప్రజల సమస్యలు అక్కడికక్కడే పరిష్కరించడం జరుగుతుందన్నారు. అన్నమయ్య జిల్లాలో ఎక్కువగా భూ సమస్యలు ఉన్నాయని భూ సమస్యల పరిష్కారానికి ప్రతి గ్రామంలో రెవెన్యూ సదస్సులు కూడా నిర్వహించడం జరుగుతుందన్నారు. ప్రజా దర్బార్ కార్యక్రమంలో వచ్చే సమస్యలను అధికారులు నిర్లక్ష్యం చేయకుండా ఎప్పటికప్పుడు పరిష్కరించి బాధితులకు న్యాయం చేయాలన్నారు. మండల స్థాయిలో పరిష్కారం కాని సమస్యలను డివిజన్ స్తాయి, జిల్లా స్థాయి అధికారుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించాలన్నారు. రాబోయే రోజులలో జిల్లాలో ఏ ఒక్కరు సమస్యలతో బాధపడకుండా అధికారులు ప్రజా సమస్యలపై దృష్టి సారించాలన్నారు.



## ఉచిత పశు వైద్య శిబిరమును సద్వినియోగం చేసుకోండి

జన సముద్రం న్యూస్ జనవరి 27 పుల్లలచెరువు మండలంలోని ఇసుక త్రిపర వరం గ్రామంలో పశువర్ధక శాఖ ఆధ్వర్యంలో ఉచిత పశు వైద్య శిబిము ను సోమవారం నిర్వహించారు ఈ సందర్భంగా పశు వైద్యాధికారి నాగూర్ మీరా మాట్లాడుతూ గొర్రెలు, మేకలకు నట్ట ల నివారణ మందులు, దూడలకు నలి పురుగల మందులు ఇవ్వటం జరిగిందని ఆయన తెలిపారు ఈ కార్యక్రమంలో పశు వైద్యాధికారి నాగూర్ మీరా, సహాయకు రా లు దీవెనమ్మ, ఎంపీటీసీ గోవిందు, పశు వైద్యశాఖ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



## వివాహ వేడుకల్లో వైస్సార్సీపీ జిల్లా ఆర్గనైజింగ్ సెక్రటరీ పెమ్మక చెన్నకేశవరెడ్డి

జనసముద్రం న్యూస్ జనవరి 27( పామిడి )

పామిడి పట్టణంలో ఎద్దులపల్లి రోడ్డు రైల్వే గేట్ దగ్గర ఉన్న, రహమత్ ఫంక్షన్ హాల్లో వై,సలీం కుమారుడు షమీన్ పిలుపుమేరకు. వారి వివాహ వేడుకలో ముఖ్య అతిథిగా పాల్గొన్న వైస్సార్సీపీ జిల్లా ఆర్గనైజింగ్ నేషనల్ సెక్రటరీ కత్రిమల పెమ్మక చెన్నకేశవరెడ్డి, వారితోపాటు నాగూరు ఈశ్వర్ రెడ్డి,టీ జనార్ధన్ రెడ్డి , శివ కుమార్ యాదవ్, మాజీ ఉప సర్పంచ్ సాదక్ వలి,మరియు వైఎస్సార్ సీపీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు



## ముఖ్యమంత్రిని కలిసిన ఎమ్మెల్యే ఎం.ఎస్.రాజు, గుండుమల తిప్పేస్వామి

**మడకశిరలో జరుగుతున్న అభివృద్ధి పనులను సీఎంకు వివరించిన ఎమ్మెస్ రాజు**

మడకశిర ఇన్చార్జ్ జనసముద్రం దినపత్రిక జనవరి 27,

రాష్ట్రముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు ను మడకశిర శాసనసభ్యుడు, టీటీడీ పాలకమండలి సభ్యుడు ఎం.ఎస్.రాజు మరియు మాజీ ఎమ్మెల్సీ టిడిపి రాష్ట్ర ఉపాధ్యక్షుడు గుండుమల తిప్పేస్వామి రాష్ట్ర సచివాలయంలో సోమవారం మర్యాదపూర్వకంగా కలిశారు, నియోజకవర్గ సమస్యలను వివరించారు నియోజకవర్గంలో జరుగుతున్న పలు అభివృద్ధి కార్యక్రమాలను ముఖ్యమంత్రికి వివరించారు. మడకశిర నియోజకవర్గంలో జరగాల్సిన పలు అభివృద్ధి కార్యక్రమాల వివరాలను ముఖ్యమంత్రికి తెలియజేశారు.



## లీగల్ సెల్ రాష్ట్ర అధికార ప్రతినిధికి ఘన సన్మానం

జనసముద్రం న్యూస్ (కరీంనగర్ ప్రతినిధి):ఖమ్మం జిల్లా కోర్టు కు విచ్చేసిన కాంగ్రెస్ పార్టీ లీగల్ సెల్ రాష్ట్ర అధికార ప్రతినిధి వేముల రమేష్ న్యాయవాదికి ఖమ్మం కాంగ్రెస్ పార్టీ లీగల్ సెల్ న్యాయవాదులు సోమవారం సాయంత్రం కోర్ట్ ఆవరణలో శాలువాతో ఘనంగా సత్కరించారు అనంతరం ఆయన మాట్లాడుతూ ఫిబ్రవరి ఒకటో తేదీన, రెండవ తేదీన నిర్వహించనున్న మీటింగ్ కు రాష్ట్ర చైర్మన్ పొన్నం అశోక్ గౌడ్ రాక సందర్భంగా ఖమ్మం లీగల్ సేల్ న్యాయవాదులతో కలిసి సమీక్షించడం జరిగింది. రాష్ట్రస్థాయి లీగల్ సెల్ మీటింగ్ ను విజయవంతం చేయవలసిందిగా ఈ సందర్భంగా తెలియజేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర లీగల్ సెల్ కన్వీనర్ సింగం జనార్ధన్, మాజీ బార్ అసోసియేషన్ సెక్రెటరీ మల్లెపల్లి బసవయ్య, సీనియర్ కాంగ్రెస్ న్యాయవాదులు డోన్వత్ వెంకయ్య,బాజీ జాలావతి, హారిక, చార్లెస్ వినయ్, సలావుద్దీన్, జీ.వీ లక్ష్మీనారాయణ, తెల్లాకుల రమేష్ బాబు, ధర్మేందర్ , అశోక్ తదితరులు పాల్గొన్నారు.

## ఆటో డ్రైవర్ బండయ్య ను చితక బాదిన పోలీసులు

జనసముద్రం న్యూస్, జనవరి27,గుంతకల్:చింతలాం పల్లి గ్రామానికీ సంబందించిన వైఎస్ఆర్సీపీ కార్యకర్త అయిన కురువ బండయ్యను రూరల్ పోలీస్ స్టేషన్ సంబందించిన పిసి కిషోర్ మరియు వేరే పోలీస్ స్టేషన్ సంబందించిన జాఫర్ అనే పిసి ఈ ఇరువురు కలసి బండయ్య ను నోటిలోకి గుడ్డల పెట్టి బట్టలు ఊడదీసి చాల దుర్మార్గంగా లాటితో చితకబదినందుకు నిరసనగా వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు చిన్నబాబు మరియు సుంకప్ప, లింగన్న తదితరులు ప్రభుత్వానికి,పోలీస్ శాఖకు వ్యతిరేకంగా ద్వజమెత్తడం జరిగినది.ఇది నాగరికమ లేదా అనగారికమ ఇది ప్రజాస్వామ్య దేశమ అప్రజాస్వామ్య దేశమ మనం ఎక్కడ ఉన్నాము అనే నిర్వచనాన్ని తెలియా జేసిన చిన్నబాబు.

## క్యాలెండర్ ఆవిష్కరించిన ఎస్ఐ

జలసముద్రం న్యూస్ కోహెడ జనవరి 27 : (కోహెడ ప్రసాదరావు)



జనసముద్రం న్యూస్ క్యాలెండర్ ను స్థానిక ఎస్సై పి. అభిలాష్ సోమవారం ఆవిష్కరించారు. స్థానిక పోలీస్ స్టేషన్లో ఈ మేరకు జన సముద్రం న్యూస్ ప్రతినిధి కోహెడ ప్రసాదరావు క్యాలెండర్ ను అందించగా , జనసముద్రం న్యూస్ పత్రికను ఆయన ప్రశంసించారు. ప్రజాస్వామ్యంలో పత్రికలు పట్టుకొమ్మలని ఆయన అన్నారు. ప్రజా సమస్యలను అధికారుల దృష్టికి తీసుకు రావడంతో పాటు, నిష్పక్షపాతంగా వార్తలను ప్రచురించాలని ఆయన సూచించారు. ప్రజలకు అధికారులకు ప్రభుత్వానికి వారధిగా పత్రికలు పనిచేయాలని ఆయన కోరారు.



## సాయంకాలం దినపత్రిక, కనకదాస యువజన సంఘం క్యాలెండర్ లను ఆవిష్కరించిన మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి

రాయచోటి, జనవరి 27:-లిజనసముద్రం:

రాష్ట్ర రవాణా, యువజన క్రీడ శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి సోమవారం రాయచోటి పట్టణంలోని తమ క్యాంపు కార్యాలయంలో ఏ రోజుకా రోజు సాయంకాలం దినపత్రిక క్యాలెండర్ మరియు శ్రీ కనకదాస యువజన సంఘం వారి క్యాలెండర్లను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో జిల్లాలోని సాయంకాలం దినపత్రిక పాత్రికేయులు, శ్రీ కనకదాస యువజన సంఘం సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

# నాదెండ్ల మనోహర్ చేతుల మీదుగా 10 లక్షలు ఇన్సూరెన్స్ అందజేత.

**పౌరసరఫరాల శాఖ మంత్రి ఆధ్వర్యంలో ఎమ్మెల్యే అరవ శ్రీధర్ చేతుల మీదుగా చెక్కులు పంపిణీ**





అన్నమయ్య జిల్లా ఇన్చార్జి న్యూస్ జనవరి 27 జనసముద్రం న్యూస్ అన్నమయ్య జిల్లారైల్వే కోడూరు నియోజకవర్గం ధోని కృష్ణం పల్లి గ్రామానికి మరియు మైసూరువారి పల్లి గ్రామానికి చెందిన క్రియాశీలక సభ్యుల కుటుంబాలకు రూ. 10,00,000/- లక్షల రూపాయలు అందజేత మంగళగిరి కేంద్ర కార్యాలయం నందు క్రియాశీలక సభ్యుల కుటుంబాలకు బీమా చెక్కుల పంపిణీ కార్యక్రమంలో చెక్కులు పంపిణి చేసిన రాజకీయ వ్యవహారాల కమిటీ ఛైర్మన్, రాష్ట్ర పౌరసరఫరాల శాఖ మంత్రి శ్రీ నాదెండ్ల మనోహర్ ప్రభుత్వ విప్ రైల్వే కోడూరు శాసనసభ్యులు అరవ శ్రీధర్ పవన్ కళ్యాణ్ స్ఫూర్తిని ప్రతి కార్యకర్త ముందుకు తీసుకువెళ్లాలి అని ఎమ్మెల్యే అరవ శ్రీధర్ పేర్కొన్నారు... జెండా మోసే కార్యకర్తలకు భద్రత, భరోసా, క్రియాశీలక సభ్యత్వం దేశంలో ఏ పార్టీ నిలబడని విధంగా కార్యకర్తలకు జనసేన భరోసా..!! ఎమ్మెల్యే అరవ శ్రీధర్ జనసేన పార్టీ క్రియాశీలక సభ్యత్వం అందుకున్న పుల్లంపేట మండలం కృష్ణంపల్లి గ్రామానికి చెందిన అరిగెల రమ మరియు కోడూరు మండలం మైసూరా వారి పల్లి గ్రామానికి చెందిన కారుమంచి జితేంద్ర కుటుంబాలకు 5 లక్షల రూపాయల చొప్పున ఇన్సూరెన్స్ అమౌంట్ చెక్కులను మంగళగిరి కేంద్ర కార్యాలయం నందు మూడు కుటుంబలకు 10,00,000/- లక్షలు రూపాయలు పౌరసరఫరాల శాఖ మంత్రి శ్రీ నాదెండ్ల మనోహర్ చేతులమీదుగా బాధిత కుటుంబాలకు అందించిన ప్రభుత్వ విప్ రైల్వేకోడూరు శాసనసభ్యులు అరవ శ్రీధర్ ఈ కార్యక్రమం లో నియోజకవర్గం సీనియర్ నాయుకులు ముత్యాల కిషోర్ కుమార్ ,వరికూటి నాగరాజు,ప్రజలు పాల్గొన్నరు.

# ఘనంగా ఏకశిలా పారశాలల వార్షికోత్సవ వేడుకలు

**వివేకవంతమైన విద్యార్థులే, దేశానికి బలం- బలగం**

**- సి బి ఐ మాజీ జాయింట్ డైరెక్టర్ వి వి లక్ష్మీనారాయణ**

**తల్లిదండ్రుల కలలకు,అవకాశాలకు ,ఆశలకు,ఆశయాలకు నిలయాలు మా ఏకశిలా విద్యాసంస్థలు**

**-ఏకశిల విద్యాసంస్థల చైర్మన్ డాక్టర్ గౌరు తిరుపతి రెడ్డి**



జనసముద్రం న్యూస్ హన్మకొండ జనవరి27:ఏకశిలా గ్రూప్ ఆఫ్ స్కూల్స్ వార్షికోత్సవ వేడుకలు పెంబర్తి క్రాస్ రోడ్ ఏకశిలా టెక్నో స్కూల్, హసన్ పర్తి నందు ఘనంగా జరిగాయి.ఈ కార్యక్రమానికి సి బి ఐ మాజీ జాయింట్ డైరెక్టర్ మరియు చైర్మన్ జె డి ఫౌండేషన్ వి వి లక్ష్మీనారాయణ ముఖ్య అతిథులుగా హాజరైనారు. ఈ కార్యక్రమానికి ఏకశిలా విద్యాసంస్థల చైర్మన్ డాక్టర్ గౌరు తిరుపతి రెడ్డి అధ్యక్షత వహించారు .ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమం లో వి వి లక్ష్మీనారాయణ మాట్లాడుతూ ప్రతి విద్యార్థి మూడు లక్ష్యాలను కలిగి ఉండాలని ఒకటి తల్లిదండ్రులు తనను చూసి గర్వపడే స్థాయికి ఎదగాలని, రెండవది తాను చదువుకున్న పాఠశాలకే అతిథిగా రావాలని,మూడవది తమయొక్క సంతకం ఆటోగ్రాఫ్ గా మారాలని తెలిపారు.విషయ పరిజ్ఞానంపై ఎందుకు? ఏమిటి? ఎలా? అనే దృక్పథంతో విద్యార్థులు ఉండాలని తెలిపారు.టెక్నాలజీ మనల్ని ఆడించడం కాదు మనమే టెక్నాలజీని ఆడించాలని జ్ఞానార్జన అన్నది ఒక రోజుతో అగకుండా ప్రతినిత్యం ఉండాల్సిందే అని తెలిపారు. . ప్రతి విద్యార్థి ఆలోచన విధానంలో మార్పు రావాలని,అందరిలాగా కాక కొత్తగా సృజనాత్మకతతో ఆలోచించాలని తెలిపారు.ప్రతి విద్యార్థి ఆకాశమే హద్దుగా ఎదగాలని,ఈ పోటీ ప్రపంచంలో మనం ఎవరిని తక్కువ అంచనా వేయలేమని అందరూ తమకు సమవుజ్జీలు గానే ఉంటారని ఎట్టి పరిస్థితుల్లో తాము ఎంచుకున్న గమ్యాన్ని చేరుకునే వరకు అలసత్వాన్ని ప్రదర్శించరాదని తెలిపారు. మారుతున్న ఈ పోటీ ప్రపంచంలో విద్యార్థులు తమ గమ్యాన్ని ముందే నిర్దేశించుకుని దానికి అనుగుణంగా కష్టపడుతూ క్రమశిక్షణతో ఉన్నత లక్ష్యాలను చేరుకోవాలని తెలిపారు. సంస్కారం మరియు విలువలతో కూడిన విద్యను అభ్యసించినప్పుడే తాను ఏ రంగంలో ఉన్నా కూడా ఆ రంగంలో గొప్ప వ్యక్తిగా తయారవుతారని తెలిపారు. . ప్రతి విద్యార్థి ఆలోచన విధానంలో మార్పు రావాలని, అందరిలాగా కొత్తగా సృజనాత్మకతతో ఆలోచించాలని తెలిపారు. ఏకశిల విద్యాసంస్థల చైర్మన్ డాక్టర్ గౌరు తిరుపతి రెడ్డి మాట్లాడుతూ మా విద్యార్థిని విద్యార్థులకు విలువలతో కూడా విద్యను అందిస్తున్నామని,ప్రతి విద్యార్థిలో ఉన్నటువంటి నిగూఢమైన నైపుణ్యాన్ని వెలికి తీయడానికి మా ఉపాధ్యాయ బృందం ఎల్లవేళల కృషి చేస్తుందని,తల్లిదండ్రులు వారి పిల్లల భవిష్యత్తును ఎంతో నమ్మకంతో మా ఏకశిల విద్య సంస్థలో ఉంచారని వారి యొక్క నమ్మకాన్ని,ఆశలను, ఆశయాలను నెరవేర్చుటలో మా ఏకశిలా యాజమాన్యం వెనకడుగు వేయదని స్పష్టం చేశారు.విద్యార్థులు తామేంచుకున్న రంగంలో విశ్వసనీయతను కలిగి ఉండాలని అప్పుడే ఏ రంగంలోనైనా ఉన్నత స్థాయికి చేరుకుంటారని తెలిపారు పదవ తరగతిలో జి పి ఎ 10/10 సాధించిన మరియు సి బి ఎస్ ఇ లో 475 పైగా సాధించిన విద్యార్థిని విద్యార్థులకు మా ఏకశిలా జూనియర్ కళాశాలలో ఉచిత విద్యను ఇస్తామని ప్రకటించారుఈ సందర్భంగా విద్యార్థిని విద్యార్థులు ఆటపాటలతో అలరించారు. పలు సాంస్కృతిక కార్యక్రమాలు అందర్నీ అలరించాయి. ఈ కార్యక్రమంలో విద్యాసంస్థల డైరెక్టర్లు గౌరు రాజి రెడ్డి , బేతి కొండల్ రెడ్డి , గౌరు సువిజ తిరుపతి రెడ్డి , ముచ్చ జితేందర్ రెడ్డి, విద్యాసంస్థల ప్రధానోప్యాయులు చిదురాల దినేష్ రెడ్డి,బేతి శైలజ రెడ్డి, ముచ్చ స్వప్న రెడ్డి ఉపాధ్యాయులు విద్యార్థిని విద్యార్థులు మరియు తల్లిదండ్రులు పాల్గొన్నారు

# విద్యార్థుల ఫీజు బకాయిలు విడుదల చేయాలని ఆర్డీవో కి వినతిపత్రం

**విద్యాశాఖ మంత్రిని నియమించి రానున్న బడ్జెట్లో విద్యాశాఖకు 20 శాతం నిధులు కేటాయించాలి**

**-బీసీ విద్యార్థి సంఘాల రాష్ట్ర ఉపాధ్యక్షులు పల్లగొర్ల మోదీరాందేవ్**



యాదాద్రి భువనగిరి జిల్లా (జనవరి.27)

జనసముద్రం న్యూస్ చౌటుప్పల్:-విద్యార్థులకు రావలసిన ఫీజు రియంబర్స్మెంట్ స్కాలర్షిప్ బకాయిలను విడుదల చేయాలని చౌటుప్పల్ ఆర్డీవో శేఖర్ రెడ్డికి వినతిపత్రం బీసీ విద్యార్థి సంఘ రాష్ట్ర ఉపాధ్యక్షులు పల్లగొర్ల మోదీరాందేవ్,ఎడ్ల మహాలింగం అందించారు.వారు మాట్లాడుతూ విద్యార్థులకు రావాల్సిన రూ.7500 కోట్ల బకాయిలను విడుదల చేయాలని ఇప్పుడు ఇస్తున్న స్కాలర్షిప్ 5000 నుండి 20 వేలకు పెంచాలి.చదువుకునే ప్రతి విద్యార్థికి ప్రభుత్వమే పూర్తి ఫీజు భరించాలి.విద్యాశాఖ మంత్రిని నియమించి రానున్న 2025 బడ్జెట్లో విద్యారంగానికి 20 శాతం నిధులు కేటాయించాలి.ఎన్నికల వాగ్దానంలో ఇచ్చిన హామీలు అమలు చేయాలి.విద్యార్థులకు ఇస్తానన్న ఐదు లక్షల భరోసా కార్డు ఇవ్వాలి.యువతలకు స్కూటీలు ఇవ్వాలి.సంక్షేమ హాస్టల్లో చదువుతున్న విద్యార్థులకు మెస్ చార్జీలు 3500 పెంచాలి.సంక్షేమ హాస్టళ్లకు సొంత భవనాలు నిర్మించాలి.స్కాలర్షిప్ అందకపోవడంతో విద్యార్థులు విద్యకు దూరమయ్యే ప్రమాదం ఉన్నది.ఇంటర్ విద్యార్థులకు ఇస్తున్న రియంబర్స్మెంట్ 1700 నుండి 10000 పెంచాలి.రాష్ట్రంలో ఖాళీ ఉన్న రెండు లక్షల 50 వేల ఉద్యోగాలను భర్తీ చేయాలి.నిరుద్యోగలకు 3000ల నిరుద్యోగభృతి ఇవ్వాలి.ప్రభుత్వ మేనిఫెస్టోల ఇచ్చిన అన్ని హామీల అమలు చెయ్యాలి.విద్యార్థుల సమస్యలపై ఐఏఎస్ కమిటిని ఏర్పాటు చేసి విద్యార్థుల సమస్యలన్నీ వెంటనే పరిష్కరించాలని ఆర్డీవో ని కోరడం జరిగింది.ఈ సమావేశంలో ఎడ్ల మహాలింగం,అశోక్,సందీప్ తదితరులు పాల్గొన్నారు.

## అర్హులందరికీ తక్షణమే పట్టాలు అందజేయాలి

**- అటవీ భూముల సర్వే పేరుతో గత ప్రభుత్వంలోనీ అవకతవకలను సరిచేయాలి**



ఖానాపూర్ నియోజకవర్గం జనసముద్రం న్యూస్ జనవరి 27 అటవీ భూముల సర్వేల పేరుతో గతంలో జరిగిన ఆవకతవకాలను సరి చేయాలి అర్హులందరికీ తక్షణం పట్టాలు అందజేయాలని గ్రామీణ పేదల సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు నేతావత్ రాందాస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జి వెంకటాద్రిలు అన్నారు. ఉట్నూరు మండలంలోని సోమవారం రోజున గ్రామీణ పేదల సంఘం ఆధ్వర్యంలో ఐటీడీఏ కార్యాలయం ఎదుట ధర్నా చేపట్టి సమస్యలతో కూడిన వినతి పత్రాన్ని పిఓ కుష్బూ గుప్త అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఉమ్మడి అదిలాబాద్ జిల్లాలోని గిరిజనులు సాగు చేసుకుంటున్న అటవీ భూములకు పట్టాలిచ్చి వారికి భద్రత కల్పించాలి. పట్టాదారులకు వర్తించే అన్ని రుణ సౌకర్యాలను వారికి కూడా వర్తింపచేయాలి. గత ప్రభుత్వం తెచ్చిన ధరణి పోర్టల్ ద్వారా రైతులు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించి వాస్తవ సాగుదారులను పట్టాలు ఇవ్వాలి. ఉట్నూరు జన్నారం ప్రాంతంలో ఇండ్లు లేని పేదలు నివసిస్తున్నారు. ఇండ్ల స్థలాలకు పట్టాలు ఇవ్వాలి. గ్రామీణ ప్రాంతాలలో అధ్వానంగా ఉన్న రహదారులను రోడ్లను తక్షణమే బాగు చేయాలి. అప్పుల బాధతో ఆత్మహత్యలు చేసుకున్న వారికి పరిహారం చెల్లించి కుటుంబాలను ఆదుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామీణ పేదల సంఘం అదిలాబాద్ జిల్లా అధ్యక్షులు సోయం జుగాదిరావు. నిర్మల్ జిల్లా అధ్యక్షులు చిన్నం రాజమౌళి. మంచిర్యాల జిల్లా అధ్యక్షులు ధారంగుల ఎల్లయ్య . ఉపాధ్యక్షులు వేముల నరసయ్య. కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా అధ్యక్షులు వాగ్మారే సంబాజీ. ఉపాధ్యక్షులు సిడం ధర్మం పటేల్. బోడ కిషన్. మల్లేష్. నవోదయ మహిళా విముక్తి సంఘం జిల్లా అధ్యక్షురాలు సంధ్య రాణి. మోరే గణేష్. ఓపిడిఆర్ ఉమ్మడి జిల్లా అధ్యక్షులు అంబాల మహేందర్. వేముల నర్సయ్య శంకర్ లు పేద ప్రజలు గిరిజన ఆదివాసులు పాల్గొన్నారు.



## నిరుపేదలకే ఇందిరమ్మ ఇళ్లలో మొదటి ప్రాధాన్యత ఇస్తాం: ఖానాపూర్ నియోజకవర్గ శాసనసభ్యులు వెడ్మ బొజ్జు పటేల్ :

ఖానాపూర్ నియోజకవర్గం జనసముద్రం న్యూస్ జనవరి 27 ఉట్నూర్ : నిరుపేదలకే మొదటగా ఇందిరమ్మ ఇండ్లు అందజేస్తామని ఖానాపూర్ ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్ స్పష్టం చేశారు.సోమవారం ఉట్నూర్ మండల కేంద్రంలోని ఎంఆర్ఓ కార్యాలయ ఆవరణలో ఇందిరమ్మ ఇళ్ళ నమూనా నిర్మాణానికి భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే అధికారులు, కాంగ్రెస్ నాయకులతో సమావేశమై పలు అంశాలపై చర్చించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ... శిథిలావస్థకు చేరిన ఇండ్లతో పాటు పెంకుటిల్లు,కట్టెలతో నిర్మించిన వారికీ మొదటగా ప్రాధాన్యత కల్పిస్తూ...ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేస్తామని తెలిపారు. అర్హులైన ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలు అందుతాయని, ప్రజలెవరు ఆందోళన చెందొద్దని పేర్కొన్నారు. ఇటీవల నిర్వహించిన సర్వే లిస్టులో అర్హులు లేని వారి పేర్లు నమోదై ఉంటే వాటిని తొలగించి నిరుపేద కుటుంబాలకు న్యాయం చేస్తామన్నారు.ఈ కార్యక్రమంలో అధికారులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు ఉన్నారు.

జనసముద్రం న్యూస్
ప్రతి అక్షరం జనం కోసం
మంగళవారం 28,జనవరి,2025

# ఎల్కతుర్తి ఎంపీడీఓ విజయ్ కుమార్ ఉత్తమ ఎంపీడీఓ పురస్కారం



జనసముద్రం న్యూస్ హన్మకొండ జనవరి27:
76 వ గణతంత్ర దినోత్సవాల్లో భాగంగా హన్మకొండ పరేడ్ గ్రౌండ్ లో జరిగిన గణతంత్ర దినోత్సవ వేడుకల్లో జిల్లా కలెక్టర్ ప్రావీణ్య చేతుల మీదుగా ఎల్కతుర్తి ఎంపీడీఓ విజయ్ కుమార్ ఉత్తమ ఎంపీడీఓ పురస్కారం అందుకున్నారు. వీరితో పాటు ఎల్కతుర్తి ఎంపీఓ జి. రవిబాబు ఉత్తమ ఎంపీఓ, దండేపల్లి గ్రామ పంచాయితీ సెక్రెటరీ అఖిల ఉత్తమ గ్రామ కార్యదర్శి అవార్డు అందుకున్నారు.
ఎల్కతుర్తి మండలానికి చెందిన అధికారులకు మూడు అవార్డులు రావడం సంతోషంగా ఉందని ఎల్కతుర్తి మండల కాంగ్రెస్ అధ్యక్షులు ఇంద్రసేనా రెడ్డి ఎంపీడీఓ విజయ్ కుమార్ అధికారులను అభినందించారు,
ఎల్కతుర్తి ఎంపీడీఓ కార్యాలయ సిబ్బంది, ఎల్కతుర్తి మండల కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు,మండల ప్రజలు,ఎంపీడీఓ ఎంపీఓ దండేపల్లి పంచాయతీ సెక్రటరీ కి శుభాకాంక్షలు తెలియజేశారు.

# సామాజిక మధ్యమాలలో వచ్చే వదంతులు నమ్మొద్దు

## పారదర్శకంగా సంక్షేమ పథకాలను అమలు చేస్తాం .. ఎమ్మెల్యే వేడ్మా బొజ్జు




ఖానాపూర్ నియోజకవర్గం
జనసముద్రం న్యూస్,జనవరి 27
ఉట్నూర్ పారదర్శకంగా 4 సంక్షేమ పథకాల అమలు జరుగుతుందని, ఎవ్వరికీ అన్యాయం జరగకుండా పటిష్ట చర్యలు తీసుకుంటామని ఖానాపూర్ నియోజకవర్గ శాసనసభ్యులువెడ్మబొజ్జు పటేల్ పేర్కొన్నారు. సోమవారం మండలంలోని దంతనపల్లి గ్రామంలో నిర్వహించిన గ్రామసభలో పాల్గొన్నారు.
ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా 4 సంక్షేమ పథకాలను అమలు చేసిందని, అర్హులైన వారికి 100శాతం పథకాలు పారదర్శకంగా అమలు అవుతాయని స్పష్టం చేశారు. నిరుపేదలకు మొదటిగా ఇందిరమ్మ ఇండ్లను ఇస్తామని తెలిపారు. రైతు ఆత్మీయ భరోసా పథకంలో ఉపాధి హామీ పనులలో 2023-24 సంవత్సరాల్లో కనీసం 20 రోజులు పని చేసి ఉండాలని, అలాంటి వారికే ఈ పథకం వర్తిస్తుందన్నారు.రేషన్ కార్డులు లేని వారికి కొత్త రేషన్ కార్డులు ఇస్తామన్నారు. పట్టా ఉండి సాగులో ఉన్న ప్రతి ఒక్క రైతుకు రైతు భరోసా పథకం అందుతోందని పేర్కొన్నారు.రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చారిత్రాత్మకమైన నిర్ణయం తీసుకున్నారని, ప్రతి పేదవాడికి 100శాతం సంక్షేమ పథకాల ఫలాలు అందుతాయని పేర్కొన్నారు. సామాజిక మాధ్యమాలలో వచ్చే వదంతులను నమ్మొద్దని అన్నారు.ఈ కార్యక్రమంలో అధికారులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు,గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# తిమ్మాపూర్ గ్రామంలో భారీ అగ్ని ప్రమాదం 6 లక్షల ఆస్తి నష్టం



జనసముద్రం న్యూస్ జన్నారం మండలం జనవరి 27
మంచిర్యాల జిల్లా జన్నారం మండలంలోని తిమ్మాపూర్ గ్రామంలో గోల్కొండ పోషమల్లు రేకుల ఇల్లు షాక్ సర్క్యూట్ వల్ల అకస్మాత్తుగా మంటలు చల రేగడంతో విషయం తెలుసుకున్న అగ్నిమాపక సిబ్బంది మంటలను ఆర్పేసిజన్నారం తాసిల్దార్ కు చరవాణి ద్వారా సమాచారం ఇవ్వగా జన్నారం తాసిల్దార్ రాజ మనోహర్ రెడ్డి ఆర్ఐ భానుచందర్ పంచాయతీ సెక్రెటరీ ఏం లావణ్య ఉటీ హుటూన తిమ్మాపూర్ గ్రామానికి చేరుకొని తాసిల్దార్ సంఘటన జరిగిన కారణాలను తెలుసుకున్నారు ఇంట్లో ఉన్న1 లక్ష రూపాయల నగదు రెండు తులాల బంగారం ఒరిజినల్ సర్టిఫికెట్స్ పాస్పోర్ట్ ఎలక్ట్రానిక్ వస్తువులతో పాటు ఐదు క్వింటల్ల బియ్యం బట్టలు కాలిపోయాయి సుమారుగా 6లక్షల రూపాయల ఆస్తి నష్టం జరిగి ఉంటుందని చెప్పారు అదేవిధంగా ప్రభుత్వం ద్వారా అందే తక్షణ సహాయం వారికి అందేలా చూస్తామని అంతేకాకుండా ప్రభుత్వము నుండి కూడా వచ్చే నష్టపరిహారం వారికి అందేలా పై అధికారుల దృష్టికి తీసుకెళ్లి వారికి న్యాయం చేకూరుస్తామని తహసిల్దార్ రాజ మనోహర్ రెడ్డి చెప్పారు

# దొడ్డి కొమురయ్య ఆశయాలను కొనసాగిద్దాం

## -విగ్రహం ఏర్పాటుకు భూమి పూజ



జనసముద్రం న్యూ కోహెడ
జనవరి 27: (కోహెడ ప్రసాదరావు)
కురుమ సంఘం సామాజిక దానికి చెందిన తెలంగాణ పోరాట యోధుడు దొడ్డి కొమురయ్య ఆశయాలను కొనసాగించాలని ఆ సామాజిక వర్గానికి చెందిన పలువురు నాయకులు అన్నారు. సిద్దిపేట జిల్లా కోహెడ మండల కేంద్రంలోని తీగలకుంటపల్లి, వింజ పల్లి వెళ్లే రహదారిలోని ముఖ్య కూడలి వద్ద దొడ్డి కొమురయ్య విగ్రహాన్ని నిర్మించేందుకు గాను సోమవారం భూమి పూజా కార్యక్రమాన్ని నిర్వహించారు. అతి చిన్న వయసులోనే ఆనాటి పెత్తందారుల భూస్వాముల కు వ్యతిరేకముగా పోరాడి అణగారిన వర్గాలకు అండగా నిలచిన పోరాట యోధుడు దొడ్డి కొమురయ్య అని వారు కొనియాడారు. దొడ్డి కొమురయ్య విగ్రహాన్ని నెలకొల్పడం ద్వారా ఆయన ఆశయాల సాధనకు తోడ్పడడంతో పాటు భావితరాలకు దొడ్డి కొమరయ్య స్ఫూర్తిగా నిలవాలన్నది తమ ధ్యేయంగా ఉందని వారు వివరించారు. అనంతరం కురుమసంఘంఆధ్వర్యంలోని క్యాలెండర్ ఆవిష్కరించారు.
కార్యక్రమంలో నాయకులు కర్ర శ్రీహరి, ఏఎంసీ చైర్మన్, మాజీ సర్పంచులు దొమ్మాట జగన్ రెడ్డి గొట్టాల లక్ష్మణ్ మేకల చంద్రశేఖర్ రెడ్డి మాజీ ఎంపీటీసీ కోనే శేఖర్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మంద ధర్మయ్య మండల బిజెపి అధ్యక్షులు ఖమ్మం వెంకటేశం కురువ సామాజిక సంఘానికి చెందిన యాద అశోక్, చుక్క అశోక్, అడ్వకేట్ పరంధాములు, పలువురు గ్రామస్తులు వివిధ గ్రామాలకు చెందిన మాజీ ప్రజా ప్రతినిధులు కురుమ సంఘానికి చెందిన కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# గాంధారి మండల కేంద్రంలో

## జాతీయ రోడ్డు భద్రత మాసోత్సవ కార్యక్రమం




జనసముద్రం న్యూస్ గాంధారి జనవరి 27
గాంధారి మండల కామారెడ్డి జిల్లా
ఎస్పీ సింధు శర్మ మరియు జిల్లా రవాణా శాఖ అధికారి శ్రీనివాస్ రెడ్డి ఆదేశాల మేరకు గాంధారి మండల కేంద్రంలో గాంధారి ఎస్సై ఆంజనేయులు మరియు అసిస్టెంట్ మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ బిక్షపతి ఆధ్వర్యంలో రోడ్డు భద్రత మాస ఉత్సవ కార్యక్రమాన్ని చేపట్టడం జరిగింది. ఇట్టి కార్యక్రమంలో ఎస్ఐ ఆంజనేయులు మాట్లాడుతూ ద్విచక్ర వాహనం పై వెళ్లేటప్పుడు హెల్మెట్ ధరించాలి, డ్రైవింగ్ చేసేటప్పుడు మొబైల్ ఫోన్ ఉపయోగించకూడదు, అలాగే మద్యం తాగి వాహనం నడపరాదు, ఫోర్ వీలర్స్ నడిపేటప్పుడు సీట్ బెల్ట్ ధరించాలని, అలాగే అత్యవసర వాహనాలకు దారి ఇవ్వాలని, ఎవరికైనా ఆక్సిడెంట్ అయిన వెంటనే అక్కడ ఉన్న వారు గాయపడిన వారిని హాస్పిటల్ కి పంపించి చికిత్స చేయించవలెనని పోలీసులకు లేదా 108కు సమాచారం ఇవ్వాలని, వేగం ను తగ్గించుకోవాలన, ఆటో లో ఎక్కువ మంది ప్యాసింజర్ లో నింపుకోకూడదని, రాత్రి వేళలో నిద్ర వచ్చినట్లయితే పార్కింగ్ ఏరియా లో వాహ్నాన్ని పెట్టి నిద్రించవలెనని, వర్షాకాలంలో రోడ్లు స్కిడ్ అయితే కావున జాగ్రత్తలు పాటించాలని సూచించనైనది. ఇట్టి కార్యక్రమంలో వాహన చోదకులు ఆటో డ్రైవర్లు ట్రాక్టర్ డ్రైవర్లు ఆటో ట్రాలీ డ్రైవర్లు గాంధారి పోలీసులు మరియు రవాణా శాఖ సిబ్బంది పాల్గొన్నారు

# ప్రకృతి అందాల సింగారం సింగరాయ జాతర

-లక్ష వరకు జనం వస్తారన్న అంచనా
-స్వయంభు నరసింహుని కి ప్రత్యేక పూజలు
-సెలయేరులో పుణ్యస్నానాలు
-అధికారుల పర్యవేక్షణలో జాతర ఏర్పాట్లు





జనసముద్రం న్యూస్, కోహెడ,
జనవరి 27: (కోహెడ ప్రసాదరావు)
చుట్టూ పచ్చటి చెట్లు, ఎత్తైన కొండలు, పక్షుల కిలకిల రావాలు ఆ పక్కనే గలగల పారుతున్న సెలయేరు చూడముచ్చటగా ప్రకృతి సౌందర్యాన్ని వణికిపుచ్చుకున్న అరణ్య ప్రదేశం ఆ ఒక్క రోజు జనారణ్యంగా మారే జాతర యే సింగరాయ జాతర. సిద్దిపేట జిల్లా కోహెడ మండల కేంద్రానికి ఐదు కిలోమీటర్ల దూరంలో ని కూరెల్ల గుండారెడ్డిపల్లి, తంగళ్ళపల్లి గ్రామాల సరిహద్దు ప్రాంతములోని ఎత్తైన గుట్టల్లో ఈ జాతర జరుగుతుంది. ప్రతి సంవత్సరము పుష్య బహుళ అమావాస్య ఉత్తరాదిన ప్రాచుర్యం పొందిన మౌని అమావాస్య పుణ్య దినంలో ఈ జాతర జరగడం విశేషం. కాలినడక ద్వారా రెండు కిలోమీటర్లు నడిచి ఆపై మరో రెండు కిలో మీటర్ల దూరంలో ఎత్తైన గుట్టల పైన రెండు పెద్ద రాతిబండల గుహలో ప్రతాపరుద్ర సింగరాయ దేవుడిగా కొలిచే స్వయంభు నరసింహ స్వామి విగ్రహం ఉంది. ఇరుకైన ఈ గుహలోని స్వామిని దర్శించేందుకుగాను భక్తులు మోకాళ్ళపై కూర్చొని వెళ్లాల్సి ఉంటుంది. జాతరకు పెరుగుతున్న రద్దీని దృష్టిలో పెట్టుకొని గత పది సంవత్సరముల నుండి రహదారి సౌకర్యం మెరుగుపరచడంతో గుట్టపై వరకు వాహనములు వెళ్లేందుకు అవకాశం ఉన్నాయి. ఈ గుట్టల మధ్యన మ్రోయ తుమ్మెద వాగు ప్రవహిస్తుంది. సహజముగా అన్ని నదులు పడమర నుండి తూర్పుకు ప్రవహిస్తుండగా, నర్మదా ,తపతి నదుల వలె ఇక్కడి మ్రోయ తుమ్మెద వాగు తూర్పు వైపు ప్రవహించడం ఇక్కడి విశేషము. ఇక్కడి గాజుల బండ వద్ద లోతైన ఈ సెలయేరులో భక్తులు పుణ్యస్నానాలు ఆచరిస్తారు. ఇందులో స్నానమాచరిస్తే దీర్ఘకాలిక చర్మవ్యాధులు నయమై ఆరోగ్యం సిద్ధిస్తుందన్నదని ఇక్కడి భక్తుల ప్రగాఢ విశ్వాసం. ఉదయం 6 గంటల నుండే భక్తులు రావడం ప్రారంభమై సాయంత్రం ఏడు గంటలకల్లా తిరిగి ఖాళీ అవుతుంది. తిరునాళ్లను మురిపించే విధంగా మిఠాయి దుకాణాలు పిండి వంటకాల దుకాణాలు మరోవైపు జాతర కోలాహలంలో జన సందోహంగా ఈ ప్రాంతం మారుతుంది. తమ వెంట తెచ్చుకున్న సామాగ్రితో పులగం వంటలతో వనభోజనాన్ని కావించడం ఇక్కడి మరో ప్రత్యేకత.ప్రత్యేక పూజలు నిర్వహించి, స్వామికి నామాలు, కోరమీసములు వెండి, బంగారు వాటితో చేయించి భక్తులు సమర్పిస్తుంటారు. భక్తుల రద్దీ అధికం కావడంతో సుమారు కిలోమీటర్ వరకు క్యూలైన్లు కొనసాగుతాయి. ఈ జాతర కు చుట్టుప్రక్కల గ్రామాలతో పాటు సిద్దిపేట, కరీంనగర్, వరంగల్, ఖమ్మం, నిజామాబాద్, కామారెడ్డి, హైదరాబాద్ తదితర జిల్లాల నుండే కాకుండా మహారాష్ట్రలోని పూనే, ముంబాయి, భీమండి వంటి ప్రాంతాల నుంచి జనం పెద్ద సంఖ్య తరలివస్తారు దరిదాపుగా లక్ష మంది జనం వరకు హాజరవుతారని అంచనా. ఆదిమానవుని అవశేషాలు ఈ ప్రాంతంలో ఉన్నాయన్న సమాచారంతో పురావస్తు శాఖ ఈ ప్రాంతంలో పర్యటించి పరిశోధన గావించినది. పలువురు చరిత్రకారులు సందర్శించి ఆదిమానవుని అవశేషాలు ఉన్నట్లుగా, చతుర్ముఖ బ్రహ్మ,కాల భైరవు డు, ఆంజనేయ స్వామి ప్రాచీన విగ్రహాలు నేటికేని భక్తుల పూజలు అందుకుంటున్నాయి. బౌద్ధుల కాలంలోని అవశేషాలతో పాటు గాజు పరిశ్రమ అవశేషాలు, రాకాసి గుళ్ళు వంటి ప్రాచీన ఆనవాళ్లు లభించాయి. చారిత్రిక ఆధారము ప్రకారం ఈ ప్రాంతంలో సింగరాయ అనే ఇంజనీర్ ప్రతాపరుద్రుని కాలములో ఈ ప్రదేశం లో పర్యటించి ఆనకట్ట నిర్మించాలన్న ఉద్దేశంతో వచ్చాడ ని తెలుస్తోంది. చిన్నచిన్న మాటు కాలువలను తవ్వించిన ఆనవాళ్లు కూడా ఉన్నాయి. తదనంతరం ఈయన ఈ ప్రాంతంలో మృతి చెందడంతో ఈ ప్రాంతంలో ఆయన జ్ఞాపకార్థము జాతర జరిగినట్లుగా కొందరు చెబుతున్నారు. అలాగే సింగరాయ అనే ముని ఈ ప్రాంతంలో తపమాచరించి ఇక్కడి స్వయంభు అయిన నరసింహ స్వామిని సేవించి మోక్షం పొందాడన్న పురాణం గాథలున్నాయి. ఈ నేపథ్యంలో ఇలా ప్రతి సంవత్సరము వైభవోపేతముగా జరుగుతున్న ఈ జాతర ప్రస్తుతం జన సందోహంతో మరింత ప్రాచుర్యంలోకి వచ్చింది.కూరెళ్ళ, తంగళ్ళపల్లి గ్రామాల సరిహద్దు లోని గుట్టల ప్రదేశమం లో ఈ జాతర ఉండడం, ఈ ప్రదేశము సరిహద్దు వివాదం లో చిక్కుకోవడంతో గత ఐదేళ్ల నుండి జాతర నిర్వహణ సమస్యగా మారింది. ఈ రెండు గ్రామాల పంచాయతీ పెద్ద లు తమ ఆధ్వర్యంలోనే జాతర నడవాలని భీష్మించుకోవడంతో వివాదం మరింత ముదిరిపోయింది.ఇరు గ్రామాలకు చెందిన ప్రజాప్రతినిధులతో గ్రామ పెద్దలతో అధికారులు సమావేశంలో నిర్వహించడం, అది ఒక కొలిక్కి రాకపోవడంతో రెవెన్యూ, పోలీస్ అధికారుల ఆధ్వర్యంలో జాతర గత నాలుగేళ్ల నుండి ఇలాగే కొనసాగుతున్నది. ఈ సంవత్సరం సహితం ఆర్డీవో రామ్మూర్తి, ఏసీబీ సతీష్ లు గ్రామ పెద్దలతో, అధికారులతో సమావేశం నిర్వహించి ,తహసిల్దార్ సురేఖ ఆధ్వర్యంలో జాతర కొనసాగుతుందని సీఐ,ఎస్ఐలు బందోబస్తు నిర్వహించాలని ఆదేశించారు. ఈ మేరకు జాతర ఏర్పాట్లు పూర్తయినట్లు అధికారులు వెల్లడించారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా చర్యలు తీసుకుంటున్నట్లు తహసిల్దార్ సురేఖ, ఎస్సై లు అభిలాష్ తెలిపారు.

# అమనగల్ అభివృద్ధి అంటే బిజెపి ఆచారి

## బిజెపి రాష్ట్ర నాయకులు కండె హరిప్రసాద్



జనసముద్రం న్యూస్, జనవరి 27:
సోమవారం ఆమనగల్లు మున్సిపాలిటిలో భవాని గార్డెన్ ఆమనగల్లు మాజీ జడ్పీటిసి కండె హరిప్రసాద్ మాట్లాడుతూ నిన్న మాట్లాడిన కాంగ్రెస్ నాయకులకు కౌంటర్ ఇస్తూ మీ మీ స్థాయిలను బట్టి మాట్లాడితే బాగుండని హితువు పలకడం జరిగింది.
మా నాయకుడు ఒకే ఒక పార్టీ ఒకే సిద్ధాంతాన్ని నమ్ముతూగత40 సంవత్సరాలుగా పార్టీ మారకుండా నిరంతరంభారతీయజనతాపార్టీలోకొనసాగుతుండడంఆషామాసికాదుమీరుబిజెపి,టిడిపి,టిఆర్ఎస్,కాంగ్రెస్ పార్టీలు మారుతూ ఏ పార్టీ అధికారంలో ఉంటే ఆ పార్టీలో కొనసాగుడ్డ మీ నైతిక నైజాం మీ పార్టీ నాయకులది మా పార్టీ నాయకులది ఒకే పార్టీ ఒకే సిద్ధాంతం కానీ మీరు విమర్శించే ముందు మీ స్థాయి ఏంటో మీరు తెలుసుకొని మాట్లాడితే మంచిది అని మీరు మాట్లాడటం.విమర్శించే ముందు నాయకులు తమ ఆత్మ విమర్శన చేసుకుని మాట్లాడితే మంచిది. తమ తమ స్థాయిలను బట్టి మాట్లాడితే బాగుంటుంది కానీ స్థాయిని మించి మాటలు మాట్లాడితే ఊరుకునే ప్రసక్తే లేదు. మీరు మాట్లాడినట్టు మేము మాట్లాడితే మీకు మాకు తేడా లేదు మా బిజెపి కార్యకర్తలు తలుచుకుంటే మీ ఎమ్మెల్యేనుకాంగ్రెస్‌పార్టీ కార్యకర్తలు గ్రామ గ్రామాన అడ్డుకొని తిరుతాము
మాజీ జాతీయ బీసీ కమిషన్ సభ్యులు తల్లోజు ఆచారి. విమర్శించే స్థాయి మీది కాదు.
పూటకో ఒక పార్టీ, పూటకో జెండా, పూటకో రంగు మారే ఊసరవెల్లి నాయకులు మీరు కాదా!
కాంగ్రెస్ పార్టీకి లీడర్ లేక టిఆర్ఎస్ పార్టీ నుండి కొనుగోలు చేసి, ఇప్పుడూ ఎమ్మెల్యే కావడం కాదు, ఒకే పార్టీ ఒకే సిద్ధాంతాన్ని నమ్మిన వ్యక్తి ఆచారి.
మీ ఎమ్మెల్యే మీ కార్యకర్తలు సిద్ధాంతాలు విలువలు తెలియని నాయకులు కాంగ్రెస్ పార్టీ నాయకులు కాదా! మీరు చేసే స్వార్థ రాజకీయాలు ప్రజలకు తెలుసులే.మీనీతి వాక్యాలు వినే రోజులు పోయాయి.
ఆచారి. గురించి మీరు మాట్లాడారు కదా! జాతీయ బీసీ కమిషన్ మెంబర్ ఉన్నప్పుడు ఎన్ని నిధులు తెచ్చారోమీకుమేముబహిరంగంగాసవాలువిసురుతున్నాము.
జాతీయ బీసీ కమిషన్ సభ్యులుగా ఉన్నప్పుడు కల్వకుర్తి నియోజక వర్గం మొత్తంలో దాదాపు 35 వేల గ్యాస్ సిలిండర్లు ఇప్పించిన ఘనత మా నాయకుడిది.
గౌడ సోదరులకు లైసెన్సులు ఇప్పించిన ఘనత మా నాయకుడిది.
ప్రజల కోసం అనేక ఉద్యమాలు చేసిన ఉద్యమ వీరుడు మా నాయకుడు.
కమిషన్ నెంబర్ ఉన్నప్పుడు కందుకూరు నుండి దిండి వరకు సెంట్రల్ లైటింగ్ తెచ్చిన ఘనత ఆచారి కి దక్కింది.
ఆమనగల్ నుండి తలకొండపల్లి వరకు 38 కోట్ల నిధులు రోడ్డు నిర్మాణం కొరకు తెచ్చిన ఘనత ఆచారికే దక్కింది.
జల్ నల్ పథకం కింద కేంద్ర ప్రభుత్వం నుండి 34 కోట్లు నిధులు తేవడం జరిగింది.
అవే కాకుండా, అనేక సమస్యలను పరిష్కరించి,వంద నిధులు తెచ్చినట్టు మేము నిరూపిస్తాం.
మీకు దమ్ము ధైర్యం ఉంటే ఏ చౌరస్తాకు వస్తారో రండి బహిరంగంగా. చర్చించుకుందాం దమ్ముంటే చర్చకు మేము సవాల్ విసురుతున్నాం.
స్వీకరించే దమ్ము మీకుందా ఉంటే టైము డేటు చెప్పండి మేము రెడీ.
ఎవరు దిక్కుమాలిన నాయకులో ప్రజలే తెలుసుకుంటారు.
ఏ దిక్కు దొరకక అన్ని దిక్కులు తిరిగే మీరా దిక్కుమాలిన నాయకులు అనేది?
కల్వకుర్తి నియోజక వర్గంలో గెలుపు ఓటములు సహజం. ప్రజా తీర్పును శిరస్సు వంచి స్వీకరిస్తం.
మా నాయకుడు 6సార్లు ఓడిన ప్రజల గుండెల్లో కలకాలం నిలిచిపోతారు. ప్రతి సారి ఓటింగ్ పెరిగిందే తప్పా తగ్గలేదు. మీ లాగ జంపింగ్ కప్పలు కాదు.
మీకు లాగ మీ సొంత స్వార్థ ప్రయోజనాల కోసం పార్టీలు మారలేదు.
మీకు అవగాహన లేకుండా మాట్లాడడం మీ విజ్ఞతకే వదిలేస్తున్నాం.
ఈకార్యక్రమంలో పాల్గొన్న నాయకులు ఆమనగల్లు మున్సిపాలిటి అధ్యక్షుడు విక్రమ్ రెడ్డి, ఆమనగల్లు బీజేపీ పార్టీ అధ్యక్షుడు కెకె శ్రీను,అమనగల్లు మండలం బీజెవైయమ్ అధ్యక్షుడు శ్రీనివాస్,ఫీలీం సెన్సార్ బోర్డు నెంబర్ రాంరెడ్డి, ఆమనగల్లు మున్సిపాలిటీ చైర్మన్ రాంపాల్ నాయక్, వైస్ చైర్మన్ దుర్గయ్య, కౌన్సిలర్స్ కృష్ణ యాదవ్, విజయ్ కృష్ణ, శ్రీశైలం యాదవ్,గోరటి నరసింహ,శ్రీకాంత్ సింగ్, లక్ష్మణ్, సింగం శ్రీను, మేడిశెట్టి శ్రీధర్,పాషా, వద్దే రాజు జెనిగల గిరి, పత్య నాయక్, రవిరాథోడ్, పరేష్ యాదవ్, అశోక్ యాదవ్, శ్రీకాంత్ సింగ్, దశరథం, అనంద్,బాలు, రాజేందర్, జై,పాలాది శ్రీనుశ్రీనివాస్, యం శ్రీశేలం, రాఘవేందర్,కోప్పు వెంకటయ్య,నరసింహ యాదవ్, పర్వతలు యాదవ్, నరేష్ బీజేపీ నాయకులు కార్యకర్తలు, అభినందనలు తథిరులు పాల్గొన్నడం జరిగింది.

# ఒ పి ఎస్ పునరుద్దించాలని కోరుతూ ఉట్నూరు ఎం ఆర్ ఒకి వినతి



ఖానాపూర్ నియోజకవర్గం జన సముద్రం న్యూస్ జనవరి 27
ఖానాపూర్ నియోజకవర్గం లోని ఉట్నూర్ ఎమ్మార్వోకు పిఆర్టియు రాష్ట్ర మండల అధికారులు వినతి పత్రాన్ని అందజేశారు. (కంట్రీబ్యూటరీ పెన్షన్ స్కీం) కు బదులుగా కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన యునైటెడ్ పెన్షన్ స్కీమ్ మీ వ్యతిరేకిస్తూ టి ఆర్ టి యు జిల్లా శాఖ ఇచ్చిన పిలుపుమేరకు పిఆర్టియు ఉట్నూర్ శాఖ సోమవారం రోజున భోజన విరామ సమయంలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం యుపిఎస్ లో చేర్చవద్దని ప్రభుత్వం మేనిఫెస్టోలో చెప్పిన విధంగా ఓల్డ్ పెన్షన్ స్కీం పునరుద్ధరించాలని కోరుతూ మండల తాసిల్దార్ కు వినతి పత్రం ఇవ్వడం జరిగింది ఈ కార్యక్రమంలో టిఆర్టియు రాష్ట్ర అసోసియేషన్ అధ్యక్షులు అజయ్ పవర్ రాష్ట్ర ఉపాధ్యక్షులు జాదవ్ నీరు నాయక్ ఉట్నూర్ మండల ప్రధాన కార్యదర్శి ఆడే జమిందార్ ఉపాధ్యాయ మిత్రులు పరమేశ్వర్ చౌహాన్ పాల్గొన్నారు.

## వరంగల్ ఎంజీఎం హాస్పిటల్లో బెస్ట్ ఫ్యాకల్టీ అవార్డు గ్రహీతగా ఎంపికైన డాక్టర్ విజయ భార్గవ్ సన్మానించిన ఈరపాక నర్సింహులి



జనసముద్రం న్యూస్ జిల్లా ప్రతినిధి

వరంగల్లోని మహాత్మా గాంధీ హాస్పిటల్ లో విధులు నిర్వర్తిస్తున్న డాక్టర్ విజయ భార్గవ్ గారికి బెస్ట్ ఫ్యాకల్టీ అవార్డు రావడంతో భువనగిరి పట్టణంలో డాక్టర్ గారికి ఘనంగా శాలువాలతో పూలమాలతో సన్మానించడం జరిగింది

ఇట్టి సందర్భంగా ఈరపాక నరసింహ మాట్లాడుతూ పేద ప్రజలకు అందుబాటులో ఉంటూ ధనార్జనే ధ్యేయంగా పనిచేస్తున్న ఈ సమాజంలో విజయ భార్గవ్ సార్ లాంటి డాక్టర్ ఉండడం భువనగిరి పట్టణ ప్రజల అదృష్టమని విజయ భార్గవ్ సార్ గారు పేద ప్రజలకు అందుబాటులో ఉంటూ అనేకమంది ప్రాణాలను కాపాడినటువంటి గొప్ప డాక్టర్ అని అతి తక్కువ ఫీజులతో అతి తక్కువ మందులతో ప్రాణాపాయ స్థితిలో ఉన్నటువంటి రోగులను కాపాడుతూ సేవలందిస్తున్న ఘనత ఆయన గారికి దక్కుతుందని ఇలాంటి డాక్టర్కు ఆ భగవంతుడు ఆయురారోగ్యాలు అష్టైశ్వర్యాలు కల్పించాలని పేద ప్రజలకు అందుబాటులో ఉండే విధంగా మంచి శక్తిని ప్రసాదించాలని ఆ యాదగిరి లక్ష్మీనరసింహస్వామిని కోరుకుంటున్నామని అన్నారు

ఇట్టి కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు చల్లగురుగుల రఘుబాబు గ్యాస్ చిన్న దాకూరి ప్రకాష్ కాలియా నాగరాజ్ అందే నరేష్ యువజన కాంగ్రెస్ నాయకులు బట్టు సందీప్ ఎండి మసూద్ అలీమ్ కాలియా కిషోర్ తదితరులు పాల్గొన్నారు.

## మృతుల కుటుంబసభ్యులకు ఆర్థికసాయం అందజేసిన ఎమ్మెల్యే మందుల సామేలు





తెలంగాణ ఇంచార్జ్ (జనవరి.27) జనసముద్రం న్యూస్ :

సూర్యాపేట జిల్లా నాగారం మండల పరిధిలోని వర్ధమానుకోట గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు బుర్ర వెంకటయ్య,వడ్డే మల్లయ్య,కొండగడుపుల ఎల్లయ్య లు మృతి చెందగా వారి చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులర్పించి,వారి కుటుంబ సభ్యులను పరామర్శించిన తుంగతుర్తి ఎమ్మెల్యే మందుల సామేలు.వారి కుటుంబానికి అండగా ఉంటామని హామీ ఇచ్చి ఒక్క కుటుంబానికి రూ.5000/-ఐదు వేల రూపాయల చొప్పున ఆర్థిక సాయం అందించడం జరిగింది.

## కాకతీయ మెడికల్ కాలేజ్ బెస్ట్ ఫ్యాకల్టీ అవార్డ్ అందుకున్న డాక్టర్ విజయ్ భార్గవ్...



జనసముద్రం న్యూస్ జిల్లా ప్రతినిధి

యాదాద్రి భువనగిరి జిల్లా కేంద్రంలోని మానస హాస్పిటల్ స్థాపించిన డాక్టర్ విజయ భార్గవ్. అన్ని వర్గాలకు అందుబాటులో సేవల అందించడం కొరకు అనునిత్యం ప్రజలకు అందుబాటులో సేవలందిస్తున్న వైద్య నిపుణులలో ఎన్నో జీవితాలకు ప్రాణాలు కాపాడిన నిత్యం ఎన్నో పేద కుటుంబాలకు వైద్యం సేవలు అందించారు. ప్రజలకు అందుబాటులో ఉండే వైద్య నిపుణులు డాక్టర్ విజయ భార్గవ్ యాదాద్రి భువనగిరి జిల్లా అధ్యక్షులుగా ఈ ప్రాంత ప్రజలకు ఎన్నో సేవలు అందించారు వారి సేవలను గుర్తించి వరంగల్ కాకతీయ మెడికల్ కాలేజ్ ప్రిన్సిపాల్ డాక్టర్ రామ్ కుమార్ రెడ్డి చేతుల మీదుగా బెస్ట్ ఫ్యాకల్టీ అవార్డు డాక్టర్ విజయ్ భార్గవ్ అందుకున్నారు. బోనగిరి ముద్దుబిడ్డ పేద ప్రజలకు కనిపించని దైవం ప్రముఖ వైద్యులు డాక్టర్ విజయ భార్గవ్ కల్వరి అభినందనలు తెలిపారు.

## రీసర్వే చేయాలి పారదర్శకంగా లబ్ధిదారులను ఎంపిక చేయాలి

- అర్హులైన లబ్ధిదారులకు న్యాయం చేయాలని ఎంపీడీవో కు కేర్చుపల్లి మాజీ సర్పంచి మద్దెల మంజుల నాగరాజు వినతి..
- మాజీ సర్పంచ్ మద్దెల మంజుల నాగరాజ్



జనసముద్రం న్యూస్ జిల్లా స్టాఫ్ ఇంచార్జ్
యాదాద్రి భువనగిరి జిల్లా - జనవరి 27

వలిగొండ మండలంలో ని ప్రజా పాలన సంక్షేమ పథకాలలో నాలుగు సంక్షేమ పథకాలకు అర్హులైన లబ్ధిదారులను గుర్తించి న్యాయం చేయాలని కెర్చిపల్లీ మాజీ సర్పంచ్ మద్దెల మంజుల నాగరాజు ఆధ్వర్యంలో ఎంపీడీవో జితేందర్ రెడ్డికి సోమవారం వినతిపత్రం అందజేశారు ఈ సందర్భంగా మాజీ సర్పంచ్ మంజుల నాగరాజు మాట్లాడుతూ రేషన్ కార్డులు,రైతు ఆత్మీయ భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా ,ఇందిరమ్మ ఇండ్లు, ఈ సంక్షేమ పథకాల ఇంటింటి సర్వే తప్పుల తడకగా ఉందని రీ సర్వే చేసి నిజమైన లబ్ధిదారులను గుర్తించి అర్హులైన ప్రతి ఒక్కరికి న్యాయం చేయాలని కోరారు ఈ కార్యక్రమంలో గ్రామ నాయకులు జంగయ్య, కళ్లెం అశోక్ రెడ్డి, నరసింహ చారి, కంచి అంజయ్య, కోన అశోక్, కళ్లెం శ్రీకాంత్ రెడ్డి, గుండు రాజారెడ్డి, దొడ్డారపు సురేష్, బండారి లక్ష్మయ్య, కొండయ్య, కంచి నరసింహ, కంచి రమేష్, మహిళా నాయకులు ప్రేమలత, పర్వతమ్మ, ధనమ్మ, కంచి సుశీల, కంచి భాగ్య, చంద్రకళ, భూలక్ష్మి, అలివేల, కలుకూరి బాలమ్మ, సుమలత ఇతర గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు, బాధితుల తరపున పోరాడుతున్నందుకు మాజీ సర్పంచ్ మంజుల నాగరాజుకు గ్రామ ప్రజ ధన్యవాదాలు తెలిపారు.

## శిథిల అవస్థలో ఉన్న మహాలక్ష్మి ధర్మశాలను పునర్నిర్మాణం చేయండి జిల్లా కలెక్టర్ హనుమంతరావుకు వినతిపత్రం..



జనసముద్రం న్యూస్ జిల్లా ప్రతినిధి:

భువనగిరి పట్టణంలో నడి బొడ్డు లో అత్యంత విలువైన ప్రాంతంలో మంచి కమర్షియల్ భూమి కలిగి ఉన్న మహాలక్ష్మి ధర్మశాల..కొన్ని సంవత్సరాల క్రితం నిర్మించినది శిథిల అవస్థలో ఉన్నందున ప్రభుత్వం తరపున కానీ యాదగిరి గుట్ట దేవాలయం తరపున గాని నిధులు మంజూరు చేయించి అధునాతన సౌకర్యాలతో నిర్మించాలని సనాతన హిందు దేవాలయాల పరిరక్షణ సమితి జిల్లా అధ్యక్షులు దేవరకొండ నర్సింహ చారి ఆధ్వర్యంలో జిల్లా కలెక్టర్ హనుమంతు రావు గారికి వినతి పత్రం సమర్పించాం

సోమవారం గ్రీవెన్స్ డే సందర్భంగా ఇట్టి వినతిపత్రం సమర్పించినవారిలో గౌరవ సలహాదారులు పిట్టల బాలరాజు పాచ్లోడియా సురేష్ చంద్ కానుగంటి ప్రేమ్ కుమార్ తాడూరి రాజు మేడిచలం నరేష్ మాజీ ఆలయ కమిటీ చైర్మన్ కాలేరు లక్ష్మణ్ దక్షిణేశ్వర దేవాలయ చైర్మన్ రత్నపురం శ్రీశైలం దర్గాయి జహంగీర్ శేషి లు పాల్గొన్నారు .

## హుజురాబాద్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి పరామర్శ



(జనసముద్రం న్యూస్ కరీంనగర్ ప్రతినిధి// జనవరి 27 హుజురాబాద్)

ఆదివారం నెక్లెస్ రోడ్ పీపుల్స్ ప్లాజాలో కేంద్రమంత్రి కిషన్ రెడ్డి ఆధ్వర్యంలో జరిగిన భారతమాత మహా హారతి ప్రోగ్రాంలో టపాసులు పేలిన సమయంలో ప్రమాదవశాత్తు అగ్గి మెరుపులు హుస్సేన్ సాగర్ లో ఉన్న రెండు బోట్లకు అంటుకొని మంటల్లో చిక్కుకున్నాయి. ఈ ఘటనలో హుజురాబాద్ నియోజకవర్గం వల్బాపూర్ గ్రామానికి చెందిన ప్రణీత్ మరియు సునీల్ గాయపడ్డారు.

సికింద్రాబాద్ యశోద హాస్పిటల్లో చికిత్స పొందుతున్న వారిని హుజురాబాద్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి పరామర్శించి, వారికి ధైర్యం చెప్పారు. ఈ ప్రమాదంలో గాయపడిన వారి కుటుంబాలకు తన పూర్తి సహకారం అందిస్తానని, ఎల్లప్పుడూ వారి కోసం నిలుస్తానని హామీ ఇచ్చారు.

గాయపడిన వారు త్వరగా కోలుకోవాలని ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి ఆకాంక్షించారు.

## మంత్రి సీతక్క చొరవ తో దుప్పట్లు పంపిణీ చేసిన గంగారం ఎస్ఐ రవికుమార్



మహబూబాబాద్ జిల్లా
జనసముద్రం న్యూస్
రిపోర్టర్ గంగారం జనవరి 27

గంగారం మండల కేంద్రము లో వివిధ గ్రామాలలో దాదాపు 600 దుప్పట్లను తెలంగాణ రాష్ట్ర పంచాయతీ రాజ్.స్త్రీ శిశు సంక్షేమ శాఖ మంత్రి డాక్టర్ సీతక్క చొరవతో ప్రజలకు చలికాలం ఇబ్బంది ఎదుర్కొంటారని గ్రామాలలో వృద్దులకు ఎస్ఐ రవికుమార్ ఆధ్యర్యంలో ఈ రోజు దుప్పట్లు పంపిణీ చేశారు ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు జాడి వెంకటేశ్వర్లు ప్రధాన కార్యదర్శి రథరపు కొమురయ్య మహిళా అధ్యక్షురాలు ఈసం నరసక్క సోషల్ మీడియా కో ఆర్డినేటర్ గుండగాణి శ్రీధర్ .బాలు నాయక్ గిరగాణి ప్రవీణ్.జున్ను అశోక్ అక్కపెల్లి సాంబయ్య రాహుల్ ఎంద్రోలేర్ జనగాం రామస్వామి రామారావు.సేవాళాల్ .పోలీసు సిబ్బంది పాల్గొన్నారు

## మందకృష్ణ మాదిగ ను కలసి శుభాకాంక్షలు తెలిపిన ఎమ్మార్పీఎస్ మండల నేతలు



యాదాద్రి భువనగిరి జిల్లా (జనవరి.27)
జనసముద్రం న్యూస్ భూదాన్ పోచంపల్లి:-

ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడైన మందకృష్ణ మాదిగ కు పద్మశ్రీ అవార్డు రావడం పట్ల భూధాన్ పోచంపల్లి మండల ఎమ్మార్పీఎస్ నేతలు సోమవారం రోజున ఆయన నివాసగృహానికి వెళ్లి శాలువాతో సత్కరించి,పుష్ప గుచ్చం అందజేసి,శుభాకాంక్షలు తెలియజేశారు.

ఈ కార్యక్రమంలోఎమ్మార్పీఎస్ నేతలు యాకరి నర్సింగరావుదంపతులు,ఏం నరసింహ,బిక్షపతి, జలాల్పూర్ మాజీ సర్పంచ్ తదితరులు పాల్గొన్నారు.

## దేశ రాజధాని ఢిల్లీలో జరిగిన గణతంత్ర వేడుకలలో పాల్గొన్న చేనేత జంటలు





యాదాద్రి భువనగిరి జిల్లా (జనవరి.27)
జనసముద్రం న్యూస్ భూదాన్ పోచం పల్లి:

దేశ రాజధాని న్యూఢిల్లీలో జరిగిన గణతంత్ర వేడుకలలో యాదాద్రి భువనగిరి జిల్లా భూదాన్ పోచంపల్లికి చెందిన ఇరు చేనేత జంటలు పాల్గొనడం జరిగింది.భూదాన్ పోచంపల్లి చేనేత ఉత్పత్తిదారులసంఘం మాజీ అధ్యక్షుడు,పద్మశాలి రాష్ట్ర నేత,జాతీయ అవార్డు గ్రహీత తడక రమేష్ దంపతులు,స్థానిక శ్రీరంజన్ సిల్క్ యూనిట్కు చెందిన ఏన్నం శివకుమార్ దంపతులు పాల్గొనడం జరిగింది.ఈ మేరకు కేంద్ర టెక్స్టైల్ శాఖ మంత్రి గిరిరాజ్ సింగ్ తో,అధికారులతో కలిసి చేనేత సమస్యలను వివరించారు.

## లారీ ఢీకొనడంతో ద్విచక్ర వాహనదారుడు మృతి





జనసముద్రం న్యూస్ హన్మకొండ జనవరి 27:

హనుమకొండ జిల్లా ఎల్కతుర్తి మండలం కోతుల నడుమ గ్రామ బ్రిడ్జిమీద(నేషనల్ హైవే 563) హనుమకొండ వైపు నుండి లోడుతో వస్తున్నటువంటి TS 24TA3645 లారీ హుజురాబాద్ వైపు నుండి వస్తున్నటువంటి ద్విచక్ర వాహనంనెంబర్AP 28DM5764(ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రిజిస్ట్రేషన్‌నెంబర్)నుఢీకొనడంతోద్విచక్ర వాహనదారుడు అక్కడికక్కడే మృతిచెందినాడు పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం మండలంలోని సురారం గ్రామానికి చెందిన బచ్చు రాజేశ్వరరావు తండ్రి పేరు పుల్లారావు వయస్సు సుమారు 50సం"ఉన్నట్టుగా గుర్తించారు. జరిగిన ఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ ఏ ప్రవీణ్ కుమార్ తెలిపారు..



## రేండ్లగూడ గ్రామ సర్పంచిగా బీసీ రిజర్వేషన్ వస్తే పోటీ చేయడానికి సిద్ధంగా ఉన్న అంటున్న గోనె సతీష్

జనసముద్రం న్యూస్ జన్నారం మండలం జనవరి 27

సోమవారం రోజున మంచిర్యాల జిల్లా జన్నారం మండలంలోని రేండ్లగూడ గ్రామానికి చెందిన గోనే సతీష్ రేండ్లగూడ గ్రామ సర్పంచిగా బీసీ రిజర్వేషన్ వస్తే ప్రజలు ఆదరిస్తే రేండ్లగూడ ప్రజలకు సర్పంచ్ గా అయి గ్రామాన్ని అభివృద్ధి గా తీర్చిదిద్దుతానని అంతేకాకుండా ప్రజలకు ఎల్లవేళల అందుబాటులో ఉండి వారి కష్టాలలో తోడై ఉంటానని గోనె సతీష్ ఒక ప్రకటనలో తెలిపారు

## బెస్ట్ ఎంప్లాయ్ గా జాడి కృష్ణ కు అవార్డు.ప్రశంసా పత్రం



జనసముద్రం న్యూస్ రిపోర్టర్ గంగారం జనవరి 26:

గంగారం మండలం కోమాట్లగూడెం గ్రామానికి చెందిన జాడి కృష్ణ నిరు పేద కుటుంబానికి చెందిన వ్యక్తి గత 30 సం.రాల నుండి గిరిజన సహకార సంస్థ లలో అటెండర్ గా కోమట్లాగూడెం.నర్సంపేట.మరియు ఇంక వివిధ ప్రాంతాలలో విధులు నిర్వర్తిస్తు పని చేసిన ప్రతి చోటా విధి నిర్వహణలో మంచి ఉద్యోగిగా పేరు తెచ్చుకున్నాడు.ప్రస్తుతం మహాదేవాపూర్ లో అటెండర్ గా విధులు నిర్వర్తిస్తున్న జాడి కృష్ణ బెస్ట్ ఎంప్లాయ్ గా అప్రిప్రియషన్ అవార్డు మరియు ప్రశంసా పత్రాన్ని ఈ 76 వ గణ తంత్ర దినోత్సవ సందర్భంగా ఏటూరు నగరం ఐటీడిఎ పి. ఒ చేతుల మీదుగా బెస్ట్ ఎంప్లాయ్ ప్రశంసా పత్రాన్ని అందుకున్నారు.బెస్ట్ ఎంప్లాయ్ గా జాడి కృష్ణ కు అవార్డు మరియు ప్రశంసా పత్రము రావడంతో గంగారం మండల ప్రజలు కుటుంబ సభ్యులు ఎమ్మార్ పీయస్ మండల అధ్యక్షులు మెంతినీ సురేష్ మరియు మండల కమిటీ.గంగారం ఐక్య ఉద్యోగ సంఘం నాయకులు కృష్ణ ను అభినందించారు

## కస్తూర్బా బాలికల వసతి గృహం తనిఖీ చేసిన మండల అధికారులు



బోనకల్, మధిర నియోజకవర్గం, ఖమ్మం జిల్లా, జనసముద్రం న్యూస్, సోమవారం జనవరి 27:- మండల కేంద్రంలో గల కెవిజిబి పాఠశాలను సోమవారం మధ్యాహ్నం మండల అధికారులు తహసిల్దార్ అన్నిశెట్టి పున్నం చందర్, ఎంపీడీవో రూరావత్ రమాదేవి, ఎంఈఓ దామాల పుల్లయ్య, గిరిదావర్ గుగులోతు లక్ష్మణ్, తనిఖీ చేశారు, పాఠశాలలో గల వంటగది, సామాన్లు భద్రపరుచు గది, మధ్యాహ్న భోజనానీ, పరిశీలించి విద్యార్థులకు నాణ్యమైన భోజనం, నాణ్యమైన విద్య అందించాలని వారు సూచించారు. విద్యార్థులు కష్టపడి చదివి ఉన్నత శిఖరాలకు చేరాలని, తల్లిదండ్రులకు గ్రామానికి మంచి పేరు ప్రఖ్యాతలు తేవాలని, విద్యార్థుల కోసం ప్రభుత్వం అన్ని సౌకర్యాలు కల్పిస్తుందని దానిని విద్యార్థులు సద్వినియోగం చేసుకొని ఉన్నత శిఖరాలు అవరోధించాలని వారు ఆకాంక్షించారు.

H.O. Mobile : 9494184136
JANASAMUDRAM NEWS
Telugu Daily
RNI APTEL : 16151
జనసముద్రం న్యూస్
ప్రతి అక్షరం జనం కోసం
Published by Rajeshwari Publications
www.janasamudram.com fb/janasamudram 9494184136

Published by Rajeshwari Publications,D.No.4-3-99-1,Anantapur 515001 Rege: R.N.I.No APTEL/2021/16151 for Queries Contact us @ 94941 84136, janasamudram2021@gmail.com. Follow us on www.janasamudram.com,fb/janasamudram

జనసముద్రం న్యూస్
ప్రతి అక్షరం జనం కోసం
మంగళవారం 28,జనవరి,2025

# అనూష్ నెయ్యిలో ఎటువంటి హానికర పదార్థాలు లేవు..




**- ఫుడ్ సేఫ్టీ అధికారుల క్లీన్ చీట్-**

**- ఫుడ్ సేఫ్టీ నిబంధనలకు లోబడే నెయ్యి తయారీ !**

(జనసముద్రం న్యూస్
కరీంనగర్ ప్రతినిధి //జనవరి 27 హుజురాబాద్)

హుజురాబాద్: హుజురాబాద్ పట్టణంలో తయారయ్యే అనూష్ నెయ్యిలో కల్తీలేదని తెలంగాణ ఫుడ్ సేఫ్టీ అధికారులు తేల్చి చెప్పారు. హుజురాబాద్ లో తయారయ్యే అనూష్ నెయ్యి కేంద్రాన్ని ఫుడ్ సేఫ్టీ అధికారులు ఇటీవల తనిఖీ చేసి శాంపిల్స్ తీసుకొని ల్యాబ్ కు పంపించారని నిర్వాహకుడు సోమవారం తెలిపారు. అన్ని పరీక్షల అనంతరం నెయ్యిలో ఎటువంటి హానికర పదార్థాలు లేవని, హానికర ఫుడ్ కలర్ వినియోగించలేదని, ఫుడ్ సేఫ్టీ నిబంధనలకు లోబడే నెయ్యి తయారీ జరుగుతున్నట్టు అధికారులు ధ్రువీకరించారు. ఈ సందర్భంగా అనూష్ నెయ్యి యజమాని నాగేశ్వర్ రావు విలేకరులతో మాట్లాడుతూ.. గత ముప్పై సంవత్సరాలుగా వినియోగదారులకు నాణ్యమైన నెయ్యి అందిస్తున్నట్లు తెలిపారు. ప్రభుత్వ నిబంధనలకు లోబడి నిజాయితీగా నెయ్యి తయారు చేస్తూ వినియోగదారులకు సరసమైన ధరలలో విక్రయిస్తున్న అనూష్ నెయ్యిపై గిట్టని వారు దుష్ప్రచారం చేయడం తగదన్నారు. ఇంకోసారి ఆధారాలు లేకుండా ఆరోపణలు చేస్తే చట్ట ప్రకారం చర్యలు తీసుకోవాల్సి వస్తుందని నాగేశ్వరావు హెచ్చరించారు. ఇప్పటికైనా కొందరు తమ నెయ్యి పై దుష్ప్రచారం మానుకోవాలని నాగేశ్వరరావు హితవు పలికారు.

# జిల్లా ఉత్తమ తహసిల్దార్ అవార్డు పొందిన బానోతు జవహర్లల్ నాయక్...

## పరిపాలన విభాగంలో ఉత్తమ పనితీరు కనబరిచినందుకు జిల్లా కలెక్టర్ ద్వారా అవార్డు ప్రధానం..



దామరచర్ల మండలం.
జనవరి 27.(జనసముద్రం న్యూస్):

మండల రైతుల భూసమస్యల పరిష్కారం మరియు మండలంలోని ప్రభుత్వ భూముల పరిరక్షణకై ఉత్తమ పనితీరు కనపరిచినందుకుగాను జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాటి చేతుల మీదుగా గణతంత్ర దినోత్సవ వేడుకల సందర్భంగా జిల్లా ఉత్తమ తహసిల్దార్ అవార్డును దామరచర్ల మండల తహసీల్దార్ బానోతు జవహర్లాల్ నాయక్ అవార్డును అందుకున్నారు,ఇట్టి సందర్భంగా తెలంగాణ గిరిజన సంఘం రాష్ట్ర కమిటీ సభ్యుడు ధీరావత్ శ్రీను నాయక్ మరియు పలు గిరిజన సంఘం నాయకులతో కలిసి తహసీల్దార్ బానోతు జవహర్లల్ ను శాలువాలతో ఘనంగా సత్కరించారు,అనంతరం తెలంగాణ గిరిజన సంఘం రాష్ట్ర కమిటీ సభ్యుడు ధీరావత్ శ్రీను నాయక్ మాట్లాడుతూ మండల కేంద్రంలో ప్రజల పలు సమస్యలను తహసిల్దార్ దృష్టికి రైతులు తీసుకుపోగా సత్వరమే స్పందించి అనేక సమస్యలను పరిష్కరించడంతో పాటుగా ప్రభుత్వ భూములను పరిరక్షించేందుకు స్పందిస్తూ నిత్యం ప్రజలకు అందుబాటులో ఉంటూ ప్రజల సమస్యలను పరిష్కరించడంలో విశేష కృషి చేశారని అన్నారు.ఇట్టి కార్యక్రమంలో మండల ఆర్ ఐ సతీష్,లావూరి రవి,ధీరావత్మున్నానాయక్,జగన్,రమేష్ నాయక్, దాయిద్ తదితరులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్యే ఎంపీలను మర్యాదపూర్వకంగా కలిసిన పోచారం మున్సిపాలిటీ మాజీ చైర్మన్,పాలకవర్గం





మేడ్చల్ మల్కాజ్ గిరి జిల్లా (జనవరి.27)

జనసముద్రం న్యూస్ పోచారం మున్సిపల్ మాజీ చైర్మన్ బోయపల్లి కొండల్ రెడ్డి సోమవారం నాడు శామీర్ పేట్ లోని ఎంపీ ఈటల రాజేందర్ ను మరియు బోయిన్ పల్లి లోని మేడ్చల్ ఎమ్మెల్యే మల్లారెడ్డి లను గృహంనందు ఐదేళ్లు పూర్తి చేసుకున్నందున్న మర్యాదపూర్వకంగా కలిసారు.ఈ కార్యక్రమంలో వారు మాట్లాడుతూ అభివృద్ధిలో పోచారం మున్సిపల్ ను రాష్ట్ర స్థాయిలో అభివృద్ధి పథం లో నడిపిన పాలక వర్గానికి
శుభాకాంక్షలు తెలుపుతున్నామని ప్రజలకు నిత్యం అందుబాటులో ఉంటూ సామాజిక కార్యక్రమాలలో భాగస్వామ్యులు కావాలని కోరారు.

ఈ కార్యక్రమం మాజీ పాలక వర్గ సభ్యులు గొంగళ్ల మహేష్,చింతల రాజశేఖర్,
బెజ్జంకీ హరిప్రసాద్ రావు,నాయకులు నల్లవెల్లి శేఖర్ ముదిరాజ్,నాగ్రి కషయ్య,బద్దం జగన్మోహన్ రెడ్డి,అబ్బవతి నీ నర్సింహా,అకిటి బాల్ రెడ్డి,సూర్వి శ్రీనివాస్,మోటుపల్లి శ్రీనివాస్,అక్రమ్అలీ,దాసరిశంకర్,మీసాలరాజేష్,మీసాల కృష్ణ,రామక్రిష్ణ చారి,రాజు యాదవ్,శ్రీనివాస్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# గుర్తు తెలియని వాహనం ఢీ కొట్టి వ్యక్తి దుర్మరణం



(జనసముద్రం న్యూస్ కరీంనగర్ ప్రతినిధి జనవరి 27 ) హుజురాబాద్: కరీంనగర్ జిల్లా హుజురాబాద్ మండలం సింగాపూర్ గ్రామ శివారులో పెద్దగుట్ట సమీపంలో గుర్తు తెలియని వాహనం ద్విచక్ర వాహనదారున్ని ఢీకొట్టడంతో తీవ్ర గాయాలతో ఆ వ్యక్తి దుర్మరణం చెందారు. స్థానికులు తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. సింగపూర్ గ్రామ శివారులో పెద్దగుట్ట సమీపంలో కరీంనగర్ - వరంగల్ జాతీయ రహదారిపై ద్విచక్ర వాహనంపై వెళు న్న హుజురాబాద్ మండలం మాందాడిపల్లి గ్రామానికి చెందిన మామిడాల రవీందర్ రెడ్డి (55) అనే వ్యక్తి శరీరం పై నుండి భారీ వాహనం వెళ్లడంతో శరీరం నుజ్జు నుజ్జు అయి ఆక్కడికక్కడే మృతి చెందారు. రోడ్డు గుండా వెళ్లే వాహనదారులు పోలీసులకు సమాచారం ఇవ్వడంతో అక్కడికి వెళ్లి సంఘటన స్థలాన్ని పరిశీలించి, మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం హుజురాబాద్ ఆసుపత్రిలోని మార్చురికి తరలించారు. అయితే మృతుడు రవీందర్ రెడ్డి తన పొలంలో కూరగాయల నారు అలికేందుకు మానకొండూరు సమీపంలోని నర్సరీకి వెళ్లి కూరగాయల నారు సంచిలో వేసుకొని తిరిగి ఇంటికి వస్తుండగా మరికొద్ది దూరంలో ఇల్లు వస్తుందనే క్రమంలోనే గుర్తుతెలియని వాహనం ఢీ కొట్టి తీవ్రగాయాలతో మృతి చెందడంతో అతని కుటుంబ సభ్యులు కన్నీరు మున్నీరుగా రోదించారు. మృతుడి కుటుంబ సభ్యులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని సీసీ కెమెరాల ఆధారంగా దర్యాప్తు జరుపుతున్నట్లు టౌన్ సిఐ జి తిరుమల గౌడ్ తెలిపారు.

# మందకృష్ణ మాదిగ సేవలను గుర్తించి పద్మశ్రీ అవార్డు ప్రకటించిన భారత ప్రభుత్వం..

**- వికలాంగులు,సామాజిక సమస్యలు, ఆరోగ్యశ్రీ పథకం కొరకు పోరాటం..**

**- ఎమ్మార్పీఎస్, ఎంఎస్పి, అనుబంధ సంఘాల ఆధ్వర్యంలో..చిత్రపటానికి పాలాభిషేకం..**





జనసముద్రం న్యూస్, మిర్యాలగూడ, జనవరి 27: భారతప్రభుత్వం ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు మందకృష్ణమాదిగ కు పద్మశ్రీ అవార్డు ప్రకటించారు. 30 సంవత్సరాలుగా చేసిన సామాజిక సేవలను గుర్తించి పద్మశ్రీ ప్రకటించడం పట్ల ఎమ్మార్పీఎస్, ఎంఎస్పి,అనుబంధసంఘాలుహర్షం వ్యక్తం చేశాయి. ఈ సందర్భంగా స్థానిక సబ్ కలెక్టర్ కార్యాలయం ముందువీరిఆధ్వర్యంలో చిత్రపటానికి పాలాభిషేకం చేశారు.

ఎమ్మార్పీఎస్ జాతీయ కోర్ కమిటీ సభ్యులు దైద.సత్యం మాదిగ , ఎంఎస్పి నియోజకవర్గ ఇంచార్జ్మచ్చఏడుకొండలు మాదిగ మాట్లాడుతూ.. జాతి కోసమే కాకుండా సామాజిక సమస్యలపై పోరాడి ఆరోగ్యశ్రీ లాంటి పథకాలకు కారణమైన మందకృష్ణ మాదిగ సేవలను గుర్తించి భారత ప్రభుత్వంపద్మ శ్రీ ప్రకటించడం హర్షనీయమన్నారు. పాలాభిషేకం అనంతరం బాణాసంచా కాల్చి ఎమ్మార్పీఎస్,ఎంఎస్పి,అనుబంధ సంఘాల మిఠాయి పంపిణీ కార్యక్రమంలో భాగంగా సబ్ కలెక్టర్ కు మిఠాయి అందించారు. ఈ కార్యక్రమంలో వి హెచ్ పి ఎస్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ అహ్మద్ ఖాన్ , వై హెచ్ పి ఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షులు వజ్జగిరి అంజయ్య , దళిత మోర్చా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎడ్ల రమేష్ , లక్ష డప్పులు వేయి గొంతుకల నాగార్జునసాగర్, మిర్యాలగూడ ఇంచార్జ్ రేవూరి వీర ప్రతాప్, ఎమ్మార్పీఎస్ సీనియర్ నాయకులు ఆకారపు రాములు , ఎమ్మార్పీఎస్ రాష్ట్ర నాయకులు దైద కిరణ్ కుమార్ , జిల్లా నాయకులు దైద రవికుమార్, అంబేద్కర్ యువజన సంఘం జిల్లా సహాయ కార్యదర్శులు పోలేపాక సురేందర్, అంబేద్కర్ యువజన సంఘం డివిజన్ కన్వీనర్ ఉబ్బపల్లి శంకర్, కో కన్వీనర్ దైద గోపి, అంబేద్కర్ యువజన సంఘం పట్టణ అధ్యక్షులు దైద శ్రీనివాస్ , ప్రధాన కార్యదర్శి రాంనాగయ్య, జిల్లా నాయకులు,ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షులు మహంకాళి సురేష్ , అధికార ప్రతినిధి దైద సురేష్ , ఎమ్మెస్ ఎఫ్నాయకులు ఖాజా , ఎం పి ఎస్ అధ్యక్షులు సైదులు, గూడపూరి విజయ్ , మీడియా కన్వీనర్ కొత్తపల్లి సైదులు , అంబేద్కర్ యువజన సంఘం మీడియా కన్వీనర్ దైద శరత్ కుమార్, కోశాధికారి అవిరెండ్లసందీప్ ,ఎమ్మార్పీఎస్ నాయకులు, చిలుముల కొండల్ , దైద వెంకయ్య, ఉబపల్లి పెద్ద ఎల్లయ్య, దైద సైదులు,దైద శ్రీకాంత్, ఉబ్బపల్లి రాజ్ కుమార్, దైద నగేష్, బొల్లంపల్లి వెంకన్న, కత్తుల అవినాష్, కే సారపు శంకర్, దైద చింటూ, దైద సాయి, దైద పవన్, ఉబ్బపల్లి రాజు, ఉబ్బపల్లి పవన్, బొంగరాల ప్రశాంత్ ,కందికంటి విష్ణు , సృజన్, జోరిగే విష్ణు (బిసి సంఘం), రేగురి లోహిత్, దైద ఆపిల్, కొత్తపల్లి మణి, దైద కిషోర్, తరి నాగార్జున్ పాల్గొన్నారు.

# పొలాలకు వెళ్లే దారి మూసివేత

## రామారావు పేట గ్రామస్తుల ఆందోళనఓపెన్ కాస్ట్ పనుల అడ్డగింత





జనసముద్రంన్యూస్ జైపూర్ జనవరి 27:

జైపూర్ మండలం లోని రామారావు పేట గ్రామస్తులు పొలాలు,చేన్లకు గోదావరి కి వెళ్ళు దారిని సింగరేణి అధికారులు మూసివేశారు.ఈ సంధర్భంగా రైతులు,గ్రామస్తులు మాట్లాడుతూ గతంలో ఈ దారి మూయవద్దని సింగరేణి జియం కి, ఇందారం ఓపెన్ కాస్ట్ ప్రాజెక్టు ఆఫీసర్ కి పలు మార్లు వినతి పత్రాలు ఇవ్వడం జరిగింది. మేము ఆ దారిని బంద్ చెయ్యమని హామీ ఇచ్చిన పీవో రాత్రికి రాత్రే దొంగతనంగా, నిరంకుశంగా పాత రోడ్డును మట్టి పోయించి మూసివేశారనీ ఆవేదన వ్యక్తం చేశారు.దీనిపై ఆగ్రహించిన రైతులు ఓసి నుంచి మట్టి తీసుకెళ్తున్న లారీలను అడ్డుకుని తీవ్ర నిరసన తెలిపారు.జైపూర్ ఎస్సై శ్రీధర్, శ్రీరాంపూర్ సీఐ సంఘటన స్థలానికి చేరుకుని గ్రామస్థులకు నచ్చజెప్పేందుకు ప్రయత్నం చేయగా ,రైతులు గ్రామస్తులు మాట్లాడుతూ ఇప్పటికే శ్రీరాంపూర్ ఓసిపి, ఇందారం ఓసిపి బాంబు బ్లాస్ట్ లతో ఇళ్ల గోడలు బీటలు వారుతున్నాయి.ఓసీ నుంచి వచ్చే దుమ్ముతో మా గ్రామస్థులు పలు అనారోగ్యాలకు గురవుతున్నారు.

చాలా మంది ఇక్కడ ఉండలేకపోతున్నారు.మీ సింగరేణి వల్ల మా గ్రామం మొత్తం నాశనం అవుతున్నా ఓర్చుకుని బతుకుతున్నాం అయినా సింగరేణి మా రైతులను ఇబ్బంది పెట్టేలా పొలాలకు, చేన్లకు వెళ్ళే దారిని మూసివేయడం ఎంతవరకు సమంజసం అని అడుగుతూ మూసివేసిన రోడ్డును వెంటనే తెరవాలని లేనిచో ఆందోళన ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపిటీసీ పెద్దల బాపు, రైతులు నామాల నాగరాజు, నామాల మునీందర్,రాజన్న, గోలి వెంకటేష్,అగ్గు రవీందర్,పూదరి సత్తన్న,కొంతం మధుకర్, గోలి కుమార్,జి సత్యనారాయణ, దుర్గం రాజ్ కుమార్, రైతులు పాల్గొన్నారు.

# తప్పు చేసినట్లు నిరూపిస్తే ఏ శిక్షకైనా సిద్ధమే

**-దళితుడిని దూషించలేదు.**

**-అన్యాయంగా అట్రాసిటీతో ఇబ్బందులకు గురి చేస్తున్నారు.**

**-ప్రెస్ మీట్ లో ఆవేదన వ్యక్తం చేసిన మల్లేష్.**




జనసముద్రంన్యూస్:లక్షెట్టిపేట: జనవరి 27:

తప్పు చేసినట్లు నిరూపిస్తే ఏ శిక్షకైనా సిద్ధమే నని, భూమి విషయంలో మాకు తగిన న్యాయం చేయాలని, అన్యాయంగా తనపై అట్రాసిటీ కేసును అవునూరి రాజయ్య పెట్టడం ఎంత వరకు న్యాయమని మిల్కూరి మల్లేష్ ఆవేదన వ్యక్తం చేశారు. సోమవారం పట్టణంలోని ప్రెస్ క్లబ్ లో ఏర్పాటు చేసిన పాత్రికేయుల సమావేశంలో మాట్లాడారు. మల్లేష్ తెలిపిన వివరాల ప్రకారం, తాను ఏడాది క్రితం పల్లికొండ రమేష్ వద్ద సర్వే నంబర్ 75/1 లో 2 ఎకరాల 30 గుంటలు కొనుగోలు చేశానన్నారు. నా భూమి పక్కన సర్వే నెంబర్ 76 లో మామిండ్ల సత్తయ్య అనే వ్యక్తికి భూమి ఉండగా, అతను సర్వే నెంబర్ 75 లోకి వచ్చి ఈ భూమి నాది అంటూ గొడవలకు కారణం అవుతున్నాడన్నారు. ఇప్పటికే సర్వేయర్ కొలతలు చేసి హద్దులు నిర్ణయించినట్లు తెలిపారు. అంతేకాకుండా భూమికి సంబంధించిన కోర్టు అనుమతి పత్రాలు కూడా తన వద్ద ఉన్నాయన్నారు. కానీ అవునూరి రాజయ్య అనే వ్యక్తి అనవసరంగా తన భూమి అక్కడ లేకపోయినప్పటికీ అక్కడికి తాను వచ్చినట్లు చెబుతూ, రాజయ్యను కులం పేరుతో దూషించినట్లుఅట్రాసిటీకేసుపెట్టడంఅన్యాయమన్నారు. అంతేకాకుండా తన ట్రాక్టర్ ను గుంజుకుని, తన అనుచరుల మీద దాడి చేసినట్లు తెలిపారు.

తన డ్రైవర్ ను గోండు వ్యక్తి అని దూషించినట్లు వీడియోలు కూడా ఉన్నట్లు పేర్కొన్నారు. కక్ష పూరితంగా అట్రాసిటీ కేసులు పెట్టి ఇబ్బందులకు గురి చేయవద్దని, పోలీస్ అధికారుల విచారణలో నిజాలు బయట పడుతాయన్నారు. తప్పు చేసినట్లు రుజువు చేస్తే ఏ శిక్షకైనా సిద్ధమన్నారు. తనకు న్యాయం జరుగుతుందన్నారు. అన్నదమ్ములుగా ఉన్నవారిని కులం పేరుతో విడదీయవద్దని విజ్ఞప్తి చేశారు. అనంతరం పల్లికొండ రమేష్ మాట్లాడుతూ ఆ భూమిని 30 ఏళ్ల క్రితం కేతిరెడ్డి రాజిరెడ్డి దగ్గర తాము కొనుగోలు చేశామని, ఏడాది క్రితం ఆ భూమినిమిల్కూరిమల్లేష్కువిక్రయించినట్లుతెలిపారు. గొడవ జరిగిన ప్రాంతంలో అసలు అవునూరి రాజయ్య అనే వ్యక్తి లేరని, అన్యాయంగా కేసులతో ఇబ్బందులు పెడుతున్నట్లు ఆరోపించారు.ఈ పాత్రికేయుల సమావేశంలో పల్లికొండ రంగమ్మ, సుధాకర్ తదితరులు ఉన్నారు.

# 2వ వార్డ్ కౌన్సిలర్ కొమ్మగోని రమాదేవి మహిపాల్ గౌడ్ ని సన్మానించిన ఎంపీ ఈటల



మేడ్చల్ మల్కాజ్ గిరి జిల్లా
(జనవరి 27)జనసముద్రం న్యూస్

ఘట్కేసర్ మున్సిపాల్ పాలకవర్గము వీడ్కోలు కార్యక్రమానికి ముఖ్యఅతిధులుగా హాజరైన పార్లమెంట్ సభ్యులు ఈటల రాజేందర్ చేతుల మీదుగా (ఎన్ ఎఫ్ సి నగర్) 2వ వార్డ్ కౌన్సిలర్ కొమ్మగోని రమాదేవి మహిపాల్ గౌడ్ కు సన్మానము చేయడము జరిగింది.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మేడ్చల్ ఇంచార్జ్ తోటకూర వజ్రేష్ యాదవ్,మాజీ జెడ్పీ ఛైర్మెన్ శరత్ చంద్రరెడ్డి,మేడ్చల్ కాంగ్రెస్ పార్టీ నాయకులు హరివర్ధన్ రెడ్డి,బీజేపీ నాయకులు విక్రమ్ రెడ్డి,కాంగ్రెస్ బి బ్లాక్ ప్రెసిడెంట్ వేముల మహేష్ గౌడ్,కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు కర్రె రాజేష్,మాజీలు చైర్ పర్సన్ ముల్లి పావని జంగయ్య యాదవ్,వైస్ ఛైర్మెన్ పలుగుల మాధవ రెడ్డి,మాజీ కౌన్సిలర్స్,కోఅప్షన్స్ మెంబర్స్,మండల అధ్యక్షులు మహిపాల్ రెడ్డి,మాజీ వార్డ్ మెంబర్స్ విమల,వడ్లకొండ శివయ్య,రెండవ వార్డ్ ప్రెసిడెంట్ బిఆర్ఎస్ పార్టీ జనగామ యాదగిరి రావు,మోపర్తి శ్రీకాంత్,బండ్రాల ప్రేమలత పాల్గొన్నారు.

# చింతగూడ గ్రామంలో పశువుల డాక్టర్ లేక మేకలు బర్లు గొర్లు కోళ్లు విచ్చలవిడిగా చనిపోతున్న పట్టించుకోని అధికారులు



జనసముద్రం న్యూస్
జన్నారం మండలం
జనవరి 27

సోమవారం రోజున మంచిర్యాల జిల్లా జన్నారం మండలంలోని చింతగూడ గ్రామంలో పశువుల డాక్టర్ లేక చింతగూడ గ్రామస్తులు నానా ఇబ్బందులు గురవుతున్నారు అయినప్పటికీ పట్టించుకోకుండా ప్రభుత్వ పశువుల దవఖాన సిబ్బంది నిర్లక్ష్యం చేస్తున్నారు చింతగూడ గ్రామానికి చెందిన ముత్తినేని రాజేష్ కు సంబంధించిన 60 కోళ్లు మృత్యు వాత పడ్డాయి అంతేకాకుండా గ్రామంలోని బర్లు ఆవులు మేకలు గోర్లు ఎన్నో రోగాలతో చనిపోయినప్పటికీ ఇప్పటివరకు పశువుల డాక్టర్లు జన్నారం మండలానికి సంబంధించిన వారు స్పందించకుండా వ్యవహరిస్తున్నారు అయినప్పటికీ తక్షణమే జిల్లా అధికారులు దీనిపై వెంటనే స్పందించి చింతగూడ గ్రామంలో పశువుల డాక్టర్ను నియమించాలని చింతగూడ గ్రామ ప్రజలు కోరుచున్నారు

# ముఖ్యమంత్రిని కలిసిన ఎమ్మెల్యే ఎం.ఎస్.రాజు, గుండుమల తిప్పేస్వామి

## మడకశిరలో జరుగుతున్న అభివృద్ధి పనులను సీఎంకు వివరించిన ఎమ్మెస్ రాజు

మడకశిర ఇన్చార్జ్ జనసముద్రం దినపత్రిక జనవరి 27,

రాష్ట్రముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు ను మడకశిర శాసనసభ్యుడు, టీటీడీ పాలకమండలి సభ్యుడు ఎం.ఎస్.రాజు మరియు మాజీ ఎమ్మెల్సీ టిడిపి రాష్ట్ర ఉపాధ్యక్షుడు గుండుమల తిప్పేస్వామి రాష్ట్రసచివాలయంలోసోమవారంమర్యాదపూర్వకంగా కలిశారు, నియోజకవర్గ సమస్యలను వివరించారు నియోజకవర్గంలో జరుగుతున్న పలు అభివృద్ధి కార్యక్రమాలను ముఖ్యమంత్రికి వివరించారు. మడకశిర నియోజకవర్గంలో జరగాల్సిన పలు అభివృద్ధి కార్యక్రమాల వివరాలను ముఖ్యమంత్రికి తెలియజేశారు.



# హేతుబద్ధంగా ఆలోచిద్దాం రాజ్యాంగబద్ధంగా వ్యవహరిద్దాం

- పల్లెప్రపంచం ఫౌండేషన్ అధ్యక్షులు పల్లా కొండలరావు
- చొప్పకట్లపాలెంలో జీనియస్ మోడల్ టెస్ట్ నిర్వహణ
- ముగ్గులు, క్విజ్ విజేతలకు బహుమతి ప్రదానం
- నేత్రదానం, రక్తదానంపై అవగాహన
- ఆదర్శ మహిళలు, యువతకు సన్మానం

బోనకల్, మధిర నియోజకవర్గం, ఖమ్మం జిల్లా జనసముద్రం న్యూస్, జనవరి 27:

పిల్లలకు చిన్నప్పటి నుండి హేతుబద్ధంగా ఆలోచించడం రాజ్యాంగబద్ధంగా వ్యవహరించడం నేర్పిస్తేమెరుగైనసమాజంనిర్మించడంసాధ్యమవుతుందని పల్లెప్రపంచం ఫౌండేషన్ అధ్యక్షులు పల్లా కొండలరావు తెలిపారు. ప్రతిభ ఏ ఒక్కరి సొత్తు కాదని, ఏ మనిషి ఎవరికంటే తక్కువా కాదు అదే సమయంలో ఎవరికంటే ఎవరూ అన్నింటా ఎక్కువ కాదన్నారు. రావెళ్ల శివ నాగమణి మాట్లాడుతూ ప్రతి ఒక్కరిలో దాగి ఉన్న జీనియస్ లను వెలికితీసేందుకు పల్లెప్రపంచం ఫౌండేషన్ కృషి చేస్తుండడం అభినందనీయమన్నారు.

నేత్రదానం సభ్యులుహనుమంతరావు మాట్లాడుతూ చొప్పకట్లపాలెంలోనేత్రదానంనుప్రోత్సహిస్తున్నందుకు ధన్యవాదాలు తెలిపారు. నేత్రదానం విషయంలో ఈ గ్రామం ఖమ్మం జిల్లాలో ముందంజలో ఉందన్నారు. ఆదివారం చొప్పకట్లపాలెం గ్రామంలో జీనియస్ 4 మోడల్ టెస్ట్, క్విజ్, ముగ్గులు పోటీలు నిర్వహించారు. గ్రామంలో నేత్రదానం, రక్తదానం చేయిస్తున్నవారిని, ఆదర్శ మహిళలు, సేవా దృక్పథం కలిగిన యువకులను సన్మానించారు. బోయినపల్లి శ్రీజ అధ్యక్షతన జరిగిన సభలో పల్లెప్రపంచంఫౌండేషన్అధ్యక్షులుపల్లాకొండలరావు,



లోటస్‌హిల్స్‌కమిటీ సభ్యులు రావెళ్ళ శివ నాగమణి, ఖమ్మం నేత్రదానం బాధ్యులు హనుమంతరావు, బాల్ బాడ్మింటన్ కోచ్ అమిరేసి లింగయ్యలు ప్రసంగించారు. పిల్లల్లోనూ, సమాజంలో చైతన్యం నింపే కార్యక్రమాలు చేస్తున్న పల్లెప్రపంచం ఫౌండేషన్‌సభ్యులనుపలువురువక్తలుఅభినందించారు. మధ్యాహ్నం జీనియస్ 4 మోడల్ టెస్ట్ లో వివిధ గ్రామాల నుండి వచ్చిన పార్టిసిపెంట్స్ పాల్గొన్నారు. మోడల్ టెస్ట్ లో బోయినపల్లి సతీష్, బి.శేఖర్ బాబు, శీలం గౌతమిలు విజేతలుగా నిలిచారు. క్విజ్ లో చొప్పకట్లపాలెంకు చెందిన శీలం గౌతమి టీమ్ ప్రథమ స్థానం, బ్రాహ్మణపల్లి కి చెందిన భవ్య టీమ్ ద్వితీయ స్థానం, ముష్టికుంట్లకు చెందిన దూబ నాగరాజు టీమ్ తృతీయ స్థానం, గోవిందాపురం ఎల్ కు చెందిన ఇమామ్ పాషా టీమ్ చతుర్థ స్థానములో నిలిచాయి. ముగ్గులు పోటీలో యాభై మంది పార్టిసిపెంట్స్ పాల్గొనగా శీలం గౌతమి ప్రథమ బహుమతి గెలుచుకుంది. బూసి దివ్య ద్వితీయ బహుమతి, బోయినపల్లి ఇందిరమ్మ తృతీయ బహుమతి గెలుచుకున్నారు. విజేతలకు పల్లెప్రపంచం ఫౌండేషన్ సభ్యులతో పాటు,అతిధులు,వివిధరాజకీయ పార్టీల నాయకులు చేతుల మీదుగా బహుమతులు అందజేశారు. సభలో బాల్ బాడ్మింటన్ టోర్నమెంట్లో నేషనల్ లెవల్ ప్లేయర్స్ గా, స్టేట్ లెవల్ ఛాంపియన్స్ గా రాణిస్తూ చొప్పకట్లపాలెం గ్రామ విద్యార్థులు కోటపర్తి జస్వతి, ఆకాంక్ష లను వారి తల్లిదండ్రులు కోటపర్తి నాగేశ్వరరావు, రమాదేవి దంపతులను, కోచ్ అమిరేసి లింగయ్యలను పల్లెప్రపంచం ఫౌండేషన్ సభ్యులు ఘనంగా సన్మానించారు. నేత్రదానం కోసం కృషి చేస్తున్న చలమల అజయ్ కుమార్, మండెపుడి వెంకటేశ్వరరావు, టెక్నీషియన్ మందా నాగేశ్వరరావు, రక్తదానం కోసం కృషి చేస్తున్న బోయినపల్లి పవన్ కుమార్, వడ్డెబోయిన బాలాజీ, యువత నుండి మెట్టెల నాగరాజు, రచ్చ శివరావు, ఆదర్శ మహిళలు యేశాల సరోజిని, బాలు మనోహరి, కోటపర్తి ఎలిశెమ్మ, తెల్లబోయిన నాగమ్మ లతో పాటు జీనియస్ 4 లో మానవ సేవే మాధవ సేవ పార్ట్ లో మొదటి విజేత బోయినపల్లి శ్రీజ, వివిధ సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్న మాగి ఫౌండేషన్ అధ్యక్షులు మాగి ముక్తేశ్వరరావు లను ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో పల్లెప్రపంచం ఫౌండేషన్ సభ్యులు బోయినపల్లి అంజయ్య, కొండేటి అప్పారావు, రచ్చ మధు, బోయినపల్లి సురేష్, కొండేటి ప్రవీణ్ లతో పాటు సిపిఎం నాయకులు బూసి వెంకటేశ్వర్లు, కాంగ్రెస్ నాయకులు తెల్లబోయిన రాజశేఖర్, తెలుగుదేశం నాయకులు ఏసుపోగు నాగేశ్వరరావు, ల్యాబ్ టెక్నీషియన్ షేక్ సైదా హుస్సేన్, గ్రామ పెద్దలు ఏడునూతలనరసింహారావు తదితరులు పాల్గొన్నారు.

# ట్రాన్స్ఫార్మర్ దొంగలించిన దొంగల ముఠా

జనసముద్రం న్యూస్ జనవరి 27

మహబూబాద్ జిల్లా బయ్యారం మండలం అల్లి గూడెం గ్రామపంచాయతీలో కరెంటు ట్రాన్స్ఫార్మర్ దొంగిలించిన దొంగల ముఠా సుమారుగా లక్ష రూపాయలు ఆస్తి నష్టం చేసిన దొంగల ముఠా బయ్యారం మండలం అల్లిగూడెం పంచాయతీలోనీ భీమ్లాతండా వాసులు అర్ధరాత్రి అందరూ ఘాఢ నిద్రలో ఉండగా దొంగలు తమ చేతి వాటం ప్రదర్శించి ఊరికి ఆనుకోని వారం పది రోజుల క్రితం కొత్త ట్రాన్స్ఫార్మర్ నలుగురు రైతులు కలిసి తలో 30 వేలతో డిడి తీసి 2 లక్షల ఖరీదైన ట్రాన్స్ఫార్మర్ పెట్టీ ఓపెనింగ్ కూడా చేయలేదు, అప్పుడే దొంగతనానికి గురైంది! ట్రాన్స్ఫార్మర్ లోపల వైండింగ్ మొత్తం తీసుకోని కాలి డబ్బాని అక్కడ పడేసి వెళ్ళిపోయారు దొంగలు, ఇంకా వాళ్ళకి కావాల్సిన వాటిని తీసుకోని వెళ్ళడం జరిగింది.



విషయం తెలుసుకున్న పోలీసు వాళ్ళు, విద్యుత్ శాఖ వాళ్ళు వెంటనే సంఘటన స్థలానికి చేరుకొని దొంగలను పట్టుకోని చట్టపరమైన చర్యలు తీసుకోవాలని అలాగే నష్టపోయిన ఆ నలుగురు రైతులను ఆదుకొని వారికి తగిన న్యాయం చేయాలని గ్రామస్తులు తెలియజేయడం జరిగింది.

ట్రాన్స్ఫార్మర్ దగ్గర రెండు, మూడు లైట్స్ పెట్టుకోండి, వీలుంటే 20 వేల ఖరీదు చేసే ఒక CC కెమెరా పెట్టుకోవడం మేలు అని పోలీస్ శాఖ వారు అవగాహన కల్పించడం జరిగింది రైతులు వంతుల వారీగా అలారమ్ పెట్టుకోని మధ్య మధ్యలో చెక్ చేస్తూ వుండాలి. ఈ దొంగతనం చేసిన వారిని పట్టుకుని కఠినంగా శిక్షిస్తామని రైతులకు ధైర్యం తెలియజేయడం జరిగింది రైతులు భయాందోళన గురికావాల్సిన అవసరం కొత్తపేట సబ్స్టేషన్ ఏఈ సుమన్ తగిన న్యాయం చేస్తామని మాట ఇవ్వడం జరిగింది.

# బీజేపీ పాలిత రాష్ట్రాలలో ఎస్సీ వర్గీకరణ చేపట్టాలి...!

- బీజేపీ పాలిత రాష్ట్రాలలో ఎస్సీ వర్గీకరణ చేపట్టాలి...!

సెంట్రల్ సర్వీసెస్ లో ప్రభుత్వ రంగ కంపెనీ లలో ఎన్ ఎస్ ఎఫ్‌డిసిపారిశ్రామిక లోన్స్ వర్గీకరణ అమలు చేయాలి...!!

-1097 ఎస్సీ ఉప కులాలకు న్యాయం చేయాలి

- జాయింట్ యాక్షన్ కమిటి తెలంగాణ రాష్ట్రచైర్మన్ పులిగిల్ల బాలయ్య

జనసముద్రం న్యూస్ జిల్లా ప్రతినిధి

ఎస్సీ వర్గీకరణ జాయింట్ యాక్షన్ కమిటీ సమావేశంలో జాతీయ అధ్యక్షుడు మామిడాల సుదర్శన్ మాట్లాడుతూ

బిజెపి ప్రభుత్వం పాలిత రాష్ట్రాలలో ఎస్సీ వర్గీకరణ చేపట్టాలని ఐఏఎస్ ఐపీఎస్ సెంట్రల్ సర్వీస్ ప్రభుత్వ రంగ సంస్థల్లో కంపెనీలలో ఎన్ ఎస్ ఎఫ్ డి సి లోన్స్ పారిశ్రామిక లోన్స్ వర్గీకరణ అమలు చేయాలని జాతీయ అధ్యక్షుడు మామిడి సుదర్శన్ డిమాండ్ చేశారు. యాదాద్రి భువనగిరి జిల్లా కేంద్రంలో ఎస్సీ వర్గీకరణ జాయింట్ కమిటీ తెలంగాణ రాష్ట్ర చైర్మన్ సోమవారం పులిగిల్ల బాలయ్య అధ్యక్షతన దళిత మేధావుల సదస్సును రాయగిరిలోని టి ఆర్ కే వ్యవసాయ క్షేత్రంలో నిర్వహించారు. దళిత మేధావుల సదసకు 33 జిల్లాల దళిత జాయింట్ యాక్షన్ కమిటీ అధ్యక్షులు సభ్యులు జాతీయ అధ్యక్షులు మామిడాల సుదర్శన్,



పాల్గొన్నారు. ఈ సందర్భంగా సదస్సును ఉద్దేశించి మామిడాల సుదర్శన్ మాట్లాడుతూ భారతదేశంలోని కేంద్ర పాలిత ప్రాంతాలలోని సుమారు 1100 ఎస్సీ ఉప కులాలకు వర్గీకరణ చేపట్టి న్యాయం చేయాలని ఆయన డిమాండ్ చేశారు. దేశంలోనే మొదటిసారిగా 1975లో పంజాబ్ రాష్ట్రంలో వర్గీకరణ చేసి ఎస్సీ లోని ఉప కులాలకు సామాజిక న్యాయం చేసింది కాంగ్రెస్ పార్టీ అని గొప్ప విషయమని తెలుగు రాష్ట్రాలలో మాదిగలు గుర్తుపెట్టుకోవాలని అన్నారు. ఐఏఎస్ ఐపీఎస్ సెంట్రల్ సర్వీసెస్ ప్రభుత్వ రంగ కంపెనీలలో ఎన్ ఎస్ ఎఫ్ డి సి లోన్స్ పారిశ్రామిక లోన్స్ లో వర్గీకరణ అమలు చేయాలని అన్నారు. 1998 లో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము తమిళనాడు ప్రభుత్వాలు ఎస్సీ వర్గీకరణ చేశారని దేశంలో సామాజిక న్యాయం మొదటి నుండి కట్టుబడి ఉంది అని కాంగ్రెస్ పార్టీ అన్న విషయము గమనించాలని కోరారు.

దేశంలోని అన్ని వర్గాల ప్రజలకు సామాజిక న్యాయం సమసమాజం నిర్మాణం కోసం తెలుగు రాష్ట్రాల మేధావులు ఉద్యోగులు యువత ముఖ్యంగా రాజకీయ నాయకులు న్యాయవాదులు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ఆశయ సాధనకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో న్యాయ విభాగ చైర్మన్ దేశాల భూపాల్, జాయింట్ యాక్షన్ జాతీయ కార్యదర్శి న్యాయవాది పరెపాటి యుగంధర్, రాష్ట్ర వైస్ చైర్మన్ డబ్బేటర్ రమేష్, తెలంగాణ జిల్లాల జాక్ కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

న్యాయమైన డిమాండ్ కోసం పోరాడుతున్న ఎస్సీ వర్గీకరణ జాయింట్ యాక్షన్ కమిటీ జాతీయ కమిటీ కి కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు తంగళ్ళపల్లి రవికుమార్ కమిటీ సభ్యులు చేపట్టిన పోరాటాన్ని అభినందించారు.

వారి పోరాటానికి సంపూర్ణ మద్దతు ప్రకటించారు. అనంతరం కమిటీ సభ్యులు శాలువా కప్పి ఘనంగా సన్మానించారు.

# లబ్ధిదారులు ఎంపికలో మభ్యపెడుతున్న రాష్ట్ర ప్రభుత్వం

-ఎంపిక చేసిన గ్రామాలు కాకుండా అన్ని గ్రామాలలో ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేయాలి

- బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి బత్తుల లక్ష్మీనారాయణ

చొప్పదండి(జనసముద్రం న్యూస్):

భారతీయ జనతా పార్టీ చొప్పదండి మండల అధ్యక్షులు మొగిలి మహేష్ ఆధ్వర్యంలో భారతీయ జనతా పార్టీ ముఖ్య కార్యకర్తల సన్నాహ సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సమావేశానికి బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి బత్తుల లక్ష్మీనారాయణ హాజరై మాట్లాడుతూ.. రేవంత్ రెడ్డి గారి ప్రభుత్వం ప్రవేశపెట్టిన 6 గ్యారంటీలలో భాగంగా ప్రతి మండలంలో ఒక గ్రామాన్ని ఎంపిక చేసి ఆ గ్రామంలోని ఆరు గ్యారంటీల భాగంలో ఇందిరమ్మ ఇల్లు రేషన్ కార్డులు ఆత్మీయ భరోసా రైతు భరోసా గణతంత్ర దినోత్సవ వేడుకల్లో సందర్భంగా లబ్ధిదారుల ఎంపిక భాగంగా పైలెట్ ప్రాజెక్టు కింద ఎంపికైన గ్రామాలలో లబ్ధిదారులకు మంజూరు చేసిన లబ్ధిదారుల ధ్రువీకరణ పత్రాలపై రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సంతకం ఆయా శాఖల మంత్రుల సంతకాలు మరియు అధికారుల సంతకం లేకుండా మంజూరు చేసిన ఘనత రాష్ట్ర ప్రభుత్వానిదని మిగతా గ్రామాలకు ఇందిరమ్మ ఇండ్ల మంజూరు చేస్తారో లేదో అని ఆందోళనతో ప్రజలు ఉన్నారని గ్రామ సభలలో ఇందిరమ్మ ఇండ్ల అర్హత కలిగిన పేర్లను మాత్రమే చదివి



ఎంపిక చేయకుండా వదిలేశారని అసలు ఎంపిక చేస్తారా లేదా అర్హత లిస్టులో ఉన్న పేర్లకు అందరికీ ఇస్తారా ప్రజలకు తెలపాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని బిజెపి జిల్లా ప్రధానకార్యదర్శి బత్తుల లక్ష్మీనారాయణ రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో మాజీ ఎంపిటిసి తోట కోటేష్ గొల్ల సునంద గట్టయ్య మాజీ సర్పంచ్ గుంట రవి బిజెపి నాయకులు సింగిరెడ్డి భూమారెడ్డి నరసింహారెడ్డి మొగిలి సారయ్య దొంతి సారాపు సంపత్ ఎడ్ల సురేష తాటికొండ కుమార్ కాదసి అఖిల్ ఒల్లజీ వెంకటేష్ వెంకట రమణారెడ్డి మేకల రాము వేణుగోపాల్ రావు తదితరులు పాల్గొన్నారు

# హుజురాబాద్ పురపాలక సంఘం ప్రత్యేక అధికారిగా ప్రఫుల్ దేశాయ్ బాధ్యతలు స్వీకరణ



(జనసముద్రం న్యూస్ కరీంనగర్ ప్రతినిధి / /జనవరి 27 హుజురాబాద్)

హుజురాబాద్: హుజురాబాద్ పురపాలక సంఘం ప్రత్యేక అధికారిగా జిల్లా అదనపు కలెక్టర్ ప్రఫుల్ దేశాయ్ సోమవారం పదవీ బాధ్యతలు స్వీకరించారు. రాష్ట్ర ప్రభుత్వం హుజురాబాద్ బల్దియా ప్రత్యేక అధికారిగా అదనపు బాధ్యతలు అప్పగించడంతో ఆయన చైర్మన్ కార్యాలయంలో ప్రత్యేక అధికారిగా పదవీ బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా మున్సిపల్ కమిషనర్ ఎస్ సమ్మయ్య, మేనేజర్ భూపాల్ రెడ్డి, ఇతర ఉద్యోగులు ప్రత్యేక అధికారికి పుష్ప గుచ్చాలు ఇచ్చి స్వాగతం పలికి శుభాకాంక్షలు తెలిపారు. త్వరలోనే అధికారులందరితో రివ్యూ మీటింగ్ నిర్వహించి ఏ ఏ అంశాలపై ఇలాంటి చర్యలు తీసుకోవాల్సి ఉంటుందో చర్చించి పట్టణ అభివృద్ధికిఅవసరమైనచర్యలుతీసుకోవడంజరుగుతుందని ప్రత్యేక అధికారి ప్రఫుల్ దేశాయ్ తెలిపారు.

# బాధిత కుటుంబానికి అండగా ఆశ్రయ సేవా సొసైటీ

బోనకల్, మధిర నియోజకవర్గం ఖమ్మం జిల్లా జనసముద్రం న్యూస్, సోమవారం జనవరి 27:-

మండలం లో గల లక్ష్మీపురం గ్రామం లో రోడ్డు నిర్మాణం పనులలో జరిగిన రోడ్డు ప్రమాదం లో గత వారంక్రితం మృతి చెందిన యంగల నవీన్ (25) యువకుడు కుటుంబానికి. 50kg ల బియ్యం, 5 వేల రూపాయల నగదు ను గోవిందాపురం ఎల్ గ్రామ పంచాయితీ పారిశుధ్య కార్మికుడు మందా వెంకయ్య చేతులు మీదుగా మృతిని భార్యకు అందించారు.

ఆశ్రయ సంస్థ అధ్యక్షుడు ఇరుగు నవీన్ మాట్లడుతూ. ఇంత చిన్న వయసు లో నవీన్ మృతి చెందటం చాలా బాధాకరం అని, ఇద్దరు పిల్లలు ను భార్య పరిస్థితి నీ చూసివిచారం వ్యక్తం చేశారు. లక్ష్మి పురం గ్రామం అంటే తనకుటుంబం లాగా భావిస్తానని ఇరుగు నవీన్ అన్నారు.



ఈకార్యక్రమంలోపారిశుధ్యకార్మికులు. మందా వెంకయ్య, విజయ రాజు,మర్రి ప్రవీణ్, యూత్ కాంగ్రెస్ నాయకుడు గడ్డిపర్తి వెంకటేష్, నిజం రిపోర్టర్ యంగల గౌతం, ఇరుగు రమేష్, కుక్కల నిఖిల్, పాటిమళ్ళ వంశీ, ఇరుగు కిరణ్, నవీన్. కొరివి వంశి, తదితరులు పాల్గొన్నారు.

# మహిళా చట్టాలపై అవగాహన



జనసముద్రం న్యూస్ జైపూర్ జనవరి 27 :

మంచిర్యాల జిల్లా మహిళా శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో జిల్లా సంక్షేమ అధికారి ఆదేశాల మేరకు భీమరం చెన్నూర్ మండలం లోని జిల్లా పరిషత్ సెకండరీ పాఠశాలలో ప్లాంటేషన్ ప్రోగ్రాం మరియు నర్సింగాపూర్ జిల్లా పరిషత్ సెకండరీ పాఠశాలలో అవగాహన సదస్సు ఏర్పాటు చేయడం జరిగింది. దీంట్లో భాగంగా మహిళా సాధికారక హబ్ జెండర్ స్పెషలిస్ట్ మౌనిక , ఫైనాన్సియల్ లిటరసీ లిప్సిక. భేటీ బచావో- భేటీ పడావో పథకం, పిసిపిఎన్ డీ టీ యాక్ట్ (గర్భస్థ శిశువు లింగనిర్ధరణ చట్టం) లింగ వివక్షత మరియూ లింగ సమానత్వం, బాల్యవివాహాల నిరోధక చట్టం, సఖి సర్వీసెస్ హెల్ప్ లైన్ నెంబర్ 181, చైల్డ్ హెల్ప్ లైన్ నెంబర్ 1098, డిజిటల్ ఎడ్యుకేషన్, పోలీస్ హెల్ప్ లైన్ 100, సీనియర్ సిటిజెన్ హెల్ప్ లైన్ నంబర్ 14567, పోక్సో యాక్ట్, గుడ్ టచ్ బ్యాడ్ టచ్, మాదక ద్రవ్యాలు, గర్ల్ చైల్డ్ ఎడ్యుకేషన్, నేషనల్ ఎమర్జెన్సీ నెంబర్ 112, ఆన్లైన్ సేఫ్టీ, సైబర్ క్రైమ్, సుకన్య సమృదియోజనా,మిషన్ వాత్సల్య, టీ సేఫ్ ఆప్, ఆడ పిల్లల ప్రాముఖ్యత గురించి , మహిళా సాధికారత,మొదలగు హెల్ప్ లైన్ నెంబర్లను వివరించారు ఇట్టి కార్యక్రమం లో స్కూల్ హెడ్మాస్టర్, టీచర్స్, స్టూడెంట్స్ పాల్గొన్నారు.

# కౌన్సిలర్ చందుపట్ల వెంకటరెడ్డిని సన్మానించిన ఎంపీ ఈటల



మేడ్చల్ మల్కాజ్ గిరి జిల్లా (జనవరి 27)

జనసముద్రం న్యూస్ ఘట్కేసర్ మునిసిపల్ పాలక వర్గం పదవి విరమణ సంధర్భంగా కమిషనర్ ఆధ్వర్యంలో వార్డ్ కౌన్సిలర్ చందుపట్ల వెంకట్ రెడ్డికి ఎంపీ ఈటల రాజేందర్ శాలువ,పూల బొకే తో,పూలదండలతో సన్మానము చేయడం జరిగింది.

ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్పర్సన్ ముల్లి పావని జంగయ్య యాదవ్,వైస్ చైర్మన్ పలుగుల మాధవరెడ్డి, మేడ్చల్ నియోజకవర్గం బిజెపి ఇన్చార్జ్ ఏనుగు సుదర్శన్ రెడ్డి,పాలకవర్గ సభ్యులు,వివిధ పార్టీల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

Published by Rajeshwari Publications,D.No.4-3-99-1,Anantapur 515001 Rege: R.N.I.No APTEL/2021/16151 for Queries Contact us @ 94941 84136, janasamudram2021@gmail.com. Follow us on www.janasamudram.com,fb/janasamudram